


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 105 | గురువారం , జూలై 31 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-


# ఉచిత బస్సు మహిళలకు వరం

## ప్రజల గుండెల్లో రేవంత్ సర్కార్ కు ప్రశంసల జల్లు

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం యుహాత్మకంగా విజయ వంతమైంది. ఈ పథకం అమలుతో లక్షలాది మహిళలు రోజూ సౌకర్యవంతంగా భద్రతతో ప్రయాణిస్తూ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. ఇంతవరకు ఎప్పుడూ ఊహించని విధంగా మహిళలకు స్వేచ్ఛ, ఆర్థిక ఆదాయం సమయంపై నియంత్రణ లభించిందని చెబుతూ గ్రామాల నుండీ నగరాల వరకూ మహిళలు కాంగ్రెస్ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బస్సు ఇవ్వడమంటే సాదా సీదా విషయం కాదు మాకిచ్చిన గౌరవానికి మేం ఎన్నటికీ మర్చిపోలేం” అని ఓ మధురపురం మహిళ గర్వంగా చెబుతోంది. ప్రతి బస్టాండ్ వద్ద ప్రతి బస్సులో ధన్యవాదాలు రేవంత్ సార్. మా జీవితం మారింది అనే పలుకులు మార్మోగుతున్నాయి. ప్రజల గుండెల్లో చోటు దక్కించుకున్న ఈ పథకం పట్ల ప్రశంసల జల్లు కురుస్తోంది. మిగతా 2లో...



# ఆ పంట సాగు చేసే రైతులకు సబ్సిడీ



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం నూతన మార్గాలను సూచిస్తోంది. ముఖ్యంగా.. పామ్ ఆయిల్ పంటలను అధికం గా సాగు చేస్తూ.. మెరుగైన దిగుబడులతో రైతులు బలోపేతం కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. వికారాబాద్ జిల్లాలోని కొత్రేపల్లి లోగల కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా.. మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో పాటు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. వీరు స్వయంగా పామ్ ఆయిల్ మొక్కలను నాటి, రైతులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలిచే దిశగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. పామ్ ఆయిల్ సాగు ద్వారా అధిక లాభాలను పొందవచ్చని.. అంతేకాకుండా, ఈ పంటకు అంకురార్పణ చేసిన మొదటి మూడు సంవత్సరాల పాటు అంతర పంటలుగా కూరగాయలు వంటివి పండించుకోవచ్చని వివరించారు. ఈ విధానం వల్ల రైతులు పామ్ ఆయిల్ దిగుబడి వచ్చే వరకు కూడా నిరంతర ఆదాయాన్ని పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తుం దన్నారు. మొక్కల పంపిణీతో పాటు, రైతుల పొలాలకు బిందు సేద్య (డ్రిప్) పరికరాలను అందించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని కూడా సూచించారు. అధిక దిగుబడి నిచ్చే విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవాలని మంత్రి చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ పంటలను మిగతా 2లో...

## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడు రోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల మిగతా 2లో...



## డేటాసైన్స్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాల విడుదల

**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డేటా సైన్స్ కోర్సు పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు సెమిస్టర్ పరీక్షల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల రివాల్యుయేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

# తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**- వారికి 2003 పింఛన్ విధానమే అమలు చేయాలి**



**హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ ఉద్యోగులందరికీ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని తెలిపింది. ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇంతకు ఆ ఉద్యోగులు ఎవరంటే.. డీఎస్సీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు. వీరికి పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలని.. తెలంగాణ హైకోర్టు.. ప్రభుత్వాన్ని ఆదేశించింది. పాత పింఛన్ విధానం.. 2004, ఆగస్టు 31 వరకు అమల్లో ఉన్నందున.. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులంతా పాత పెన్షన్ విధానికి అర్హులని కోర్టు తేల్చి చెప్పింది. కొత్త కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం (సీపీఎస్) 2004, సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన విషయాన్ని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. అయితే ఈ ఉపాధ్యాయుల నియామకం అంతకుముందే పూర్తయిందని కోర్టు స్పష్టం చేసింది. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు.. 2004, సెప్టెంబర్ నుంచి అమల్లోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని వర్తింపచేయడాన్ని సవాల్ చేస్తూ.. సుమారు 1,738 మంది.. 2019, 2020 మిగతా 2లో...

# పహల్గామ్ ఉగ్రవాదుల హతం

**పహల్గామ్,:** బైసరన్ లోయలో అమాయకులైన పర్యాటకులను కాల్చి చంపిన టెర్రరిస్టులు కుక్క చావు చచ్చారు. హిర్వాన్-లిద్వాన్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు వారిని కాల్చి చంపాయి. ఆపరేషన్ మహదేవ్ సూపర్ సక్సెస్ అయింది. ఉగ్రవాదులు ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హా చచ్చిపోయారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. చనిపోయింది ఆ ముగ్గురేనా కాదా? అని ఆయన ధ్రువీకరించుకోవాల నుకున్నారు. ఆ రాత్రి సైనిక అధికారులు, సైంటిస్టులతో టచ్‌లో ఉన్నారు. ఎప్పటి కప్పుడు అప్‌డేట్లు తెలుసుకుంటూ ఉన్నారు. ఉదయం 5 గంటల వరకు అసలు విషయం బయట పడింది. ఆపరేషన్ మహదేవ్‌లో చనిపోయిన ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న గన్నులు, బుల్లెట్ కేసింగ్స్.. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ ఆ ఉగ్రవాదులు మిగతా 2లో...



# భారత్‌పై 25 శాతం సుంకాలు

## ఇంకా జరిమానా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్



**న్యూఢిల్లీ:** గడియ గడియకో సంచలన ప్రకటన చేసే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భార త్ మీద మరో సుంకాల బాంబు పేల్చారు. భారతదేశంపై 25 శాతం సుంకాలు ఇంకా జరిమానా విధిస్తున్నట్టు ప్రకటించారు. ఆగస్టు 1 నుండి, అంటే శనివారం నుండి భారతదేశం.. అమెరికాకు 25 శాతం సుంకాలను చెల్లిస్తు ందని డొనాల్డ్ ట్రంప్ తన స్వంత సోషల్ మీడియా నెట్‌వర్క్ ట్రూత్‌లో తెలిపారు. గుర్తుంచుకోండి.. మిగతా 2లో...

# ట్రంప్ మాటలు అబద్ధమని

## మోదీ చెప్పలేకపోతున్నారు : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్ విమర్శించింది. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ దాదాపు 30సార్లు చెప్పిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ట్రంప్ ప్రస్తావన తీసుకురాలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధ వారం ఆరోపించారు. కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ చెప్పలేరని, అలా చేస్తే ట్రంప్ సత్యాన్ని బయటపెడతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. “ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి చెప్ప లేదు. అక్కడ ఏం జరిగిందో స్పష్టంగా ఉంది. మిగతా 2లో...

## బీసీ మంత్రాన్ని జపిస్తున్న

# ప్రధాన పార్టీలు..!

రిజర్వేషన్ విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే...!

వివరాలు 2లో

# మంత్రి పొన్నం కీలక ప్రకటన

## ‘ఆ ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలు నిర్మించవద్దు’



**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాంటి ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలు కట్టవద్దని రిక్వెస్ట్ చేశారు. ఇంతకు అవి ఎలాంటి ప్రదేశాలంటే ప్రభుత్వ స్థలాలు. అవును సర్కార్ జాగాల్లో ప్రార్థనా మందిరాలైన గుడి, చర్చి, మసీదు వంటి వాటిని నిర్మించవద్దని మంత్రి పొన్నం తెలిపారు. ప్రార్థనా మందిరాలు ఏవైనా సరే.. సర్కార్ భూముల్లో ఉండరాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ప్రకటన చేశారు. అయితే పొన్నం ఈప్రకటన చేయడానికి కారణం.. తాజాగా బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో పెద్దమ్మ తల్లి ఆలయం విషయంలో జరిగిన వివాదం. ఇటీవల ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇది కాస్త వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. తాజాగా మంత్రి పొన్నం దీనిపై స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలం ప్రభుత్వ భూమి అని.. దానిని సర్కార్ అవసరాల కోసం వినియోగించుకోవాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. అయితే కొందరు కావాలనే దేవుళ్లను తీసుకుపోయి ప్రభుత్వ స్థలంలో పెట్టి వివాదం చేస్తున్నారని మంత్రి మిగతా 2లో...

# మైండ్ బ్లాంక్ అయ్యే స్కామ్...!

ఏకంగా చీటింగ్ కోసం బ్యాంకే పెట్టేశాడు



వివరాలు 2లో

# నగరంలోని పలు చోట్ల మోస్తరు వర్షం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం ప్రారంభమైంది. సాయంత్రం సమయంలో హైటెక్ సిటీ, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, మియాపూర్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లో వర్షం మొదలైంది. ఇండియన్ మెటీరియలాజికల్ డిపార్టుమెంట్ ప్రకారం, రాత్రి 9 గంటల మిగతా 2లో...



(మొదటి పేజీ తరువాయి)

## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్,

ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

## పహల్గామ్ ఉగ్రవాదుల హతం

వాడిన గన్నులు, బుల్లెట్ కేసింగ్స్ ఒకటేనని తేల్చారు. ఈ సమాచారంతో అమిత్ షా పార్లమెంట్‌కు వెళ్లారు. ఆయన అక్కడ మాట్లాడుతూ.. 'అనుమానాలకు ఇక్కడ తావులేదు. నా దగ్గర బాలిస్టిక్ రిపోర్టు ఉంది. నేను వీడియో కాల్ ద్వారా సైంటిస్టులతో మాట్లాడాను. పహల్గామ్ ఉగ్రదాడిలో పేలిన బుల్లెట్లు.. ఆపరేషన్ మహదేవ్‌లో చనిపోయిన ఉగ్రవాదుల గన్నుల నుంచి పేలినవేనని ఆరుగురు సైంటిస్టులు నూటికి నూరు శాతం తేల్చారు' అని అన్నారు.

## మంత్రి పొన్నం కీలక ప్రకటన

పొన్నం మండిపడ్డారు. ఇది ఏమాత్రం సరైన చర్య కాదని ఆయన అన్నారు. పైగా తమది సెక్యులర్ ప్రభుత్వమే అని.. అయినా సరే.. దేవుడి పేర్లతో ఓట్లడిగేవాళ్లు, రాజకీయాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని మంత్రి పొన్నం హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాల కోసం ఉపయోగించే రీతి ఇది కాదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.నాలుగైదు రోజుల క్రితం బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీలో.. ప్రభుత్వ స్థలంలో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని అధికారులు కూల్చేశారని ఆరోపిస్తూ.. ఆ కాలనీవాసులు ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకురాలు మాధవీలత ఆ ప్రాంతానికి చేరుకుని వారికి మద్దతుగా నిలిచారు. వర్షంలో తడుస్తూనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి.. అక్కడ నుంచి తరలించారు. దీన్ని ఉద్దేశించే.. నేడు మంత్రి పొన్నం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు.

## ట్రంప్ మాటలు అబద్ధమని

ఆయన ట్రంప్ అబద్ధం ఆడుతున్నారని చెప్పలేకపోతున్నారు. అది అందరికీ తెలుసు. అదే వాస్తవం. ట్రంప్ చెప్పేది అబద్ధమని చెబితే, ఆయనే బహిరం గంగా నిజం చెబుతారు. అందుకే ప్రధాని ఏం చెప్పలేకపోతున్నారు." అని రాహుల్ అన్నారు. వాణిజ్య ఒప్పందం కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ట్రంప్? అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేసి ఉండాల్సిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అబద్ధం చెబుతున్నా రని తెలిపేందుకు ప్రధాని మోదీకి ధైర్యం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో ఏదో అనుమానంగా జరుగు తుందని అభిప్రాయపడ్డారు. చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము ఎప్పుడూ అంగీ కరించలేదని, అది ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అలాంటిది దీనిని వారు ఎందుకు అంగీకరించారని, ఇందుకు గల కారంణాలు ఏంటో వారు దేశానికి చెప్పాలని ఖర్గే ప్రశ్నించారు. "మోదీ తన రెండు గంటల ప్రసం ప్రస్తావించలేదు. 'ట్రంప్ అబద్ధం చెబుతు న్నారు, అలాంటి అర్థంలేని విషయాలను మేము సహించము' అని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించి, దేశ ప్రతిష్టను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పి ఉండాలి." అని ఖర్గేఅభిప్రాయప డ్డారు. అంతకుముందు మంగళవారం ఆపరేషన్ సిందూర్‌పై చర్చ సందర్భంగా మాట్లాడిన రాహుల్ గాంధీ, ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధించారు. "ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని డొనాల్డ్ ట్రంప్ 29 సార్లు చెప్పారు. ఒకవేళ ఆయన అబద్ధం చెప్పి ఉంటే అదే విషయాన్ని సభకు వచ్చి ప్రధానిని చెప్పమనండి. ఆయనకు( ప్రధాని మోదీ) ఇందిరాగాంధీలా ధైర్యం ఉంటే సభకు వచ్చి డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు ఆడుతున్నారని చెప్పమనండి. యుద్ధ విమానాలు కోల్పోలేదని చెప్పమనండి. ఇందిరాగాంధీలో 50 శాతం ధైర్యం ఉన్నా ఈ విషయాలన్నీ సభలో చెప్పమనండి." అని అడిగారు.ు

## నగరంలోని పలు

తర్వాత కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.వర్షం కారణంగా కార్యాలయాల నుంచి ఉద్యోగులు ఇంటికి వెళ్లే సమయంలో తీవ్ర ట్రాఫిక్ జామ్‌లు ఎదుర వుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడం, ట్రాఫిక్ నెమ్మదిగా సాగడం వాహనదారులకుతీవ్రఅసౌకర్యాన్ని కలిగిస్తోంది.

## భారత్‌పై 25 శాతం సుంకాలు

భారతదేశం మనకు మిత్రదేశంగా ఉన్నప్పటికీ, మేము వారితో చాలా తక్కువ వ్యాపారం చేశాము.. ఉక్రెయి న్‌లో హత్యలను రష్యా ఆపాలని అందరూ కోరుకుంటున్న సమయంలో రష్యా, చైనా యొక్క అతిపెద్ద ఎనర్జీ కొనుగోలుదారు భారత్. ఇది మంచిది కాదు.

## ఆ పంట సాగు చేసే

సాగు చేసినట్లయితే.. రైతుల సౌలభ్యం కోసం జిల్లాలోనే ఒక ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని స్థాపించడానికి శంకుస్థాపన చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను రక్షించే దిశగా ఇప్పటికే రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను అమలుపరుస్తోందని మంత్రి తుమ్మల వివరించారు. త్వరలోనే పంటల బీమాను కూడా హామీ ఇచ్చారు. అనంతరం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ.. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిన్నర కాలంలోనే వ్యవసాయ రంగానికి లక్ష కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించిందని ఆయన వివరించారు. రైతులను రుణ భారాల నుంచి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతుల రూ.21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు.

## తెలంగాణ హైకోర్టు

సంవత్సరాల్లో హైకోర ్టలో పిటిషన్లు దాఖలు చేశారు. జస్టిస్ నగేశ్ భీమపాక ఈ పిటీషన్లపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. '2003, నవంబర్ 13న ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. 2004, జూన్ నాటికి వీరంతా టీచర్లుగా నియమితులయ్యారు'అని తెలిపారు. అయితే 'పరిపాలనాపరమైన ఆలస్యం వల్ల వీరందరికి 2005, నవంబర్‌లో నియామక ఉత్తర్వులు ఇచ్చారు. అలాంటప్పుడు వీరికి సెప్టెంబర్‌లో తీసుకువచ్చిన పింఛన్ విధానాన్ని ఎలా వర్తింపజేస్తారు. పిటిషనర్లంతా పాత పింఛన్‌కు అర్హులు' అని కోర్టుకు విన్నవించారు. ప్రభుత్వం తరఫున జీపీ వాదనలు వినిపి ంచారు. ఇరు వైపుల వాదనలు విన్న న్యాయ మూర్తి.. రిట్ పిటిషనర్లు పాత పింఛన్ పథకానికి అర్హులని, వారందరికీ ఆమేరకు ప్రయోజనాలు అందించాలని ఆదేశించారు. పాత పింఛన్ విధానంలో..పాత పింఛన్ విధానం.. ఉద్యోగిపై ఎలాంటి భారం పడకుండా.. వారి భవిష్యత్‌కు భద్రత కల్పించేలా ఉంటుంది. ఈ విధానంలో ఒకవేళ పెన్షన్‌దారుడు మరణిస్తే.. వారి కుటుంబ సభ్యులకు.. పింఛన్‌లో ఎలాంటి కోత లేకుండా పూర్తిగా చెల్లిస్తారు. అలానే నెల వారీ పింఛన్‌గా.. సదరు ఉద్యోగి పదవీ విరమణ సమయానికి చివరి నెల బేసిక్ వేతనం ఎంత ఉంటుందో దానిలో 50శాతాన్ని పెన్షన్‌గా నిర్ధారిస్తారు. పాత పింఛన్ విధానంలో డీఏ, డీఆర్, పీఆర్సీ సిఫార్సులుండేవి.

# బీసీ మంత్రాన్ని జపిస్తున్న ప్రధాన పార్టీలు..!

## రిజర్వేషన్ విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే...!

తెలంగాణ పత్రిక బ్యూరో,(తెలంగాణ పత్రిక)

బిసి రిజర్వేషన్ల విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే అన్నట్లున్నారు,బిల్లు ఆమోదం కోసం ఎందాకైనా వెళ్తామంటోంది తెలంగాణ ప్రభుత్వం.రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.ఆగస్ట్ 5 నుంచి 7 వరకు ఢిల్లీ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం కార్యాచరణ అమలు చేయనుంది. సామ-దాన-భేద దండోపాయం ద్వారా బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటున్నారు ప్రభుత్వ పెద్దలు.మీరేంటి బీసీల కోసం పోరాడేది,అసలు పోరాటమంటే ఏంటో చూపిస్తామంటోంది బీఆర్ఎస్.బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతిని కలుస్తామంటున్నారు బి ఆర్ ఎస్ పార్టీ నేతలు.ఢిల్లీ రావాలని కేసీఆర్‌ను నేతలు కోరగా,సరే వెళ్లి కలుద్దామని చెప్పినట్లు తెలుస్తోంది.ఆతర్వాత కూడా ఫలితం లేకపోతే,మున్ముందు ఇంకాస్త దూకుడుగా ముందుకెళ్తామంటున్నారు కారు పార్టీ నేతలు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలాడుతోందని,దమ్ముంటే కార్పొరేషన్ చైర్మన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ నేతలు.ఇటు బీజేపీ నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు.అది బిసి బిల్లు కాదు,ముస్లిం రిజర్వేషన్ బిల్లు అని అంటున్నారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేషన్లను తొలగిస్తేనే బిల్లుకు మద్దతిస్తామంటున్నారు బిజెపి నేతలు.ఇక తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత సైతం బీసీ బిల్లు సాధన కోసం పోరుకు సిద్ధమయ్యారు.ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న అర్డినెన్స్ అంశంపై ప్రభుత్వం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు.బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే,అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు ఎమ్మెల్సీ కవిత.
మొత్తంగా అన్ని పార్టీలు కలిసి ఓవర్ టు ఢిల్లీ అంటున్నాయి తెలంగాణలోని పొలిటికల్ పార్టీలు. మరి పార్టీల ఒత్తిడితో కేంద్రం దిగొస్తుందా? బిల్లుకు ఆమోదం తెలుపుతుందా? అన్నది చూడాలి అని అంటున్నారు తెలంగాణ ప్రజలు.

# మైండ్ బ్లాంక్ అయ్యే స్కామ్...!

## ఏకంగా చీటింగ్ కోసం బ్యాంకే పెట్టేశాడు

తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక)



తెలంగాణ సీఐడీ అధికారులు రూ.140 కోట్ల మోసం కేసులో ముద్రా అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ తిప్పనేని రామదాసప్ప నాయుడును అరెస్ట్ చేశారు.కేంద్ర ప్రభుత్వ పథకం పేరుతో రైతులు,నిరు ద్యోగులను అతడు మోసం చేసినట్టు గుర్తించారు. అతడు దాదాపు 2,000 మందిని మోసగించినట్లు తెలిసింది.రామదాసప్ప నాయు డును ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో అరెస్ట్ చేశారు.ప్రధాన్ మంత్రి ముద్రా యోజన పథకం పేరుతో ప్రజలను అతడు మోసం చేసినట్టు సీఐడీ అధికారులు తెలిపారు.సొసైటీ సభ్యుడైన అతని కుమారుడు తిప్పనేని సాయికిరణ్ ను కూడా హైదరాబాద్‌లో అధికారులు అరెస్ట్ చేశారు.ఇద్దరినీ న్యాయమూర్తి ముందు హాజరు పరచి రిమాండ్‌కు పంపారు.సీఐడీ తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు సొసైటీని ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థగా చూపించారు.ఉద్యోగాలు, డిపాజిట్లపై అధిక లాభాలు ఇస్తామని చెప్పి ప్రజలను ఆకర్షించారు.సొసైటీను రెండు సంవత్సరాల్లో పూర్తి స్థాయి బ్యాంకుగా మార్చుతామని, సభ్యులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తామని ఆశచూపారు.దీంతో కూలీలు, రైతులు,చిన్న వ్యాపారులు తమ పొదుపు డబ్బులను జమ చేశారు. రాష్ట్రస్థాయి పత్రికల్లో ప్రకటనలు ఇస్తూ 2,000ల గవర్నమెంట్ మార్కెటింగ్ సూపర్వైజర్ పోస్టులు ఉన్నాయని ప్రచారం చేశారు.అభ్యర్థుల నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని,షేర్ క్యాపిటల్,ఇన్వెస్ట్‌మెంట్ బాండ్‌ల పేరిట డబ్బులు వసూలు చేశారు.డిపాజిట్లు సేకరించాలని ఉద్యోగులకు టార్గెట్లు ఇచ్చారు. మొత్తం 330 బ్రాంచులు ప్రారంభించి,1,600 మందిని ఉద్యోగాలలో నియమించారని వెల్లడైంది.సొసైటీలో డిపాజిట్ చేసిన వారికి రిటర్నులు,ఉద్యోగుల నుంచి తీసుకున్న సెక్యూరిటీ డిపాజిట్లు కూడా తిరిగి ఇవ్వలేదు.అంతేగాక, వారిని బెదిరింపులకు గురిచేశారు.దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు.వారి ఫిర్యాదుల ఆధారంగా మొత్తం 10 కేసులు నమోదయ్యాయి.అన్ని కేసులను సీఐడీ దర్యాప్తు చేస్తోంది.నగదు లావాదేవీలు,మిగిలిన నిందితులను గుర్తించడానికి అధికారులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.ప్రజలు అధిక లాభాల పేరుతో ఆకర్షించే కేటుగాళ్ల వలలో పడకూడదని,నకిలీ పథకాలలో మోసపోకూడదని, ఆర్థిక సంస్థలు ఆర్‌బీఐలో నమోదయ్యాయో లేదో చెక్ చేయాలని సీఐడీ సూచించింది.

# భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !



ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహాజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి.

# ఆగస్టు 1న బీసీ ఐక్య కులాల సమావేశాన్ని జయప్రదం చేయండి

## - బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నేరేడుచర్ల: జూలై 30 ( తెలంగాణ పత్రిక)** ఆగస్టు ఒకటవ తేదీ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని బీసీ కులాల ముఖ్య నాయకుల సమావేశాన్ని నేరేడుచర్లలోని జాన్ పహాడ్ రోడ్డులో గల విశ్వబ్రాహ్మణ సత్రంలో ఏర్పాటు చేయనున్నట్లు బీసీ నేత ధనుంజయ నాయుడు తెలియజేశారు బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని బీసీ కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అవసరం పై ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించదున్నామని, ఇప్పుడు గాని బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించలేకపోతే బీసీలు మరో 10 సంవత్సరాలు పాటు వెనుకబాటు తనానికి గురువుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు అలాగే పట్టణ అభివృద్ధి కొరకు బీసీలు చేయాల్సిన పోరాట గురించి కూడా చర్చించనున్నామని ఆయన తెలిపారు నేరేడుచర్లకు నాలుగు లైన్ల రోడ్డు వేయనున్నట్లు వార్తలు వస్తున్నాయని అందువల్ల నేరేడుచర్లకు బైపాస్ రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అందుకు తగు కార్యాచరణ రూపొందించుకోనునట్లు ఆయన తెలిపారు నేరేడుచర్లలో రోడ్డుకు ఒకవైపు బీసీ కులాల వారు చేతి వృత్తులు చేసుకొని జీవిస్తున్నారని ఇప్పటికే వారు ఎంతో నష్టపోయి ఉన్నారని అందువల్ల బైపాస్ రోడ్డు నిర్మాణ%శీ% కొరకు స్థానిక మంత్రితో పాటు పార్లమెంటు సభ్యుడు కూడా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా.

## -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసారు. కాలనీలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకై ధర్నా



**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక,చిన్నంబావి మండలం తేదీ30**
చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలని పార్టీలకతీతంగా ధర్నా నిర్వహించారు.నిజంగా అర్హత కలిగి ఉన్న లబ్ధిదారులకు కాకుండా అధికార పార్టీ నాయకులకు మాత్రమే ఇండ్లు ఇస్తామనడం సిగ్గుచేటని ఆరోపించారు.ఇండ్లకు సంబంధించిన లిస్ట్ ను బహిర్గతం చేయాలని,లేనిచో వదిలే ప్రసక్తే లేదన్నారు.ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచించడమే కాక ఇందిరమ్మ ఇండ్ల కమిటీ పేరుతో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్లల్లో లిస్ట్ తయారు చేస్తున్నారని,ఇదేనా మీ పాలనా తీరు అని లబ్ధిదారులు ప్రశ్నించారు.అర్హులకు ఇండ్లు ఇచ్చే వరకు ఈ ఉద్యమం ఆగదని,ప్రతిరోజు నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పార్టీలకతీతంగా లబ్ధిదారులు మునిస్వామి, సందేపోగునరసింహ,వడ్డెమాన్ నరసింహ,నాగేంద్రం,మద్దిలేటి ,తగరంశాలు,మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కొమురం భీం ప్రాజెక్టు కాలువలో విచ్చల విడిగా పెరిగిన తూము , పిచ్చిమొక్కలు





## - గత ఐదు సంవత్సరాలుగా పూడిక తీయకుండా చోద్యం చూస్తున్నా ప్రాజెక్ట్ అధికారులు

**వాంకిడి జూలై 30 (తెలంగాణ పత్రిక)**మండలంలోని కొమరం భీంప్రాజెక్టు కాలువలో నీళ్ళ కంటే ఎక్కవ వరదల వల్ల కొట్టుకూ వచ్చిన మట్టి, తూములు, పిచ్చి మొక్కలు మరియు చిన్న చిన్న తుమ్మ చెట్లు అవే ఎక్కువ గాదర్శనం ఇస్తాయి. అయినా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.రైతులకు సాగు నీరు అందిచడానికి మండలం లో దాదాపుగా 15 కిలో మీటర్లు అనగా ఇంధాని, ఖిరిడి, ‘ సరాండి, ఇవాంకిడి , వాంకిడి (ఖుర్ద్) ,కోసర, మరియు ఖైరిట్ గ్రామాల గుండా కాలువ ను నిర్మించారు.అధికారులు కాలువను నిర్మించె టప్పుడు వర్షాకాలం లో ఒర్రెల , చేన్ల,పొలాల నుండి వచ్చే వరద నీటిని గొట్టాల ద్వారా కాలువ కు వెళ్ళే విధముగా అనుసంధానం చేశారు.అదే ఇప్పుడు రైతులకు శాపంగా మారుతోంది. కాలువ పక్కకు ఉన్నా రైతులు తమ చేన్లలో ప్రతి ఏట పత్తి ,కంది, పెసర, జొన్నలు మరియు కొంత మంది రైతులు కూరగాయలు,వాణిజ్య పంటలు సాగుచేస్తున్నారు. సరాండి గ్రామానికి చెందిన ఒక యువ రైతు మసాదె చంద్రశేఖర్ కి కాలువ పక్కన 6 ఎకరాల భూమి ఉన్నది. తన చేను లో పత్తి, కంది, పంటలను సాగు చేస్తున్నారు.మండలంలో గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చిన్న చిన్న ఒర్రెలు ,పిల్ల కాలువలు పొంగి పొర్లడం తో భారీగా వరద నీళ్ళు పక్కన ఉన్న కాలువ లోకి వస్తున్నాయి.నిజిఅ గొట్టాల లోపల తూము, పిచ్చిమొక్కలు ,వరదతో కొట్టుకు వచ్చిన ప్లాస్టిక్ కవర్లు,చెత్తా చెదారం తో నిండి పోవడం తో,వరద నీళ్ళు గొట్టం లో వెళ్ళకుండా వరద నీళ్ళు మొత్తం తన చేనులో వచ్చి చేరుతున్నాయి అని ,దాదాపుగా 2 ఎకరాల భూమిలో పంట మొక్కలు ధ్వంసం అయ్యాయి అని, తన చేను తో పాటు పక్క చేన్ల రైతుల పరిస్థితి కూడా ఇలానే ఉంది. ప్రతి సంవత్సరం రైతులు ఇలానే నష్ట పోతున్నాము అని, ఏ ఒక్క అధికారి పట్టించు కోవడం లేదని, కాలువ పక్కన ఉన్నా చేన్ల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇక నైనా ప్రాజెక్టు అధికారులు స్పందించి కాలువలో,మరియు గొట్టాలలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను , మొత్తం చెత్త చెదారాన్ని తొలగించి ,తమ పంట పొలాల్లో, చేన్లలో నీళ్ళు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సంబంధిత అధికారులను రైతులు కోరు కుంటు న్నారు.

# కొల్లాపూర్ నియోజకవర్గ స్థాయి వాల్మీకి కమిటీ ఎన్నిక

## -అధ్యక్షుడుగా రాజ్ కుమార్ నాయుడు ఏకగ్రీవ ఎన్నిక



**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక ,చిన్నంబావి మండలం తేదీ జులై 30** కొల్లాపూర్ నియోజకవర్గ స్థాయి వాల్మీకి కమిటీ అధ్యక్షుడుగా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూరు గ్రామానికి చెందిన పి.రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల వాల్మీకి బోయలు పాల్గొని ఆయనకు మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మద్దతిచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపాడు. స్వప్రయోజనాలకు కాకుండా జాతి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నాడు. ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్టిలో చేర్చాలని అన్నాడు. ఎలాంటి కుల వృత్తి లేని బోయలను ప్రభుత్వాలే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. వాల్మీకి బోయ ప్రజలను ఏకం చేసి ఎస్టీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అధ్యక్షుడు రాజ్ కుమార్ తెలిపాడు. అదేవిధంగా గూడెం గ్రామానికి చెందిన సుధాకర్ నాయుడు కోశాధికారిగా, జేవికే నాయుడు మరియు జింకల రమేష్ నాయుడు సహాయ కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల వాల్మీకి బోయ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అంతక్రియలలో పాల్గొని పాడే మోసిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 30)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య గౌడ్, ఇటీవల అనారోగ్యానికి గుర్రై, ఈ రోజు పరమాపదించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, అంతక్రియలకు హాజర్రై,పాడే మోసారు,అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సనూభూతి తెలిపారు.అలాగే బోయినిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం,అనారోగ్యా నికి గుర్రై చనిపోయారని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్మా, మాజీ సర్పంచ్ చిందం రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, కొండగట్టు మాజీ డైరెక్టర్ ముగ్దం కవిత-రవి, బీసీ, ఎస్, సి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి, కన్నం సాగర్,యువజన అధ్యక్షులు భూం రెడ్డి,మాజీ సర్పంచ్, నాగుల శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు





# గట్టు బూత్కూర్ లో వనమహోత్సవం



**గంగాధర తెలంగాణ పత్రిక జులై 30:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రం లోని గట్టుబుత్కూర్ గ్రామంలో గ్రామ కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధి కార్మికుల చే గట్టుబుత్కూర్ నుండి కరీంనగర్ వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ చేసినారు. గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో గాల ప్రతి ఇంటికి 6 చెట్లు ఇవ్వడం అయినది. అట్టి చెట్లను ఇంటి పరిసర ప్రతాలలో నాటి పర్యావరణాన్ని కాలుష్యం నుంచి రక్షించుకునే బాధ్యత అందరి పైన ఉంది అని తెలిపారు.

# రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణం సీజ్ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.








**సంగారెడ్డి జూలై 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..**
సంగారెడ్డి పట్టణంలోని అధిక ధరలకు విక్రయిస్తున్న రైతు సేవ కేంద్రం పుత్రుడు పల్లి ఎక్స్ రోడ్ ఎరువుల దుకాణం సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి డీసీఎంఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్ట లు పరిశీలించారు. ఎరువుల ధరలు బోర్డుపై రాయికపోవడం మరియు ఎరువుల ధరలను ఎమ్మార్పీ రేటుకు అమ్మక పోవడం వంటి చర్యలు ఉన్నాయి కనుక ఆమె పరిశీలించిన వెనుక, గోపీమైనా చర్యలు ఉన్నాయి ఎరువుల బస్తాలు ఎన్ని ఉన్నాయో కూడా చెప్పలేని పరిస్థితిలో రైతు సేవ కేంద్రం వారు ఉన్నారు. ఎరువుల ధరలు మీకు వచ్చే రేటు ఎంఆర్పి పడుతుంది కాబట్టి ఎంఆర్పి రేట్ ప్రకారమే అమ్మాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్క దుకాణదారువులు మెరువలను అధిక రేట్లకు అమ్మినచో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎరువుల దుకాణాన్ని మొత్తం చుట్టూ తిరిగి చూసి బస్తాలను కూడా లెక్కచేసి ఆమె చేసిన లెక్కకు యజమాని చేసిన లెక్కలకు తేడా రావడంతో ఆమె దుకాణం దారులపై మండిపడ్డారు. వెంటనే కలెక్టర్ గారు ఫోన్లో ఓ రైతుతో మాట్లాడుతూ ఎరువుల ధరలపై మాట్లాడారు. ఎరువుల ధరలపై ఎమ్మార్పీ కంటే ఎక్కువ తీసుకుంటున్నారని సంబంధిత రైతు చెప్పడంతో కలెక్టర్ ఆశ్చర్యపోయారు. ఎమ్మార్పీ మీద ఇలా ఎక్కువ తీసుకుంటారని ప్రశ్నించడంతో మా యొక్క యజమాని తికమక పడ్డారని ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్క ఎరుల దుకాణాన్ని తనిఖీ చేయవలసిన అవసరం ఉందని ఆయా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. వానకు తడిసి ఎండకు ఎండి నీళ్లకు నాని కాళ్లతో నడిచినటువంటి రైతులకు కన్నీటి ఘాతగా మిగులుస్తున్న ఎరువుల దుకాణం యజమానులకు భయం ఉండేలా చేసిన కలెక్టర్ గారికి రైతులు అభినందనలు తెలిపారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి



**నాగర్ కర్నూల్ జిల్లా** చారకొండ మండలం కేంద్రంలోని బుధవారం రోజున వికలాంగుల సాధన కమిటీ ప్రతినిధులు ఎమ్మార్వో, ఎంపీడీవో ను కలిసి రాబోయే స్థానిక సంస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని, చతిస్గడ్ , రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు . అలాగే గ్రామపంచాయతీ మండల పరిషత్తు మరియు జిల్లా పరిషత్ లో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలన వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగులకు వారి అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సామర్థవంతంగా అమలవుతాయని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య, దివ్యాంగ నాయకులు, శేఖరు, సైదులు, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
RNI No. APTEL/2008/23088
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# జీడిపల్లె గ్రామం లోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 30** :-ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని కరత్వాడ గ్రామపంచాయతీ లోని జీడిపల్లె గ్రామస్థులు ఎంపీడీఓ ని కలిసి పోలింగ్ బూత్ ను జీడిపల్లె గ్రామం లోనే ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జీడిపల్లె గ్రామం లో వంద శాతం ఆదివాసీ గిరిజనులు ఉన్నారు సుమారు 450 ఓటర్లు ఉన్నారు జీడిపల్లె నుండి కరత్వాడ వరకు 6 కిలోమీటర్ల దూరం ఉంటుంది ఇక్కడ నుండి కరత్వాడ వెళ్లాలంటే చాలా ఇబ్బంది అవుతుందని ఎంపీడీఓ కి విన్నవించారు,ఆయన సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది.

# దోమలు కుట్టకుండా ప్రజలు దోమ తెరలను కచ్చితంగా వాడాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 30 (తెలంగాణ పత్రిక)**దోమలు కుట్టకుండా ప్రజలు దోమ తెరలను కచ్చితంగా వాడాలని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ అన్నారు. జన్నారం ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు బుధవారం జన్నారం మండలంలోని పుట్టిగూడ, సింగరాయపేట, పైడిపల్లి గ్రామాలలో రాపిడ్ ఫీవర్ సర్వే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దోమలు పెరగకుండా,నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# వంటశాల నిర్మాణానికి భూమి పూజ



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 30**కథలాపూర్ మోడల్ స్కూల్లో బుధవారం రోజున నూతన వంటశాల నిర్మాణానికి భూమిపూజ చేసారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చొరవతో వంటశాలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షలు విడుదల చేసారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి అలాగే నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చెన్నమనేని వికాస్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, మల్యాల మారుతి, గాంధారి శ్రీనివాస్, గడ్డం జీవన్ రెడ్డి, కల్లెడ ప్రసాద్,కాసోజి ప్రతాప్, రత్నాకర్,ప్రమోద్,సంతారం పాల్గొన్నారు.

# అనారోగ్యం తో మరణించిన గ్రామపంచాయతీ డ్రైవర్

## -నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 30)** రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండల కేంద్రనికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం, అనారోగ్యం తో మృతి చెందగా వారి భౌతిక కాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారల కోసం ఐదు వేల(5,000/-) రూపాయలు ఆర్థిక సహాయం చేసి అనంతరం జిల్లా కలెక్టర్, తో ఫోన్ లో మాట్లాడి ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

# గుండ్ల వెంకటేశ్వర్లును పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



**తల్లాడ, తెలంగాణపత్రిక జూలై30** తల్లాడ మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం పరామర్శించారు. ఆయన కుమారుడు గుండ్ల రాకేష్ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తమ్మినేని ఆయన కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత రాకేష్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, పెరిక నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# గాడిద పాలు ఆరోగ్యానికి మంచిదా. కాదా



**సంగారెడ్డి జూలై 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.** సంగారెడ్డిలో గాడిద పాలు ఆరోగ్యానికి మంచిదని అంటూ గాడిదని వెంబడి పెట్టుకొని తిరుగుతూ ఉంటారు. గాడిద పాలు అనేటివి ఆరోగ్యానికి మంచివా కాదా అనే సమస్యతో కొంతమంది అనుమానంతో ఉన్నారు కాబట్టి. అట్టి గాడిద పాలు ఆరోగ్య, చర్మ సంరక్షణలో ఉపయోగకరంగా ఉంటాయని మాత్రం నిపుణులు చెబుతున్నారు. వీటిలో తక్కువ కొవ్వు, అధిక లాక్టోస్. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ మెరుస్తూ, ఇమ్యూనిటీ బలపడుతుందట. జీర్ణాశయానికి సహాయపడి గుణాలు ఉండటంతో చిన్నారులకు. ఇలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. ఇక పెద్దవారికి కూడా సహాయపడే గుణాలు ఉన్నాయి అనుకూలమైన పాలతో గాడిద పాలు మనిషి ఆరోగ్యానికి మంచిదే గాని చెప్పవచ్చుట. చిన్నపిల్లలకు దగ్గు ఆయాసం అల్సర్ వంటి హీరోగా లేకుండా ఉంటాయి. పెద్దవారికి కొందరిలో కొన్ని యాంటీబయాటిక్స్ కూడా తగ్గుతాయి అలాంటప్పుడు గాడిద పాలు ఆరోగ్యానికి మంచిదని చెప్పవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# జిల్లాస్థాయి యోగ క్రీడా ఎంపిక పోటీలు



**ధర్మసాగర్ జులై 30 (తెలంగాణ పత్రిక):** ఉమ్మడి వరంగల్ జిల్లా(వరంగల్ హనుమకొండ జనగాం ములుగు (భూపాలపల్లి ) ప్రొఫెసర్ జయశంకర్ జిల్లాలోని యోగ క్రీడాకారులకు ఆదివారం ఆగస్టు 3 వ తేదీన హంటర్ రోడ్ లోని పిరమిడ్ సెంటర్ జూపార్క్ ఎదురుగా సీనియర్ విభాగంలో జిల్లాస్థాయి యోగా క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు హనుమకొండ యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవి కుమార్ సుబ్బారావు జనరల్ సెక్రటరీ పి రాము ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ వరంగల్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ యోగాసన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన యోగా క్రీడాకారులు ఆగస్టు 3 వ తేదీ ఆదివారం రోజున పిరమిడ్ సెంటర్ జూ పార్కు ఎదురుగా హంటర్ రోడ్ లో హాజరు కావాలన్నారు.జిల్లాస్థాయి యోగా పోటీలలో పాల్గొనదలచిన యోగా క్రీడాకారులు ఉదయం 8 గంటలకు రిపోర్ట్ చేయవలెననీ క్రీడాకారుల ఎంపికలు 18 %-% 28 సంవత్సరాలు 28 %-% 35 సంవత్సరాలు35 %-% 45 సంవత్సరాలు 45 %-% 55 సంవత్సరాలు కేటగిరీలలో పురుషులు మహిళల క్రీడాకారులు ఎంపికలు నిర్వహించబడుననీ ట్రెడిషనల్ యోగాసన ఫార్వర్డ్ బెండింగ్ బ్యాక్ బెండింగ్ ట్విస్టింగ్ లెగ్ బ్యాలెన్స్ హ్యాండ్ బ్యాలెన్స్ ఆర్టిస్టిక్ యోగాసన రిథమిక్ యోగాసనాలలో పోటీలు నిర్వహించబడునని ఈ పోటీలలో పాల్గొనదలచిన యోగా క్రీడాకారులు ఎంట్రీ ఫీజు 300 రుసుము చెల్లించి తమ పేరు నమోదు చేసుకోవాలని ఈ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన యోగా క్రీడాకారులు ఆగస్టు 7,8 తేదీలలో అదిలాబాద్ జిల్లా లో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ లో పాల్గొంటారని పూర్తి వివరాలకు యోగ గురువు పి రాము 9640050956 నంబర్ ను ఫోన్లో సంప్రదించాలని అన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో రామ్ నగర్ లో డ్రైనేజీలు నిండిపోయిన పరిశుభ్రత చర్యలు లేవు.

## - తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది కలెక్టర్ గారు స్పందించాలి రాంనగర్ వీధి ప్రజలు



**సంగారెడ్డి జూలై 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..** సంగారెడ్డి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయినందున పరిశుభ్రత చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. సంగారెడ్డి పట్టణంలోని రాంనగర్లో ప్రజలు డ్రైనేజీ వ్యవస్థతో అతలకుతులమవుతున్నారు తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది గనుక భయభ్రాంతులకు గురవుతున్నారు వర్షాలు ఉండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. కలుషిత నీరు చేరిన మంచినీటిలో, మలేరియా, డెంగు వాంతులు, విరోచనాలు, సీజనల్ వ్యాధులన్నీ వచ్చే ప్రమాదం ఉంది కనుక వీటన్నిటికీ సమస్య పోవాలంటే మున్సిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నార్థకంగా మిగిలింది. పెద్ద పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థకు భద్రతా లేదంటే ఇక్కడేసిన గొంగడి అక్కడే ఉంటుంది కనుక అలాంటప్పుడు మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. కనుక రామ్ నగర్ వాసులు భయపడి కలెక్టర్ గారు స్పందించండి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలందరూ కలిసి కలెక్టర్ ఆఫీస్ కు రావాలా బాగు చేయిస్తారా అని నిర్ణయంతో ఉన్నారని ఇలాంటి అప్పుడు మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే చర్య తీసుకోవాలని వారు కోరారు.

# డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం జరగాలి

## - సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి ప్రజల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన శ్రీధర్ ముదిరాజ్ వద్ద మోసపోయిన బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సిపిఐ నాయకులు జీడిమెట్ల గడ్డం మల్లేష్ కి బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వ హాయంలో కొంతమంది ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల సంబంధాలను చూపి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజల వద్ద లక్షల రూపాయలను వసూలు చేసి అమాయక ప్రజలను మోసం చేశారని అన్నారు. నాడు మాకు డబుల్ బెడ్రూం ఇళ్లు వస్తాయని తెలియక మోసపోయిన ప్రజలు నేడు నకిలీలు అని తెలియడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ వ్యవహారం వెనకాల ఉన్న వారందరినీ పట్టుకొని చట్ట ప్రకారం మోసపోయిన బాధితులకు సహాయం చేయాలని, మోసపోయిన వారికి సాయం అందినంతవరకు సిపిఐ మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ బాధితులకు చట్ట ప్రకారంగా న్యాయం జరిగేలా చూస్తానని, ఇంకెవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా ముందుకు వచ్చి వారి సమస్యలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్ రావు, సిపిఐ నాయకులు మధు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ను కుటుంబ సమేతంగా దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్





**వేములవాడ జులై 30 తెలంగాణ దినపత్రిక** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి స్వామి వార్ల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచన పూర్వకంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ వారికి శేష వస్త్రం కప్పి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యేని ఆలయ ఈ ఓ రాధా బాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయం లో పవిత్రమైన కోడె మొక్కు ను ఎమ్మెల్యే సమర్పించారు. వీరి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నూగూరి నరేందర్, ప్రోటోకాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి మరియు ఇతర ఆలయ సిబ్బంది ఉన్నారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

## -సారంగాపూర్ మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి



**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూలై 30** కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీ కరణ ఉప పథకం (ఎస్.ఎం.ఏ.ఎం) కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయబడును..ఈ మేరకు రైతుల నుండి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50% రాయితీ, మిగతా రైతులకు 40% రాయితీ లభించును . మండల స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ - 1బ్రష్ కట్టర్ - 1,పవర్ టిల్లర్ - 1,రోటవేటర్స్ - 5,స్ట్రా బేలర్ (గడ్డి కట్టలు కట్టు యంత్రం) - 2,బ్యాటరీ స్ప్రేయర్స్ - 92,పవర్ స్ప్రేయర్స్ - 15,పవర్ వీడర్ - 1,బండ్ ఫార్మర్-1,కేజీ వీల్స్ /కల్టివేటర్/ డిస్క్ హ్యారో/ రోటో పడ్లర్/ ఎం బి ప్లవ్ - 7 ఆసక్తి కలిగిన రైతులు వ్యసాయాధికారి లేదా విస్తరణ అధికారులని సంప్రదించగలరు.

# నీలకంఠ స్వామి పునః ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తుడి లచ్చన్న.





**రామడుగు జులై 30 (తెలంగాణ పత్రిక) :** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుడివెలుగుల పల్లి గ్రామంలో స్వయంభు గా వెలిసిన శ్రీ నీలకంఠ స్వామి పున:ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సామాజికవేత్త టీ ఎల్ యువసేన అధినేత తుడి లచ్చన్న ను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరై స్వామి వారిని దర్శించుక ొన్నారు . అనంతరం పూజారులు ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీ ల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన హన్మంత్ రెడ్డి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మహాదేవపురంలో ఏర్పాటు చేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యం శ్రీరంగం చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎండి లాయక్, సోమన్న శ్రీధర్ రెడ్డి,ఎండీ జాకీర్, సంతోష్ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



**తెలంగాణ పత్రిక జూలై 30 దండేపల్లి**దండేపల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన శాతరాజు ఆశయ్య అనే రైతు కు చెందిన ఆవు బుధవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. రైతు తన రెండు గేదెలను మేత కోసం తీసుకు వెళ్తుండగా ఆవు మేత మేస్తుండగా కరెంటు పోల్ కు తగిలి పొలంలో ఆవు పడిపోయింది.కరెంటు పోల్ పై వైరు ఊడిపడి స్తంభం రాడుకు తగలడంతో షాకు వచ్చినట్లు గుర్తించారు. 80 వేల విలువగల ఆవు మృతి చెందడంతో నిరుపేద రైతు బోరున విలపించాడు.సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి రైతును ఆదుకోవాలని తెలిపారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి:-** మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం. ప్రజా పాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదుకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని, ఇప్పటికే రేషన్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను కూడా కొత్తగా నమోదు చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు. ఇట్టి రేషన్ కార్డులు కుల, మత, పార్టీ బేధాలు లేకుండా బడగు, బలహీన వర్గాల ఆశా స్వప్నమైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా, పార్లమెంటు, శాసనసభ్యుల సలహాలతో గాజుల గట్టు గ్రామంలో, కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ మహోన్నతమైన కార్యక్రమం గాజులగట్టు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏలికట్టే వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకుబ్ ఫాషా, మాజీ సర్పంచ్ పడిగే వసంత రమేష్, మాజీ ఎంపీపీ అరె వీరన్న, రేషన్ డీలర్ పులి రాములు గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. సత్తయ్య , కారోబార్ మర్రి రమేష్, మండల నాయకులు ధరంసోత్ బాలు నాయక్, కామగాని చంద్రమౌళి, కోరే గౌరయ్య, గుర్రం సుదర్శన్ గౌడ్, కామగాని శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కాయితోజు శ్రీనివాస్, ప్రభాకర్, యువ నాయకులు బట్టు సుదీర్, చింత ఏకాంబరం, ముఖేష్, దినేష్, వెంకన్న, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.ల

# మహానంది అవార్డు గ్రహీతులకు పాత్రికేయుల ఆత్మీయ సన్మానం





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంకు చెందిన ఇద్దరు పాత్రికేయ మిత్రులు ఇటీవల తెలుగు వెలుగు మహానంది అవార్డులను స్వీకరించిన సందర్భంగా తోటి పాత్రికేయల మిత్రులకు మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున శాలువాతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి అవార్డులను వ్యవసాయ రంగంలో అధునాతన పాటిస్తూ మల్లేశం యాదవ్ కు వడ్రంగి కళ నైపుణ్యంలో రాణించిన సంతోష్ చారి లకు ఈ అవార్డు పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు తమను తోటి పాత్రికేయ మిత్రులు సన్మానించినందుకు వారు మండల పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాపగారి యాదగిరి గౌడ్, ఐజ యు అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్, 143 అధ్యక్షుడు అబ్దుల్ రహీం తోపాటు తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు

# దేవుడు ఉన్నాడా లేడా వివేకా నంద స్వామి సమాధానం

**- లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**



**కామారెడ్డి ,జూలై 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** దేవుడు ఇక్కడే వున్నాడు అని చాలామందిఅడుగుతుంటారు దానికి వీదేశీయుడు అడిగిన దానికి వివేకుడు చెప్పిన సమా ధానం. యూరప్ దేశంలో భారతదేశం నుండి వెళ్ళిన వివేకానందుడు భగవంతుని గురించి ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్నాడు.ఆ సభలో ఉన్న వారిలో ఒక నాస్తికుడు పైకి లేచి నిలబడి గట్టిగాఅరుస్తూ దేవుడుఎక్కడాలేడుఅన్నాడు.ఈ ాధుపుంగవుడు మన వివేకానందుడు)చిరునవ్వు నవ్వి "ఒకే మిత్రమా ఓసారి ఇలా వేదిక మీదకు వస్తారా! అనిఆనాస్తికుడిని అడుగుతాడు.వేంటనేఓయస్అనినాస్తికు డువేదికమీదకువెళతాడు.అప్పుడు ఆ సాధువు ఆ నాస్తికు ని చేతికి ఒక సుద్దముక్కను ఇచ్చిమీరు ఏమన్నారో ఆవా క్యం ఈ గోడపై వ్రాయండి అంటాడు.అతడు ఆ సుద్దము క్కతో గోడపై ఇలా వ్రాస్తాడు. గాడ్ ఇస్ నో వేర్ బాగానే వ్రాసారు చిన్న రిక్వెస్ట్ మీరు వ్రాసిన ఆ వాక్యంలో ఏ ఒక్క అక్షరం తొలగించకుండా చిన్న కామా పెట్టి ఆ వాక్యాన్ని చదివి వినిపించ మ"నిఆనాస్తికుడునిసాధువు వివేకానందుడుఅడుగుతాడు. అప్పుడుఆనాస్తికుడుఆవాక్యం లో డబ్ల్యూ తర్వాత కామా పెట్టి ఇలా చదువుతాడుదేవుడు వేంటనే సాధు పుంగవు వివేకానందుని చేరుకుని చేతులు పట్టుకుని క్షమించమని వేడుకొంటాడు. అదీ భగవంతుని లీల అంటే.తాను పుట్టించిన మానవుడే అన్నితెలివితేటలతోమాట్లాడు తుంటే మరి సృష్టి కర్త అయిన భగవంతుడు ఎంత చతురు డుఅందుకే అంటారు "అన్ని శక్తులూ దైవశక్తి కంటే బలహీన మైనవే "అని అంతరార్థం.

# వరిలో సస్య రక్షణ చర్యలు పాటించాలి

## వ్యవసాయ విస్తరణ అధికారి సబిహా అక్కన్నపేట.

**అక్కన్నపేట.30. తెలంగాణ పత్రిక** వరిలో సస్య రక్షణ చర్యలపై వ్యవసాయ విస్తరణాధికారి సబీహా తగు సూచనలు చేశారు. పురుగు నివారణకు నారును పీకే వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి 800గ్రాముల కార్బోఫ్యూరన్ 3%+% గుళికలను చల్లి ఆ మడిలోనే ఇంకే టట్లు చేయాలని రైతులకు ఆమె సూచించారు. బుధవారం గొల్లకుంట గ్రామంలో వరిపంట చేలను పరిశీలించి రైతాంగానికి పలు సూచనలు చేశారు. వరిని నాటేసమయంలో రైతులు ప్రధానంగా నారు కొనలను తుంచి నాటాలని చెప్పారు. పిలకలు లేదా దుబ్బపోసే దశలో కార్బోఫ్యూరాని 3జి గుళికలను ఎకరాకు 10కిలోల చొప్పున వేయాల్సి ఉంటుందని చెప్పారు. అంకురం నుండి చిరుపొట్ట దశలో తప్పనిసరిగా ఎకరాకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు లేదా క్లోరాం టానిలిప్రోల్ 18.5ఎస్సి 0.3 ఎంఎల్ నీటికి చొప్పున పిచికారీ చేయలని సబిహా రైతాంగానికి సూచించారు. నారుమడిలో ఆశీస్తే మొక్కలు, పిలకదశలో ఆశిస్తే పువ్వులు ఎండి చనిపోతాయని రైతులకు వివరించారు. అంకురం నుండి పొట్టదశలో ఆశస్తే ఈనిన



తర్వాత తెల్లకంకులు బయటకు వస్తాయని సబీహా చెప్పారు. వేదసాగుతో రైతులకు అధికదిగుబడివరి సాగు విషయంలో



వెదజల్లే పద్ధతి ద్వార రైతులు అధికదిగుబడిని పొందే అవకాశం ఉందని, వరి పొలంలో కాలిబాటలు తీయాలని తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని అక్కన్నపేట వ్యవసాయవిస్తరణ అధికారి సబిహా రైతులకు అవగాహన కల్పించారు.

# పసుపు పంటలో చీడపీడలపై అవగాహన కార్యక్రమం

**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 30** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కె/డి ఏ ఏ టి టి సి) కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు కథలాపూర్ మండలంలో గల అంబర్ పేట గ్రామంలో " పసుపు పంటలో చీడపీడలపై సమగ్ర సస్యరక్షణ చర్యలు" మీద రైతు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. యం.రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తు, వాతావరణ సంబంధిత అంశాలను, చీడ పీడల యాజమాన్యం పై రైతులకు వివరించారు. ముఖ్యంగా పసుపులో దుంప కుళ్ళు మరియు దుంప తోలుచు ఈగ లక్షణాలు మరియు నివారణ చర్యలు తెలియజేయడం జరిగింది. దుంప కుళ్ళు తెగులు నివారణకు మెటలాక్సిల్ ం మాంకోజెబ్ 2.5జి లీ నీటికి కలిపి మొక్క మొదల దగ్గర మొదల దగ్గర పిచికారి చేయాలి. అదేవిధంగ దుంప తొలుచు పురుగు నివారణకు ప్రొఫనో ఫాస్ 2ఎంఎల్ లీ నీటికి కలిపి మొదల దగ్గర పిచికారి చేయాలి. అలాగే కార్బోఫురాన్ 3జి గుళికలు 10 కిలోలు ఒక ఎకరానికి చల్లుకోవాలి మరియు వేప పిండి100 కిలోలు ఒక ఎకరానికి చల్లుకోవాలి. మర్రి ఆకు తెగులు నివారణకు టేబుకొనజల్ం ట్రిఫ్లాక్సి స్ట్రోబిన్ 0.6 జి లీ నీటికి



కలిపి పిచికారి చేసుకోవాలి. వరిలో మోగి పురుగు నివారణకు నాటు వేసిన 15 నుంచి 20 రోజుల వ్యవధిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా కార్ట్ అఫ్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంత్రినిలిప్రోల 0.4%+% గుళికలు 4 కిలోలు ఒక ఎకరాకి చల్లుకోవాలి. తదనంతరం తెలంగాణ రైతు విజ్ఞాన కేకోఆర్డినేటర్ డా. హరికృష్ణ



మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ పసుపు మరియు వరిలో కలుపు యాజమాన్యం పై, పోషక లోపాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని యోగితా , వ్యవసాయ విస్తరణ అధికారి శేఖర్డైరెక్టర్ జగన్ రావు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# బంజారాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎస్టీ జాబితా నుండి బంజారాలను తొలగించేందుకు కుట్ర భద్రాచలం ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి**
**- బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వలే**
**- రేవంత్ సర్కార్ కుట్ర చేస్తున్న కొందరు కాంగ్రెస్ లో బంజారాలు ఉండడం సిగ్గుచేటు**
**- లక్ష్మీదేవి పల్లి బిజెపి మండల అధ్యక్షులు. మాలోత్ గాంధీ నాయక్**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం: బంజారాల సంక్షేమం కోసం పాటు పడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గాంధీ నాయక్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో నుండి బంజారాలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, దీనిని బంజారాలంతా ఐక్యమై తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ కు ఓటేసిన బంజారాలపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కేసులు పెట్టించడం విచారకరమన్నారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన బంజారాలపై కేసులు పెట్టించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో బంజారాలను ఓటు వేయమని అడిగిన కాంగ్రెస్ అభ్యర్థులు అధికారంలోకి వచ్చిన తర్వాత బంజారాలను విస్మరించడం అత్యంత బాధాకరమన్నారు. లగచర్ల భూముల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బంజారాలపై ఉక్కు పాదం



మోపి ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బంజారాలపై కాంగ్రెస్ ఇన్ని కుట్ర చేస్తున్న కొందరు బంజారా కాంగ్రెస్ పెద్దలు, నాయకులు నోరు విప్పకుండా అదే పార్టీలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. బంజారాలపై జరుగుతున్న కుట్రలను గమనించి కాంగ్రెసులో ఉన్నవారు. పార్టీని వీడి బయటకు రావాలని సూచించారు. బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలే.కాంగ్రెస్ లో ఉన్న బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి మాలోత్ గాంధీ నాయక్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బంజారా ఓట్లు ఎంతో కీలకంగా మారాయని ఈ విషయాన్ని గమనించి తమ కులస్తులైన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.లాక్కున్న భూములను వెంటనే ఇవ్వాలి,లగచర్లలో బంజారాల నుండి లాక్కున్న భూములను వెంటనే తిరిగి వారికి ఇచ్చే విధంగా రేవంత్ సర్కార్ ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బంజారాల సంక్షేమం గురించి పాటుపడకుండా వారికి చెందిన భూములను లాక్కోవడం విచారకరమన్నారు. రేవంత్ సర్కార్ భూములను లాక్కోవడం వల్ల వారి జీవనాధారం కుంటు పడిందన్నారు. ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కున్న భూములను వెంటనే తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి.కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలలో ఒకటి రెండు తప్ప మిగతావి అమలు కావడం లేదని అన్నారు. తులం బంగారం, మహిళలకు ప్రతినెల ఇస్తానన్న రూ. 2500 వంటి హామీలు నేటికీ అమలు కావడంలేదని అన్నారు. ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2000ల నుంచి రూ.4000లు పెంచుతామన్న పెన్షన్ కూడా ఇవ్వడం లేదని పెంచిన పెన్షన్ తక్షణమే అమలు చేయాలని కోరారు. నిరుద్యోగుల ఉపాధి కొరకు కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గతంలో మూత పడ్డ పరిశ్రమలను వెంటనే తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రేగళ్ల ఏజెన్సీ ప్రాంతంలో మూత పడ్డ రాగి గనుల పరిశ్రమను వెంటనే తెరిపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, లేనిపక్షంలో దశలవారి పోరాటాలు నిర్వహిస్తామని బిజెపి మండలాధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ హెచ్చరించారు.

# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన



**- ఎం.ఎల్.హెచ్.పి. ఈ లత**
**- ఏఎన్ఎం. బి మౌనిక**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి. మాట్లాడుతూ. సీజనల్ వ్యాధుల పట్ల. అవగాహన కల్పిస్తూ.





హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క క్యాంపులో. షుగర్ టెస్ట్. బీపీ టెస్ట్. మలేరియా డెంగు. రాపిడ్ టెస్ట్. మొదలకు నిర్వహించి. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని. దోమలు కుట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని. డాక్టర్ ఈ లత సూచనలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో. ఏఎన్ఎం,బి మౌనిక. ఆశా వర్కర్ సాలెపు దేవి. గ్రామ పెద్దలు కత్తుల సమ్మక్క. చొప్పరి జయమ్మ. కన్యాకుమారి. వార్డ్ మెంబర్ కొప్పుల సునీత. తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పెండింగ్ నోటరీలను వెంటనే బర్తీ చేయలి




**- ఐ.యల్.పి.ఏ. జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపికృష్ణ**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం (లీగల్) : కేంద్ర ప్రభుత్వం 2021 లో ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ నోటరీ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసియున్న 1900 న్యాయవాదులను వెంటనే నోటరీలు గా నియామకం చేయలని, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ తో ఈ విషయం పై చర్చించి కొత్త నోటరీ నోటిఫికేషన్ విడుదల కు కృషి చేయాలని ఐ.యల్.పి.ఏ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్. రాంచంద్రర్ రావు కు ఐ.యల్.పి.ఏ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ దరఖాస్తు చేసియున్న హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర రావు కు ఐ.యల్. పి.ఏ జిల్లా కమిటీ కమిటీ కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ, సుంకర భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, యన్. ఉషారాణి, వడ్లకొండ హరి, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, వి.రాజేశ్వరరావు, తదితరులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని జనపరెడ్డి గోపి కృష్ణ తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో పేదల పదేళ్ల కల సాకారం

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



**కామారెడ్డి,జూలై 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )**
తెలంగాణలో పదేళ్లు గా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డులు మంజూరు చేయక, రేషన్ కార్డులలో చేరికలకు అవకాశం కల్పించక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలనలో పేదల రేషన్ కార్డుల కల నెరవేర్చడమే కాకుండా కుటుంబసభ్యుల చేరికలకు అవకాశం కల్పించిందన్నారు సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఆహారభద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు మంగళవారం రోజున రేషన్ కార్డుల పంపిణీకి దోమకొండకు విచ్చేసిన జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్కకు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీలకు మహిళ లబ్ధిదారులు ఘన స్వాగతం పలికారని పదేళ్ల కల కాంగ్రెస్ సాకారం చేసిందనడానికి ఇదే నిదర్శనమన్నారు నూతనంగా రేషన్ కార్డుల పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ సేవలు కూడా అందుతాయని పేదల పదేళ్ల కల సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ,మంత్రివర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# మూడు రకాల బీసీలతో ముందుకు సాగలేక సాగుతున్న బీసీ ఉద్యమం



**- బీసీ సంఘం జిల్లా నాయకులు, మల్లెల రామనాథం**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.మొదటి రకం :-ఈ సమాజంలో మెజార్టీ ప్రజలుగా ఉన్న బీసీలు వివిధ అగ్రకుల రాజకీయ పార్టీసెల్ ( గది ) లలో బంధించబడి ఉండి బయట మేము బీసీలం లేస్తే మనుషులము కాము అంటూనే ఆయా రాజకీయ పార్టీల గీత దాటకుండా బీసీల సమస్యలపై పోరాడవలసిన సమయం వచ్చినప్పుడు కలసిరాక పార్టీ క్రమశిక్షణ అనుకుంటూ అగ్రకుల నాయకత్వాలకు లోబడి ఆత్మగౌరవాన్నిచంపుకొని అందులో పడి ఉండేది మొదటి రకం. రెండవ రకం:- స్వతంత్ర బీసీ సంఘాలను నడుపుకుంటూనే కొన్ని సంఘాలు కొన్ని పార్టీలకు తొత్తులుగా వ్యవహరిస్తూ పదవుల కోసం పైసల కోసం పైరవీల కోసం పాలకవర్గాలు విసిరేస్తున్న కుక్క బిస్కెట్లకు ఆశపడుతున్న వారు మరియు అగ్రకుల రాజకీయ పార్టీల తొత్తులుగా ప్రవర్తిస్తూ అగ్రకులాల పార్టీల వారికి అనుకూల భజన చేస్తూ వారికి అనుకూల మైన పుస్తక రచనలకు టీవీ డిబేట్ లకు ఉపన్యాసాలకు కొమ్ముగాస్తు అగ్రకులాలకు భజన చేస్తున్నది ఇంకొక వర్గంమూడవ రకం:- వేల సంవత్సరాలుగా సామాజిక ఆర్థిక రాజకీయ తదితర అన్ని రంగాలలో అణచివేయ బడుతున్న తన బిసి జాతి ఉద్ధరణ కోసం తన యొక్క సామాజిక బాధ్యతను గుర్తించి తనవంతు కృషి చేయకపోతే మన భవిష్యత్తు తరాల వారికి జరుగుతున్న అన్యాయాల పట్ల మనలను దోషులుగా నిందించే పరిస్థితి ప్రమాదం ఉంటది అని భావించి తమవంతుగా బాధ్యతగా తమకున్న మేధస్సును ఆర్థిక వనరులను విలువైన సమయాన్ని శారీరక శ్రమను ధారపోసి బీసీ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచి చిత్తశుద్ధితో పనిచేస్తున్నది అసలు సిసలైన మూడవరకం కాబట్టి ఈ దేశంలో మెజారిటీ ప్రజలుగాయుండి అన్ని రంగాలలో అన్యాయం అయిపోతున్న బీసీ సోదరులు చైతన్యంతో చరిత్రను అధ్యయనం చేయాలి తెలుసుకోవాలి చరిత్ర తెలియని వారు చరిత్రను నిర్మించలేరు అని చెప్పిన అంబేద్కర్ యొక్కసందేశం తెలుసుకొని ఎవరి మాటల వెనుక ఉన్న మర్మం ఏమిటో? ఎవరి భాషలో ఉన్న భావం ఏమిటో ?ఏ నినాదాల వెనుకనున్న విధానాలు ఏమిటో ? అర్థం చేసుకొని,తెల్లగా ఉన్నవన్నీ పాలుకావు, అనే సామెతను గుర్తు చేసుకుని బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ విషయంలో గాని భవిష్యత్తు ఉద్యమాల విషయంలో గాని బీసీల కోసం నిజంగా నిలబడి కలబడే వారినే బలపరుస్తూ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరుతున్నాను మీమల్లెల రామనాథం బిసి ఉద్యమ కార్యకర్త సామాజిక తెలంగాణ ఉద్యమ కార్యకర్త

# నూతన రేషన్ కార్డుల పంపిణీతో పేదలకు మేలు




**- నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి షేక్ షాకీర్ -జులై 30** :-ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని పలు మండలు ఇచ్చోడా, సిరికొండ, బోథ్, నేరడిగొండ, సోనాలాలో నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు చేకూరిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం రోజునా ఇచ్చోడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు అనిల్ జాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నూతన రేషన్ కార్డుల జారీతో పేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్,జేసీ శ్యామలాదేవి, (రెవెన్యూ) ఆర్డిఓ స్రవంతి,జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి వాజిత్ ఆలీ , ఇచ్చోడా తహసిల్దార్ సత్యనారాయణ రావు , సిరికొండ తహసీల్దార్ తుకారాం , లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు అందేలా చూస్తా -బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్బోథ్, ఇచ్చోడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోపాటు వ్యవసాయ కమిటీ చైర్మన్లు గంగారెడ్డి, సత్యవతి కోటేష్, గొర్ల రాజు ఆత్మ చైర్మన్ తో పాటు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. . ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డులు అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , ఎంపీడీవో , ఆత్మ చైర్మన్ , మండల, నాయకులు , రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా అదనపు కలెక్టర్ ,జేసీ శ్యామలాదేవి, రెవెన్యూ ఆర్డిఓ స్రవంతి, జిల్లా పౌర సరఫర శాఖ వాజిత్ ఆలీ ఇచ్చోడ ,సిరికొండ బోథ్ నేరడికొండ,సోనాలా మరియు పలు మండలాల ఎమ్మార్వోలు పలు ల మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రతి గడపకి సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రజా ప్రభుత్వం






**- ఎమ్మెల్సీ దండే విఠల్**

**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ప్రతి గడపకి సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అదిలాబాదు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ అన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో లిఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ , జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే , జాయింట్ కలెక్టర్ డేవిడ్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలసి నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ. గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నేడు ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. అన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలకు అద్దె బస్సులను ఇచ్చామన్నారు రాష్ట్ర ప్రభుత ్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రవ ంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

# జిల్లా గ్రంధాలయంలో వైఫై సేవలు వినియోగించుకోవాలి

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్. పసుపులేటి వీరబాబు**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక నూతన గ్రంథాలయంలో వైఫై సేవలు అందుబాటులోకి వచ్చాయి. పోటీ పరీక్షలకు సిద్ధపడే వారు, పాఠకుల కోసం ఈ వైఫై సేవలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు బుధవారం సమకూర్చారు. వైఫై సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠకులు చైర్మన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గ్రంథాలయం పై ఆధారపడి చదువుకునే వారి కోసం అప్పటికప్పుడే వైఫై సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సమస్యను చెప్పగానే సహృదయంతో అర్థం చేసుకొని వైఫై సౌకర్యాన్ని కల్పించిన చైర్మన్ వీరబాబుకు గ్రంథ పాలకురాలు జి మణిమృదుల విద్యార్థినీ విద్యార్థులతో పాటు పాఠకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వయం ఉపాధి పొందుతున్న ఆదివాసి గిరిజన స్వయం సహాయక మహిళా



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 30:-** ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని కోటకే గ్రామంలోని ఓం గణేశాయ సంఘంలో సభ్యురాలు అయిన కుపసే అనూష బాయ్ అను గిరిజన మహిళ లో భాగంగా 2024 సంవత్సరం అక్టోబర్ నెలలో పి ఎం ఎఫ్ ఎం ఏ కింద 2 లక్షల రుణం మంజూరు చేయాలని టి జి బి సోనాల బ్యాంక్ మేనేజర్ సంప్రదించడంతో టీజీపీ సోనాల మేనేజర్ నరేంద్ర శర్మ కాన్సెంట్ సహకారంతో పీఎం ఎఫ్ఎంఈ రూ 2 లక్షల రూపాయలుతో పిండి గిరిని పెట్టడానికి ఇండస్ట్రియల్ జిఎం పద్మ భూషణ్ రాజు సంప్రదించడంతో వెంటనే డి ఆర్ పి శివశంకర్ డి ఆర్ పి శివశంకర్ తో డిపిఆర్ ప్రిపేర్ చేసి మేనేజర్ లాగిన్ కి పంపడం. వెంటనే మేనేజర్ కోటాకే గ్రామానికి వెళ్లి ఉన్న కోట కే గ్రామంలో ఇండ్ల సంఖ్య ప్రస్తుతమున్న పిండి గిర్నీలా సంఖ్య లబ్ధిదారులతో మాట్లాడి పిండి గిర్ని ప్రతి రోజుకు ఎంతవరకు మీకు ఆదాయం వస్తుంది దానిలో ఖర్చుపోగ నెలకు ఎంత ఆదాయం వస్తుందని ఎనాలసిస్ చేసి కోట క్ పిండి గిరని పెట్టడానికి పెట్టుకోవడానికి. రుణ మంజూరు చేస్తామని చెప్పడంతో. కుప్సే అనూష బాయ్ తన భర్త వెంకట్రావు సహకారంతో జిల్లా ఇండస్ట్రియల్ మేనేజర్ కార్యాలయంలో పి ఎం ఎఫ్ ఎం ఈ కింద దరఖాస్తు చేయడంతో. వెంటనే జిల్లా ఇండస్ట్రియల్ అధికారి పద్మభూషణ్ రాజ్ టీజీపీ సోనల బ్యాంక్ మేనేజర్ డి ఆర్ పి శివశంకర్ ఐకెపి ఎపిఎం మాధవ్ సీసీ మౌనిక వివో ఏ సంగ్రామ్ సహాయ సహకారాలతో కోటకే గ్రామంలో కుపసే అనూష బాయ్ పిండి గిర్ని తో స్వయం ఉపాధి పొందుతూ ఖర్చు పోగా ప్రతి నెల రూ 5000 బ్యాంకు అప్పు కిస్తీ నెలకు 4000 వేల రూపాయలు సంపాదిస్తుంది. ఇప్పటికీ 5000 చొప్పున పదికిస్థిలలో బ్యాంకు చెల్లించి 80 వేల రూపాయలు అందరికి ఆదర్శంగా నిలుస్తుంది.

# ఆధార్ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటా



**- పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన - జిల్లా అధ్యక్షుడు కంటె కేశవ్ గౌడ్**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని ఉయ్యాల బాడవుల గ్రామంలో వివిధ పార్టీల నుంచి కొంతమంది ఆధార్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కేశవ్ గౌడ్ మాట్లాడుతూ రానున్న జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ఆధార్ పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఆధారపార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను ఆయన ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ అల్లం వెంకటేశ్వర్లు .ఇన్చార్జ్. అల్లం రామా .అశ్వారావుపేట నియోజకవర్గం ఇంచార్జ్. ముత్తయ్య దొర. ములకాలపల్లి, జడ్పిటిసి అభ్యర్థి. నాగేశ్వరరావు నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్స్

**దేవరుప్పుల, జూలై 30 (తెలంగాణ పత్రిక):** మండల కేంద్రంలోని కస్తూర్బా గిరిజన ఆశ్రమ బాలికల కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నట్టు ఎస్ఓ. సుకన్య తెలిపారు. ఎంపీసీ, బైపీసీ ఆంగ్ల మాధ్యమంలో అడ్మిషన్లు 3. 8.25 వరకు అడ్మిషన్లు జరగనున్నట్లు వెల్లడించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కోసం ఈ 8106916097 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా ఆమె తెలిపారు.

# నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల జారీ కొనసాగుతోంది

- రేషన్ కార్డుతో పేద కుటుంబాలకు 10 లక్షల కవరేజి తో ఆరోగ్య శ్రీ లబ్ధి.
- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మేడిపల్లి మండలం



**(తెలంగాణ పత్రిక) జూలై 30** నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డుల జారీ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి భీమారం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమారం మండలంలో 411 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, అదే సమయంలో ప్రస్తుతం ఉన్న 1077 రేషన్ కార్డులలో కొత్త సభ్యులను జమ చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలు జీవనం కొనసాగించాలంటే రేషన్ కార్డు చాలా ముఖ్యమైనదని ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగ పడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఒక పేద కుటుంబానికి రేషన్ కార్డు,ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని అన్నారు. నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో,ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ దారుల మహా సింహ గర్జన విజయవంతం చేయండి

**-ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎం ఆర్ పి ఎస్ మండల ఇన్చార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ**



**ధర్మసాగర్ జులై 30 (తెలంగాణ పత్రిక):** పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని నారాయగిరి గ్రామంలో బుధవారం ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు వక్కల ప్రభాకర్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఎం.ఆర్.పి.ఎస్ మండల ఇంచార్జి విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 4000 వేల నుండి 6000 వేల రూపాయలు వృద్ధులకు వితంతువులకు గీత కార్మికులకు దయాలసిస్ హెచ్ ఐ వి కండరాల క్షినత ఆసరా పెన్షన్ దారుల కు 2000 వేల నుండి 4000 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 7 న హనుమకొండ లో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగు సన్నాహక సదస్సు ఆగష్టు 13 న హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరిగే వికలాంగుల ఆసరా పెన్షన్ దారుల మహా సింహగర్జన సభను విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్ట ప్రశాంత్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులుసోంపెల్లి అన్వేష్ మాదిగ మండల అధ్యక్షులు సింగారపు పవన్ ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు వృద్ధులు వితంతువులు వికలాంగులు దుస్సా ఐలయ్య అలకుంట మల్లయ్య కొలపెల్లి సత్తమ్మ గొడుగు ఐలయ్య మాచర్ల పెద్దులు కేమ్మసారి ఉప్పలయ్య దాసరి నర్సయ్య భూక్యా లక్ష్మి గొట్టిముక్కల వెంకటస్వామి దాసరి కుమార్ వక్కల మల్లయ్య దొంత మల్లమ్మ పాల్గొన్నారు

# అనారోగ్యం తో బూరుగుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య మృతి





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై. 30)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ రాజకీయ యోధుడు అతికం లచ్చయ్య, కన్ను మూశారు.ఆయన మృతి వార్త విన్న పలువురు సన్ని హితులు ,ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ స్ఫూర్తి తో 1982 లో రాజకీయాల్లోకి వచ్చిన అతికం లచ్చయ్య తెలుగు దేశం లో ఎన్నో పదవులు అలంకరించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శిగా పనిచేశారు.సిరిసిల్ల ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వరావు ప్రధాన అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకుని బోయినిపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు సేవ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.పలు గ్రామాలలో సేవ్స్ ఆధ్వర్యంలో ఫిల్టర్ వాటర్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు చాలా మేలు చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గా కొన్ని ఏళ్లు పార్టీ కి సేవ చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అప్పటి రాష్ట్ర హోంమంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ ,ఇతర మంత్రులు కడియం శ్రీహరి ,ఎర్రబెల్లి దయాకర్ రావు,సుద్దాల దేవయ్య లకు అత్యంత సన్నిహితంగా మెలిగారు.తెలుగు దేశం పార్టీ కోసం ఎంతో గాను నిబద్ధతతో పనిచేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు.బూరుగుపల్లి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మరియు కోరెం,బూరుగుపల్లి ఎంపీటీసీ ఎన్ని కల్లో వరుస ఓటములు ఎదురైనా మొక్కవోని దీక్ష దక్షత తోని వృద్ధాప్యం లో సర్పంచ్ గా ఘన విజయం సాధించి ఎంతో మంది రాజకీయ నాయకులకు ,ప్రజలకు స్ఫూర్తి దాయకంగా నిలిచి బూరుగు పల్లి గ్రామాన్ని కరోనా కాలంలో కూడా అభివృద్ధి బాట పట్టించారు.అను క్షణం బూరుగు పల్లి గ్రామ అభివృద్ధి కి ఎంతో గాను కృషి చేశారు.నాటి బి .ఆర్ .ఎస్ ప్రభుత్వం లో సర్పంచ్ గా గెలిచిన తర్వాత బి. ఆర్ .ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అమిత్ రావు,సూచన లతో బి .ఆర్ .ఎస్ పార్టీ లో చేరి గ్రామ అభివృద్ధి కి ఎన్నో నిధులు తెచ్చి కృషి చేశారు.గ్రామ అభివృద్ధి కి ఆయన చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకుంటున్నారు.ఆయన మరణ వార్త విని ఆయన సన్నిహితులు ఆవేదన వ్యక్తం చేశారు.బూరుగు పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య గొప్ప లీడర్ లేరు అన్న వార్త విన్న గ్రామ ప్రజలు శోక సంద్రంలో లో మునిగి పోయారు.

# కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులపై సమీక్ష సమావేశం



**- పాల్గొన్న వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**

**కథలాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 30** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులపై వేములవాడ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులను కొంతవరకు పెండింగ్ లో ఉన్నటువంటి ల్యాండ్ యాక్విజేషన్ పనులను మరియు ఫారెస్ట్ ల్యాండ్ సంబంధించి ల్యాండ్ ను క్లియరెన్స్ చేయాలని ప్రాజెక్టు పనులు వేగవంతంగా సంవత్సరంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి రవి ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# 42 శాతం రిజర్వేషన్ అమలకై. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల. దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపిన

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. కొప్పుల రమేష్ మాదిగ**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. త్రీ టౌన్ ఏరియాలో. రైల్వే స్టేషన్ సర్కిల్ వద్ద. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ఆధ్వర్యంలో. 42 శాతం, బీసీల రిజర్వేషన్ సాధనకై. దీక్ష చేస్తున్న. సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొప్పుల రమేష్ మాదిగ, పాల్గొని మాట్లాడుతూ. ఏదైతే అనగాని వర్గాలకి. మేలు జరగాలని ఉద్దేశంతో, ఒక్కరోజు దీక్షకై. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఏకతాటిపై. నిలబడి. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు. మొక్కవోలు దీక్షతో పోరాటం చేస్తామని. లేనియెడల మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని. ఆయన అన్నారు. ఇకనన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని. లేనిపక్షంలో అమర నిరాహార దీక్ష చేస్తామని. హెచ్చరిక జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. కురుమేల శంకర్. బహుజన నాయకులు. తాండ్ర వెంకటేశ్వర్లు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్. ఏజెన్సీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాదిగ. మహా న్యూస్ రామకృష్ణ చదలవాడసూరి. పాల్గొని సంఘీభావం తెలిపారు.

# వివాహ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.



**( తెలంగాణ పత్రిక రేగోడు జులై 30 )** మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన కొత్త కాపు సాయి రెడ్డి కుమారుడు శంకర్ రెడ్డి వివాహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీస్ కృష్ణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ సెట్, తెలంగాణ పత్రిక రేగోడ్ మండల విలేకరి చంద్రమోహన్, నాయకులు గుంత సీను వీరన్న, పు ర శ్రీకాంత్, అంజిరెడ్డి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ మండల ప్రెసిడెంట్ గా మున్నూరు ప్రవీణ కూమార్

**తెలంగాణ పత్రిక జూలై 30సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్,తెలంగాణ ప్రెసిడెంట్%ు% ఇండియా ఇంచార్జి సర్వేందర్, తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం, వైస్ చైర్మన్ వై పండరి ఆదేశానుసారంగా బుధవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాయికోడ్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ గా రాయికోడ్ మండల పరిధిలోని పిపడపల్లి గ్రామానికి చెందిన మున్నూరు ప్రవీణ కూమార్ ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ క్రైండ్ క్రిష్ణ మాట్లాడుతూ...రాయికోడ్ మండల తో పాటు ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. నూతనంగా నియమకమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాయికోడ్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ మున్నూరు ప్రవీణ కూమార్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా ప్రెసిడెంట్, జిల్లా చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.రాయికోడ్ మండల పరిధిలోని మహిళ, ప్రజలు,రైతులు, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతూ నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తాని హామీ ఇవ్వడం జరిగింది..





తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# యువతి యువకులు ఎలాంటి చెడు ఆలోచనలకు తావివ్వద్దు

**- కష్టపడి ఇష్టంగా చదివితే ఫలితం తప్పదు**

**- ఎస్సై విజయ్ కుమార్**

**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ ప్రతినిధి:** యువతీ యువకులు ఎలాంటి చెడు ఆలోచనలకు తావియువద్దని విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివితే ఫలితం దానంతట అదే వస్తుందని కౌటాల ఎస్సై విజయ్ కుమార్ అన్నారు. కేజీబీవీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ , నూతన చట్టాల గురించి ఆసిఫాబాద్ కళ బృందం అవగాహన కల్పించారూ.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కౌటల లోని కేజీబీవీ పాఠశాల నందు ఆసిఫాబాద్ జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కౌటల ఎస్.ఐ విజయ్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, ఎఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణ లో ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించటం జరిగిందని తెలిపారు.పోలీస్ డిపార్ట్మెంట్ ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుందో, జిల్లాలో ఏ స్థాయి అధికారులు ఉంటారనే తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు, సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి , గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు



ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్ళు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, సోషల్



మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా కాగజ్ నగర్ షీ టీమ్ నెంబర్ 8712670565 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌటల ఎస్. విజయ్ గారు, స్కూల్ ప్రిన్సిపల్ పవిత్ర గారు, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళ బృందం సభ్యులు రాంచందర్, రోహిత్,చంద్రశేఖర్, శ్రీనివాస్, సంఘవి,రజిత పాల్గొన్నారు.

# స్నేహితుని కుమార్తె పేరున 26వేలు డిపాజిట్ చేసిన తోటి క్లాస్ మెంట్స్

**- గతంలో చికిత్స కోసం 1లక్షా 8వేల 5వందల ఆర్థిక సహాయం**





**చిగురుమామిడి,జులై30 (తెలంగాణ పత్రిక):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో తమతో చిన్నప్పటినుండి పదవ తరగతి వరకు చదువుకున్న క్లాస్ మెంట్ కూన సాయిబాబా కు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి,గుండె పోటుకు గురై ఇటీవల మృతి చెందడంతో క్లాస్ మెంట్స్ అంతా కలిసి సాయిబాబా కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరూ ఒక్కటైనారు.సాయి బాబా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నపుడు చికిత్స కోసం కూడా అంతా కలిసి 1 లక్షా 8 వేల 5 వందల రూపాయలు అందించారు .దురదృష్టం కొద్ది చికిత్స పొందుతూ మృతి చెందడంతో సాయిబాబా కుటుంబమును ఆదుకోవడం కోసం తమ తోటి స్నేహితుని కుమార్తె పేరున 26 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయాలని వారి కుటుంబానికి బుధవారం ఆ డబ్బును అందించారు.సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో క్లాస్ మెంట్స్ బూడిద సదాశివ,అందె చిన్నస్వామి,పులి శ్రీనివాస్,అంబటి మోహన్,గట్టు జనార్ధన్,డి.బాబు,సుతారి శ్రీనివాస్,తోట హనుమండ్లు,తాటిపెల్లి శ్రీనివాస్,పోలోజు రాజు,బొంగోని శ్రీనివాస్,శ్రీరాముల ఉత్తమా చారి,ముత్తన్న రాజిరెడ్డి,జెల్ల రాజు,అనగోని శ్రీనివాస్, ఎం.డి.నసీరుద్దీన్,చింతపూల రమేష్,చింతం మహేందర్, బుర్కి పరశురాములు,అందె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ( ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో

**- డైరెక్టర్ ' పా' కొత్తగూడెం కి వినతి పత్రం అందజేసిన సింగరేణి కాలేజీ కాంటాక్ట్ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు. ఎండి రాసురుద్దీన్**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.సింగరేణి వ్యాప్తంగా సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు అతి తక్కువ వేతనాలతో ని విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్మికుల వేతనాలు పెంచాలని ఈరోజు డైరెక్టర్ పా కొత్తగూడెం కి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా %వీ.ఐ%. రాసుద్దీన్ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐ ఎఫ్ టి యు), ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదు. కనుక ఇప్పటికైనా తక్షణమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల



వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా సింగరేణిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు సి ఎం పి ఎఫ్ వివరాలను ఆన్లైన్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం ఆన్లైన్ చేయలేదు, లెక్కలు చూపించడం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా సీ.ఎం.పి.ఎఫ్ చిట్టీలు గాని బుక్స్ గాని ఇవ్వడం లేదు. అదేవిధంగా 2022 సెప్టెంబర్ లో సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్కులర్ ప్రకారంగా కొన్ని ప్రాంతాలలో కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్లు మొదటి వారంలో వేతనాలు చెల్లించడం లేదు. మొదటి వారంలో వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా సుమారు 210 మందికి పైగా సులభ్ కాంప్లెక్స్ లలో పనిచేసే వర్కర్స్ కు సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ ఈ.ఎస్.ఐ, ఈ. పి.ఎఫ్, బోనస్, అమలు చేయడం లేదు కనుక ఈ సంస్థను అగ్రిమెంటును తక్షణమే రద్దుచేసి సింగరేణి యాజమాన్యం ఈ.ఎస్.ఐ - ఈ పి.ఎఫ్ ,బోనస్ అమలు చేసే సంస్థకు టెండర్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ యు ు ఐఎఫ్టియు, నాయకు లు డి బ్రహ్మానందం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, గౌని నాగేశ్వరరావు. రాష్ట్ర సహాయ కార్యదర్శి.ఎన్ సంజీవ్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.ఎన్ సంజీవ్ సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్. రీజన్ కార్యదర్శి.

# 'నా జీవితంలో పుట్టుక బాధాకరమైన భాగం చావే అందమైన భాగం హీలియం గ్యాస్ పీల్చి సీఏ ఆత్మహత్య



**ఢిల్లీ :** హీలియం గ్యాస్ పీల్చి యువ సీఏ ఆత్మహత్య కు పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ లోని బెంగాలీ మార్కెట్ ఏరియా లో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. గురుగ్రామ్ లోని ఓ కంపెనీలో సీఏగా పనిచేస్తున్న అతడు.. ఘజియాబాద్ కు చెందిన ఓ సప్లయర్ నుంచి రూ.3500లు పెట్టి హీలియం గ్యాస్ కొన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.జన్‌పథ్ సమీపంలోని ఓ గెస్ట్‌హౌస్‌లో పేయింగ్ గెస్ట్‌గా ఉన్న 25 ఏళ్ల సీఏ తన గదిలోనే హీలియం గ్యాస్ పీల్చి మరణించాడు. గడువు ముగిసినా అతడు గది నుంచి బయటికి రాకపోవడంతో గెస్ట్ హౌస్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు తలుపులు పగులగొట్టి చూడటంతో అతడు శవమై కనిపించాడు. గదిలో హీలియం గ్యాస్ సిలిండర్ కూడా లభ్యమైంది. మృతుడి జేబులో సూసైడ్ నోట్ కూడా దొరికింది.'ఒకవేళ మీరు నా ఫేస్‌బుక్ పోస్టు చూడకపోయినా, ఎవరైనా నా పోస్టును డిలీట్ చేసినా నా ఆత్మహత్య గురించి తెలియజేయడం కోసం ఈ నోట్ రాస్తున్నా. నేను దూరంగా వెళ్లిపోతున్నా. నా చావుకు ఎవరూ బాధ్యులు కారు. నాకు రెండేళ్ల వయస్సులో అంటే 23 ఏళ్ల క్రితం నేను తండ్రిని కోల్పోయాను. ఆ తర్వాత నా తల్లి మరో వ్యక్తిని పెళ్లిచేసుకుని వెళ్లిపోయింది. అప్పటి నుంచి మా నానమ్మ, తాత నన్ను పెంచి పెద్దచేశారు. ఇటీవల మా నానమ్మ మరణంతో నాకు జీవితంపై విరక్తి కలిగింది. ఒంటరిగా ఉన్నా, బయటి వ్యక్తులతో కలిసి ఉన్నా నా జీవితంలో పెద్దగా తేడా అనిపించడం లేదు. నా జీవితంలో అత్యంత బాధాకరమైన ఘటన నా పుట్టుక. అత్యంత అందమైన ఘటన నా చావు. మీరు ఈ నోట్ చదివేటప్పటికి నేను మరణించి ఉంటాను. నేను జీవితంలో ఎవరితోనూ పెద్దగా కనెక్ట్ కాలేదు. నా చావుకు ఎలాంటి కారణం లేదు. పశ్చాత్తాపం లేదు. ఎలాంటి ఫిర్యాదు లేదు' అని ఆ యువ సీఏ తన సూసైడ్ నోట్‌లో రాశాడు.అదేవిధంగా 'నా మరణానికి ఎవరినీ బాధ్యులను చేయొద్దు' అని తన సూసైడ్ నోట్‌లో పోలీసులను కోరాడు. తన బాడీ పార్ట్స్‌ను ఎవరికైనా దానం చేయాలని, తన ఆస్తులను అనాథ శరణాలయాలకు ఇవ్వాలని, ఇది తన ఆఖరి కోరిక అని పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు అతడి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# హత్యాయత్నం కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ 5000/- జరిమానా

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు.**

**2023 సంవత్సరంలో గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.**

**పదిమంది సాక్షుల విచారణపోలీసు అధికారులను, లైసెన్ అధికారి, సిడిఓ లను అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 30 :-** కోర్టు లైసెన్ అధికారి ఎం గంగా సింగ్ తెలిపిన వివరాల ప్రకారం,గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు సిందే రాహుల్ తండ్రి కిషన్ రావు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, బాధితుడు పేర్కొంటూ నిందితుడు ముర్కుటే సాయినాథ్ (21) తండ్రి



బాలాజీ, అదే గ్రామానికి చెందిన వ్యక్తి మరియు బాధితుడు అయినటువంటి ఫిర్యాదుదారు సోదరులకు షిండే ముకుంద్ తరచూ ఇంటి స్థలం విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవని, ఈ క్రమంలోనే తేదీ 07.09.2023 రోజున ఉదయం 10 గంటల సమయంలో ఇంటి స్థలం గురించి మురుక్కుటే శశికళతో మాట్లాడుతుండగా నేరస్థుడు ముర్కుటే సాయినాథ్ బాధితుడు అయినటువంటి షిండే ముకుంధ్ ను చంపాలనే ఉద్దేశంతో తల వెనుక భాగంలో కొడవలితో కొట్టగా గాయాలు అయి హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ విషయంపై అప్పటి ఎస్సై ఇమ్రాన్ క్రైమ్ కేసు నమోదు చేసి విచారణ జరిపి కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికారి బి రవీందర్ రెడ్డి పదిమంది సాక్షులను కోర్టులో హాజరుపరచగా పిపి రహీం కేసును వాదించగా బుధవారం రోజునా లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావులి నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని కోర్టు లైసన్ అధికారి తెలిపారు. ఇట్టి విషయంపై కోర్టు నందు నిందితులకు శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బీసీల ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

**- రెండు జాతీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయి**

**- 42 శాతం బీసీ రిజర్వేషన్ తేలుకుంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి గుణపాఠం చెబుతాం**

**- బీసీలను ఓట్ల కోసమే చూడకండి రాజ్యాంగబద్ధంగా మాకు రావాల్సిన పదవులను మాకు ఇవ్వండి**

**- బీసీలకు మరియు సబ్బండ వర్గాలకు న్యాయం చేసిన నాయకుడు కేసీఆర్ ఒకరే**

**- బీసీలకు న్యాయం జరగకపోతే బీసీల తడాఖా ఏంటో చూపెడతాం**

**- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. రైల్వేటేషన్ ప్రాంగణంలో. దీక్షా శిబిరాన్ని సందర్శించి. మాట్లాడుతూబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని , లేని పక్షంలో మరో ఉద్యమానికి శిఖరం చుడతామని. బీసీలు తడాకింద చూపిస్తామని బీసీలు తలుసుకుంటే ప్రభుత్వాన్ని



కూల్చి చేస్తామని ఆయన అన్నారు ఒకరోజు నిరసన నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ ఈ యొక్క కార్యక్రమంలో బహుజన సంఘం నాయకులు భూపతి శీను, తాండ్ర వెంకటేశ్వర్లు, కొదమూరు సత్యనారాయణ, మల్లయ్య, మల్లెల రామనాథం, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, అంబుల వేణు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయ



కులు తాండ్ర నాగబాబు, గౌస్, మల్లలా శ్రీరామ్ మూర్తి, సత్యనారాయణ (సంపు), నవతన్, బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్, పిల్లి కుమార్, నిజాం, వినోద్, కరాటే శీను, నరేందర్, హబీబ్, తెలంగాణ సురేష్, ఎం ఏ, మజీద్,ఆవునూరి చంద్రయ్య, హైమత్, బీ శ్రీనివాస్, బీసీ, మరియు ఎస్ టి, ఎస్ సి సంఘాల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నిరుపేదలకు సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బాలు నాయక్

**చందంపేట, ( దేవరకొండ ) జూలై 30 :** ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించడమే



ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుపేద సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, మాజీ చైర్మన్ నరసింహ, మాజీ జడ్పీటీసీ అరుణ సురేశ్ గౌడ్, మాజీ ఎంపీపీ జానీ యాదవ్, సిరాజ్ ఖాన్, యూనిస్, వెంకటేష్ గౌడ్, రామ్ సింగ్, హరికృష్ణ పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి : డీఏఓ పుల్లయ్య





**బోనకల్లు, జులై 30 :** ఎరువుల డీలర్లు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య అన్నారు. బుధవారం మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్రతో కలిసి బోనకల్లు మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దన్నారు. అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలన్నారు. మండల పరిధిలో ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల్లో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులెవరూ యూరియా కోసం ఆందోళన పడవద్దన్నారు.అనంతరం మండలంలోని పత్తి పంటలను పరిశీలించారు. పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.5 మిలీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకుని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. పెసర పంటను పరిశీలించి పొగాకు లద్దె పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మిలీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులందరూ నానో (ద్రవ) యూరియా వాడటం ద్వారా పంట ఉత్పాదకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ పసునూరి వినయ్ కుమార్, ఏఈఓ షేక్ హుస్సేన్ సాహెబ్, సహకార సంఘం సెక్రటరీలు పాల్గొన్నారు.

## సింగరేణిలో అప్రెంటిస్ షిప్‌నకు దరఖాస్తుల



**ఆహ్వానరామవరం, జూలై 30 :** గ్రాడ్యుయేట్ (ఇంజినీరింగ నాన్ ఇంజినీరింగ్)/ డిప్లొమా విద్యను గత ఐదు సంవత్సరాల్లో (2021, 2022, 2023, 2024 %డ%2025) పూర్తి చేసిన విద్యార్థులు సింగరేణి సంస్థ నందు అప్రెంటిస్ షిప్ చేయుటకు అవకాశం. అప్రెంటిస్ షిప్‌నకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ (225).. మైనింగ్ -60, ఈఈఈ-45, ఈసిఈ-20, సిఎస్ఈ-20, ఐటి-15, మెకానికల్-45, సివిల్ -20(07 ఇంజినీరింగ్ బ్యాచ్స్)నాన్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ (200)బిఎ-60, బిఎస్సి-60, బీకాం-60, బిబిఎ-5, బిసిఎ-5, బి-ఫార్మసీ -10(ఆరు నాన్ ఇంజినీరింగ్ బ్యాచ్స్)డిప్లొమా హోల్డర్ (100).. మైనింగ్-30, ఈఈఈ-25, మెకానికల్-25, సివిల్-20(ఫోర్ ఇంజినీరింగ్ బ్యాచ్స్) మొత్తం 525 ఖాళీలు ఉన్నాయి.విద్యార్థులు తమ దరఖాస్తులను 08.08.2025 సాయంత్రం 05.00 గంటల వరకు సింగరేణి వెబ్ పోర్టల్ నందు లేదా నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే సింగరేణి నందు అప్రెంటిస్ట్ చేయుటకు ఆసక్తి కలిగిన విద్యార్థులు వెబ్ పోర్టల్ నందు తేదీ.11.08.2025 సాయంత్రం 03.00 గంటల వరకు దరఖాస్తు చేసుకుని దరఖాస్తులను ప్రింట్ తీసుకుని దగ్గరలో ఉన్న మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వయస్సు18 నుండి 28 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. (ఎస్సీ, ఎస్టీ %డ% బీసీ విద్యార్థులకు తేదీ.31.07.2025 వరకు 33 సంవత్సరాలు వరకు వయో పరిమితిని సడలించినట్లు పేర్కొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్‌లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి :



**జూలూరుపాడు, జూలై 30 :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారిన పడకుండా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ అన్నారు. బుధవారం ఆయన స్పందిస్తూ.. సంక్షేమ హాస్టల్స్‌లో శాశ్వత ఏఎన్ఎంను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. హాస్టల్స్ విద్యార్థులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జరాల బారిన పడకుండా దోమ తెరలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

**వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు.**
**సభల్లో పలు తీర్మాణాలు ఆమోదం.**
**ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి.**
**స్థానిక ఎన్నికల్లో బఖ్యంగా ముందుకు సాగుదాం**
**బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 30 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం: ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా, ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధం అని జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం శేషగిరి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈనెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నట్లు,జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిలకు ప్రధాన్యత కల్పించామని, మహాసభ వేధికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతీ ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలని, నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించు కోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని, పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అడ్వకేట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్వామినాథన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్యా, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టిసి డిపో, హార్టీకల్చర్ యూనివర్సిటి, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటిపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తిర్మాణాలతో పాటు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని చెప్పారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థగత నిర్మాణం మరింత బలంగా మారాలని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐఖ్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వ రరావు, ఎస్ది సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లి సాయిబాబు, ముప్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్ కే ఫహీమ్, అడ్డగర్ల తాతాజీతోపాటు కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీ ను పరిశీలించిన







**జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి**
**గ్రంథాలయంలో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి.**
**లైబ్రరీ వాలంటరీలను ఏర్పాటు చేసుకోవాలి**
**విభాగాల్లో సబ్జెక్టు వారీగా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి : జిల్లా కలెక్టర్**



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై30తెలంగాణ పత్రిక :** సిటీ సెంట్రల్ లైబ్రరీ లో వివిధ విభాగాలలో అన్ని రకాల విలువైన పుస్తకాలు, దినపత్రికలు రీడర్స్ కు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారుల ఆదేశించారు. బుధవారం చిక్కడపల్లిలోని సిటీ సెంటర్ లైబ్రరీని ఆమె సందర్శించారు. లైబ్రరీలోని అన్ని విభాగాలను పరిశీలించి వచ్చిన రీడర్స్ తో గ్రంథాలయంలో ఉన్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే రీడర్స్ సంఖ్య ఎక్కువగా ఉన్నందున లైబ్రరీ వాలంటరీలను ఏర్పాటు చేసుకొని పలు విభాగాల్లో అందుబాటులో ఉంచాలని అలాగే నియమించిన వారందరికీ ఐడి కార్డు కూడా అందజేయాలని ఆమె సూచించారు. పలు విభాగాల్లో సబ్జెక్టుల వారీగా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని వచ్చే రీడర్స్ కు సులువుగా ఉంటుందని ఆమె సూచించారు. గ్రంథాలయాలు విద్యతోపాటు వ్యక్తిగత వృద్ధి అలాగే సమాజాభివృద్ధికి ముఖ్యమైనవని అన్నారు. లైబ్రరీలోని చిల్డ్రన్స్ విభాగం, మహిళా విభాగం, జ్ఞాన జ్యోతి రీడింగ్ హాల్ ( అంధులు), పాఠ్యపుస్తకాల విభాగం, పాత దినపత్రికల విభాగం, సమావేశపు హాల్ లను ఆమె పరిశీలించారు.లైబ్రరీలో నిరంతరం విద్యుత్ తో పాటు త్రాగునీరు అలాగే వెలుతురు ఉండేలా చూడాలని సూచించారు.ఈ గ్రంథాలయంలో వచ్చే లీడర్స్ కోసం ఉన్నత విద్య, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ బుక్స్, యుపిఎస్ సి,టి జి పి ఎస్ సి, ఈసెట్, నీట్ తదితర కోర్సులకు సంబంధించి విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు. అదేవిదంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే విదంగా సంసిద్ధులై ఉండాలని ఆమె సూచించారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల రిపోజిటరీ మాత్రమే కాదని సమాజంలోని అజ్ఞాన అంధకారాన్ని తొలగించే సన్మార్గం చూపే వైట్ హౌస్ లని అన్నారు.గ్రంథాలయంలో రోజుకు 1500 పైగా లీడర్స్ వస్తున్నందున అన్ని సదుపాయాలు కల్పించాలని ముఖ్యంగా వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే వచ్చే రీడర్స్ కు మధ్యాహ్న సమయంలో భోజనం ఏర్పాట్ల గురించి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. %న%తదుపరి కార్యదర్శి తో గ్రంథాలయంలోని క్యాడర్ స్ట్రెంత్ , భవనం స్థితిగతులు, నిధుల మంజూరు, పరిపాలన శాంక్షన్ లు తదితర అంశాలపై ఆమె సమీక్షించి పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, గ్రంథాలయ కార్యదర్శి పద్మజ, తహసిల్దార్ రాణా ప్రతాప్ సింగ్, లైబ్రేరియన్ మహేందర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**- పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**



**డోర్నకల్ జులై 30(తెలంగాణ పత్రిక)**
మరిపెడ మండలంలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు గువ్వాడి లక్ష్మయ్య అభినందన ఆత్మీయ వీడ్కోలు సభ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి మాట్లాడుతు లక్ష్మయ్య మంచి సమయపాలన పాటించి నిబద్ధతతో,క్రమ శిక్షణతో పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందని అన్నారు.ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని అన్నారు.వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన లక్ష్మయ్య ను పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు లింగాల మహేష్ గౌడ్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గండి కరుణాకర్ పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరి, గణేష్,శ్రీధర్,సంపత్,వెంకట్ రెడ్డి,సంతోషి,సిఆర్పి దోమల సత్య శ్రీనివాస్,లక్ష్మయ్య బంధుమిత్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నాం

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక

# ఎరువుల అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్**




**భీమారం జులై 30 తెలంగాణ పత్రిక:** భీమారం మండలంలోని కాజీపల్లి మరియు భీమారం లోని పలు ఎరువుల దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్ మరియు బిల్ బుక్స్ తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి చె త్రుకాయక్ . ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డ్ షాపు ముందు ఉంచాలని,డీలర్లు ఎవరైనా ఎరువులను అధిక ధరలకు అమ్మిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలానికి సరిపడా యూరియా మరియు డి ఏ పి అందుబాటులో ఉన్నాయని కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుర్తు చేశారు.అలాగే డి ఏ పి కి బదులుగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా ఇతర కాంప్లెక్స్ ఎరువులైన 20:20:0:13 కానీ 28:28:0 ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, జూలై30 (తెలంగాణ పత్రిక):** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటిరామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఈయొక్క కళ్యాణం లో పీటలపై చెన్నూరు విజయ్ కుమార్ రాజ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో భీమారం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

**బిజెపి మండల అధ్యక్షుడు బోర్లగుంట శంకర్**




భీమారం మండల కేంద్రంలో మండల అధయక్షుడు బోర్లకుంట శెంకర్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశా ల నిర్వహించడం జరిగింది. ఇందులో మండల ప్రబారి కాసెట్టి నాగేశ్వర్ రావ్ పాల్గొని ప్రసంగిస్తు రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిషిన సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతితిదిగా జాడి తిరుపతి భీమారం మండల ఎన్నికల కన్వీనర్ మాడెం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజేష్ యాదవ్,ఉపాధ్యక్షులు సెగ్గెం మల్లేష్, కొమ్ము దుషాంత్, దుర్గం కత్తెరసాల కార్యదర్శి తాటి సమ్మగౌడ్, దుర్గం జేనార్ధన్,అవిడపు సురేష్, మంతెన సుధాకర్, మేడి విజయ కామెర జెనార్ధన్, కొమ్ము కుమార్ యాదవ్,వేల్పుల సతీష్ గారు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల మనుమరాలి వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు**




**కొత్తగూడెం ఆర్ సి జులై 30 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, మనమరాలు (కుమార్తెకు కుమార్తె) గాయత్రి, శ్రీహర్షల వివాహ నిశ్చితార్థ వేడుకల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి,దంపతులు పాల్గొని ఆశీర్వదించారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి లోని మధువన్ ఫంక్షన్ హాల్ లో విశ్వరూప థియేటర్ ప్రక్కన బుధవారం జరిగిన కార్యక్రమాల్లో,కొత్వాల, పాల్గొని,కంచర్ల,కు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మధువన్ నాగేశ్వరరావు, జెవిఎస్ చౌదరి, భోగా శ్రీనివాస్, కొత్వాల ఉమామహేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఎం.నరేందర్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి, జులై 29 (తెలంగాణ పత్రిక) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి (ప్రజా వ్యవహారాల) సలహాదారులు ఎం. నరేందర్ రెడ్డి ని హైద్రాబాద్ లోని వారి నివాసంలో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, యువ కాంగ్రెస్ నాయుకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్,రైల్వే ఆర్పిఎఫ్ సంయుక్త తనిఖీలు..

**రూ.20 లక్షల గంజాయి సీజ్..**
**పట్టుబడిన 32.800 కేజీల గంజాయి ప్యాకెట్లు..**





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై30తెలంగాణ పత్రిక :** సికింద్రబాద్ రైల్వే స్టేషన్‌లోని 10వ ప్లాట్ పామ్‌లో గంజాయి ప్యాకెట్ల లభ్యంఅయింది.ఒరిస్సా నుంచి భవనేశ్వర్ రైల్లో గంజాయి హైదరాబాద్‌కు దాగుమతి అవుతందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బీ టీమ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్‌కు సమాచారం అందింది.

ఈ సమాచారంతో ఎక్సైజ్ ఎన్‌ఫో ర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ రైల్వే పోలీస్ ఆర్పిఎఫ్ సహకారం తీసుకొని రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు.కాని గంజాయి ఎక్కడ కనిపించ లేదు.ఇలా ఒక్కొక్క ఫ్లాట్ ఫామ్ నుపరిశీలిస్తున్న క్రమంలో 10 ఫ్లాట్ ఫారం పై ఒక మూలకు అనుమానం మూడు బ్యాగులు కనిపించాయి. కాని ఆ బ్యాగుల వద్ద మనుషులు ఎవరుకనిపించ లేదు.ఆ బ్యాగులను తెరిచి చూడడంతో బ్రౌన్ కలర్ ప్యాకెట్లు కనిపించాయి.మూడుబ్యాగుల్లో 19 గంజాయి ప్యాకెట్లు లభించాయి.వాటిని తూకం వేయగా 32.800 కేజీల బ రువు ఉన్నట్లు తేలింది.పట్టుబడిన గంజాయి విలువ రూ. 20 లక్షలుగాఉంటుందాని అంచనా వేశారు.రైల్వే స్టేషన్ తనిఖీల్లో ఎక్సైజ్ ఎన్‌ఫో ర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్,ఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.సరసర్వత్,సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ కరుణ్‌మూర్తి, వి.రెడ్డి,వి.భూపాల్ ఉన్నారు. గంజాయిని పట్టుకున్న ఎన్‌ఫో ర్స్‌మెంట్ టీమ్‌ను ఎక్సైజ్ డ్కెరెక్టర్ షాన్ వాజ్ ఖాసీం, డిప్యూటి కమిషనర్ అనిల్ కుమార్‌రెడ్డి అభినందించారు..

“రెండు కేసుల్లో గంజాయి పట్టివేత..

నాంపల్లిలో 1.6 కేజీల గంజాయి పట్టివేత..

నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హీల్ ఫోర్ట్ అదర్శకాలనీలో ఎస్ టి ఎఫ్ఏ టీమ్ సిబ్బంది దాడి చేసిన 1.6 కేజీల గంజాయిని పట్టుకున్నారు.ఈ కేసులో అభిషేక్ సింగ్ (28)ను అరెస్టు చేశారు. ఈ కేసులో అధారసింగ్, సాహెల్‌లపై కూడ కేసు నమోదు చేసినట్లు ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి తెలిపారు. గంజాయిని పట్టుకున్న నిందితుడిని నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు..

ఘట్కేసర్ లో 1.1 కేజీల గంజాయి పట్టివేత..

ఘట్కేసర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్ టి ఎఫ్ సీ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి 1.1 కేజీల గంజాయిని పట్టుకున్నారు.ఈ కేసులో జగిత్యాలకుచెందిన కొత్తురి రేవంత్ (21), వరంగల్‌కు చెందిన నంబోయిన ప్రశాంత్ (21),మోతె సంతోష్ (21) అరెస్టు చేసి ఘట్కేసర్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు..

# శ్యాం మృతికి కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**కేసరి ఆంజనేయులు గౌడ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి**

**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** శ్యామ్ మృతికి కారణమైన వైద్య సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. కొమరం భీమ్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని పిహెచ్సి ఆరోగ్య కేంద్రంలో నిన్న రాత్రి గొల్లగూడెం కు చెందిన మొగిలి చిన్నాన్న కుమారుడు శ్యామ్ (నాలుగు సంవత్సరాలు) పాము కాటు వేయడంతో వైద్యం అందక మరణించాడు. బుధవారం హాస్పటల్ సందర్శించిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ మాట్లాడుతూ రాత్రి 11:30 కు హాస్పిటల్కు తీసుకువచ్చిన వైద్యం అందించకపోవడంతో , ఆంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో వారు హుటాహుటిన బైకుపై బెల్లంపల్లి హాస్పిటల్ కి చేరుకున్న కొద్ది నిమిషాలకే మృతి చెందడం జరిగింది. రెబ్బెన హాస్పిటల్లో సరైన వైద్య సిబ్బంది లేకపోవడం, మందులు అందుబాటులో లేకపోవడం , ఉన్న సిబ్బంది వారు మధ్యాహ్నానికే ఇంటికి వెళ్లడం జరుగుతుందని, వీరి పై అధికారుల పర్యవేక్షణ కరువైందని అన్నారు. రెబ్బెన మండలంలో సుమారుగా 80000 జనాభా ఉంటుందని రెబ్బెన నేషనల్ హైవేపై ఎప్పటికీ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి ఒకే ఒక్క డాక్టర్ నియమించడం ఆ డాక్టర్ కి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గా బాధ్యతలు అప్పగించడంతో రెబ్బెన మండల ప్రజలకు సరైన వైద్యం అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనిఅన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాలన్న సోయిలేదని దీనిపై ప్రభుత్వ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో ఈ ఆసుపత్రిలో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని, అసలే వర్షాకాలం ఇలాంటి సమయంలో వైద్య సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండి అందుబాటులో ఉండవలసి ఉండగా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా చిన్నారి బాలుడు మృతి చెందడానికి వైద్య సిబ్బంది కారణం. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించి రోగుల ప్రాణాలను కాపాడాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన



కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం .ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్ , లక్షింపూర్ మాజీ సర్పంచ్ కోలే శ్యామ్ రావు. ఎనగంటి శ్రీశైలం. చౌదరి సుభాష్. కాశవేణి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై యు ఎస్ పి సి పోరాటం

**కోదాడ : జూలై 31:** కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ మీటింగ్ సమావేశంలో విద్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) ఆగస్టు 5,న తలపెట్టిన జిల్లా కేంద్రాల వద్ద ధర్నా సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. యు ఎస్ పి సి కమిటీ కన్వీనర్ బడుగుల సైదులు కోకన్వీనర్ పాండురంగ చారి లు మాట్లాడుతూ. వివిధ జిల్లాలలో కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతున్నందున ఆగస్టు 1న నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని 5 వ తారీకున తారీఖున సిద్ధం చేసినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రం వద్ద విద్యా ఉపాధ్యాయుల




సమస్యల పరిష్కారం కోసం చేసే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అన్ని కేడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూలు తక్షణమే విడుదల చేసి అమలు చేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకుని జూలై 1, 2023 నుండి అమలు చేయాలని, జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దశలవారీగా నిర్వహించే పోరాట కార్యక్రమాలను ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, పాఠశాలల తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మడిపెల్లిలో చెరువు మరమ్మతుల ప్రారంభం

**పాలకుర్తి,తొర్రూరు (తెలంగాణ పత్రిక):** పాలకుర్తి నియోజకవర్గం మడిపెల్లి గ్రామంలో చెరువు గండ్లు పడటంతో సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్వయంగా పర్యవేక్షించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి స్వంత ఖర్చుతో చెరువు మరమ్మతు పనులను ప్రారంభించి ప్రశంసలు అందుకున్నారు.గ్రామంలోని ఉప్పరివాని కుంట చెరువుకు రెండు చోట్ల గండ్లు పడటంతో నీటి నిల్వ మొత్తం వృథా అయిపోయింది. దీనివల్ల పంటలు పొలాల్లో ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. రైతుల విన్నపంపై స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మడిపెల్లికి చేరుకుని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి చెరువు మరమ్మతు పనులకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల కష్టాలు చూడలేకపోతున్నాను. ప్రభుత్వ సహాయం ఆలస్యం అయితే,నా స్వంత ఖర్చుతో అయినా చెరువును మరమ్మతు చేయించడమే నా బాధ్యత. ఇది నా డ్యూటీ, నా బాధ్యతగా భావిస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్



ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, రైతులకు అండగా నిలబడే శక్తి అంటే యశస్విని రెడ్డి,రైతులకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ ఉనికిని మళ్లీ ప్రజల ముందుకు తీసుకురావడంలో ఆమె పాత్ర అపూర్వం, అని ప్రశంసించారు.



ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ

**-ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు**
**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం జూలై 30 (తెలంగాణ పత్రిక):**–అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం,మున్సిపాలిటీ,ఆదిబట్ల మున్సిపాలిటి పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నామని,మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని చెప్పారు.గత ప్రభుత్వం



10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం–అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని చెప్పారు.దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.నియోజకవర్గంలోని అర్హులైన పేదవారికి



ఆహార భద్రత కల్పించి,ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి,కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్,ఎమ్మార్వో సునీత,మునిసిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి,బాలకృష్ణ ఆయా గ్రామాల కార్యదర్శులు,వార్డు అధికారులు,ఇందిరమ్మ కమిటి సభ్యులు కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభం





**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై30(తెలంగాణ పత్రిక):**కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం నాడు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం శిక్షణలో భాగంగా అధికారులందరికీ ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తారని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ఈ ప్రాక్టీస్ కొనసాగుతుందని తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలగందల్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ ప్రాక్టీస్ జరుగుతోందని,ఈ ఫైరింగ్‌లో 0.9ఎంఎం పిస్టల్,ఏకే -47 రైఫిల్, ఇతర ఫైర్ ఆర్మ్స్‌తో ప్రాక్టీస్ చేశారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని అధికారులందరూ ఈ శిక్షణలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తారని ఆయన తెలిపారు.

# నూతన ఏ టీ సీ (ఐటిఐ) కాలేజీ కాలేజీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**అత్యధిక మిషనరీ తో ప్రత్యక్ష అనుభవం**



**భీమారం జులై 30 తెలంగాణ పత్రిక:**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రపంచ స్థాయి నైపుణ్యం తో ఉజ్వల భవిష్యత్తు నీ అందిచడం కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నీ ప్రారంభించడం జరిగింది.నస్పూర్ కేంద్రంగా నిర్మించిన సెంటర్ వారి ఆధ్వర్యం లో వాల్ స్టిక్కర్ నీ భీమారం మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్ ఆవిష్కరణ చేశారు. యువత వినియోగం చేసుకోవాలని కోరారు.భీమారం మండల కేంద్రానికి ఒక సెంటర్ నీ మంజూరు చేయాలని గౌరవ చెన్నూరు శాసనసభ్యులు, కార్మిక , పరిశ్రమల మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని ప్రత్యేకంగా కోరుతామన్నారు. అదేవిధంగా అత్యాధునిక మిషనరీ తో ప్రత్యక్ష అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే బోధించబడుతుంది అదేవిధంగా 100% ఉద్యోగ అవకాశాలు ప్లేస్మెంట్లలో సహాయం కూడా చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ సత్యానందం తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న వేము రమేష్ (పాన్ షాప్)



**కల్లూరు, జులై 29 (తెలంగాణ పత్రిక)** :కల్లూరు స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన వేము రమేష్ (పాన్ షాప్) సతీమణి ఎస్తేరు ఆనంద కుమారి స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక.... ఒక బలపం....ఒక పుస్తకం.... కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు అందించమని 100 నోట్ బుక్స్ ను బుధవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించడం జరిగింది. ఒక విద్యార్థికి ఒక పలక, బలపం, పుస్తకం చాలా అవసరం, అలాంటి అవసరమైన పుస్తకాలు కొనుక్కోడానికి ఇబ్బంది పడకూడదని, అంబేద్కర్ భావాలు కలిగిన వ్యక్తిగా ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ థెరిస్సా మాటలకు నిదర్శనంగా సహృదయంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఇలాంటి గొప్ప సహాయాన్ని అందించిన వేము రమేష్, ఎస్తేరు ఆనంద కుమారి దంపతులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్, ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి కోమటిరెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి, జులై 30 (తెలంగాణ పత్రిక):**హైదరాబాద్, మినిస్టర్స్ క్వాటర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వారితో చర్చించి, పలు విషయాలపై మాట్లాడారు.

# ఇచ్చోడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డా, నరేందర్ రాథోడ్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 30 :-** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం రోజున జిల్లా వైద్యాధికారి సందర్శించడం జరిగింది. పీహెచ్సి విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ను ఆస్పత్రిలోని రికార్డులను, ల్యాబోరెటరీ, ఫార్మసీ, ప్రస్తుతి వార్డులను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు అలాగే సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం జాగ్రత్త వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డా,కిరణ్ కుమార్ ఏంఒ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల విద్యాధికారి యాదగిరి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ

**వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి, అదే మండలంలో విద్యాధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ చేయడం అభినందనీయమని**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**









**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,30 (తెలంగాణ పత్రిక):**ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రజలకు అందించిన సేవలు శాశ్వతంగా గుర్తు ఉంటాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల విద్యాధికారి ఏ యాదగిరి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి దంపతులను శాలువాలతో సన్మానించి అభినందించారు. వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, అదే పాఠశాలలో ఉద్యోగం చేసి, అదే మండలానికి మండల విద్యాధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ చేయడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగరీత్యా ఏ యాదగిరి విద్యార్థులకు అందించిన సేవలను ఆమె అభినందించారు. ఎంతోమంది ఉపాధ్యాయులను తయారు చేసిన ఘనత ఏ యాదగిరి కి దక్కుతుందని భావితరాలకు ఉపాధ్యాయులు అందించిన యాదగిరి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ బోర్డు చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సాంబయ్య,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, శెట్టిపల్లి నర్సింలు, ప్రతాప్ రెడ్డి, సహకారం శ్రీనివాస్ గౌడ్, జగ్గా అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ లు పాల్వంచ శేఖర్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, శేఖర్ గౌడ్, జగ్గ శంకరయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**






**ఏటూరునాగారం(ములుగు) జులై30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**జిల్లా లోని వివిధ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని బండారుపల్లి కూడలి, గట్టమ్మ, జంగాలపల్లి కూడలీలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించి సంబంధిత అధికారులకు వివిధ సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి కూడలిలో "ఐ లవ్ యు ములుగు. అనే సుందరీకరణ ను , గట్టమ్మ వద్ద సమ్మక్క సారక్క జాతర మరియు రామప్ప ల ప్రాశస్త్యం తెలియజేయు సుందరీకరణ పనులను, నార్లపూర్ బయ్యక్కపేట కూడలినందు కుంకుమ భరణి అంశాన్ని అలాగే తాడ్వాయి కూడలినందు ఆదివాసీలు బాణం సంధిస్తున్నట్టు ఉండాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఈ ఈ పి ఆర్ అజయ్ కుమార్,

# సామాజిక న్యాయం కోసం ఆర్ పి ఐ పార్టీ పని చేస్తోంది

**- రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**





**కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, జూలై30(తెలంగాణ పత్రిక)** కరీంనగర్ పట్టణం స్థానిక ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదసుకు జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్ అధ్యక్షత వహించగారాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సామాజిక న్యాయం కోసం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాల హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు వారికి సరైన సౌకర్యాలు కరువాయాని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల హాస్టల్ పై విచారణ చేపట్టి సరైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడ చూసినా మహిళలపై దాడులు,హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నాయనిమహిళలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదల కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ప్రజల కోసం పార్టీ ప్రజలలో ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కారుకురి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు జగదంబుల లలిత, సిపియుఎస్ ఐ జిల్లా కార్యదర్శి నగునూరి ఎల్లయ్య,గందే కొమురయ్య ముదిరాజ్, పెద్దల్ల చంద్రకాత్ యాదవ్,మ్యాదరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన విద్యార్థి సంఘల నాయకులు

**పి.డి. ఎస్.యు. టి ఎస్ పి.**





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 30:** బాన్సువాడ నియోజకవర్గంలోని నసుర్లలాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వసతులను పరిశీలించిన విద్యార్థి సంఘం నాయకులు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్, తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ టిఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ..., విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ప్రతిరోజు అందించాలని వివరించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేటట్లుగా స్థానిక వైద్య సిబ్బంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేస్తూ పాఠశాల వెలుపల బయట ప్రిమిసెస్ లో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అక్కడ ఉన్నటువంటి వైద్య సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు. అలాగే గిరిజన పాఠశాలలో విద్య ప్రమాణాన్ని పెంచాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని విద్యార్థులకు చదువుతోపాటు మానసిక క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పి డి ఎస్ యు (ఎస్) నాయకులు సాయిబాబా, ప్రశాంత్, టిఎస్పి నాయకులు ఆదర్శ్ కుమార్ గురుకుల పాఠశాల యొక్క విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ మాధవరావు, వసతి గృహాధికారిని రాధా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొరకు పలు మంత్రులను, చైర్మన్ లను కలిసిన ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి, జులై 30 (తెలంగాణ పత్రిక):**సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో పలు మంత్రులను, చైర్మన్ లను కలిశారు. తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ అండ్ బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్, డిసబుల్ పర్సన్స్, సీనియర్ సిటీజన్, ట్రాన్స్ జండర్స్ శాఖ మంత్రి అదులూరి లక్ష్మణ్ కుమార్ ను, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎరవర్తి అనిల్ కుమార్ లను కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వారితో మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని పెనుబల్లి మండలం, కల్లూరు మండలం లో నూతన బిసి గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి తెలిపారు. అలాగే కల్లూరు లో నూతన బిసి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చెయ్యాలి అని, పెనుబల్లి, సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో నూతన టాయిలెట్స్, సత్తుపల్లి నియోజ కవర్గం లో ఆర్టీసీ బస్ స్టాండ్ ను ఆధునికరణ అభివృద్ధి కార్యక్రమాలు గురించి బిసి వెల్ఫేర్ , ట్రాన్స్ పోర్ట్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో ప్రత్యేకంగా వారితో చర్చించి, మాట్లాడి వారికీ వినతి పత్రం అందజేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక


# సొంత వ్యాపారంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

**స్వయం ఉపాధి ద్వారా ఎదుగుదల సాధించాలి - ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**
**నందిగామ మండలం మొదల్లగూడలో 'జై భవాని మాత రెస్టారెంట్' ప్రారంభం**




**షాద్ నగర్. జులై 30(తెలంగాణ పత్రిక):**నందిగామ మండలోని, మొదల్లగూడ గ్రామంలో ఆర్థికంగా ఎదగాలంటే ఉద్యోగానికే పరిమితం కాకుండా సొంత వ్యాపారాల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సూచించారు. వ్యక్తి తానే స్వయం శక్తిగా మారాలంటే వ్యాపార మార్గమే సరైన దారిగా ఆయన పేర్కొన్నారు.నందిగామ మండలంలోని మొదల్లగూడ గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ సునీత కృష్ణయ్య గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'జై భవాని మాత రెస్టారెంట్' ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభోత్సవ ఫీతా కట్ చేసి ప్రసంగించారు. "స్వయం ఉపాధి ఏర్పంచుకున్నవారే సమాజంలో నిలబడతారు. ఆదాయ మార్గాలను తమచేతుల్లోకి తీసుకోవాలి. అలాంటి మోటివేషన్ అందించేందుకు ఈ రెస్టారెంట్ ఓ ఆదర్శంగా నిలుస్తుంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విట్టల్, మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కట్న మాధవి రవీందర్, బీఆర్ఎస్ నాయకులు జెట్టా కుమార్, బండి రాజు, అజాజ్, దామోదర్ రెడ్డి, షఫీ, అబ్బాస్, శ్రీను, బండి మల్లేష్, కుమారి కృష్ణయ్య, మొయినోదిన్, రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాంచంద్రయ్య, ఆంజనేయులు గౌడ్, ప్రభు, శివా చారి, విక్రమ్ రెడ్డి, గుట్ట రాజు శ్రీనివాస్ రెడ్డి, చెరుకు శివా, సుధీర్, మురళి గౌడ్, అన్వారీ రాజు, శేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మధు, పిఎన్ గౌడ్, రాజు, మనోహర్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వ్యవసాయ ప్రాంతాల్లో కొత్త వ్యాపారాలు ఏర్పాటు కావడం అభినందనీయం. యువత ఈ మార్గాన్ని అనుసరించాలని సభలో పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.

# భీమారం మండల ఆదివాసి నాయకపోడు సంఘం మండల కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షునిగా రొడ్డ శ్రీనివాస్**

**భీమారం జులై 30 తెలంగాణ పత్రిక :** భీమారం మండల కేంద్రంలోని ఆదివాసి నాయక పోడు సంఘం కుల సంఘం ఎన్నికలు బుధవారం రోజున జిల్లా ఉపాధ్యక్షులు తగినేని రవి నేతృత్వంలో నిర్వహించారు. భీమారం మండల అధ్యక్షునిగా రొడ్డ శ్రీనివాస్ ఉపాధ్యక్షుడిగా బూనేని రాజన్న, జాయింట్ సెక్రెటరీగా భూనేని సుధాకర్, జనరల్ సెక్రెటరీగా పూజారి కృష్ణమూర్తి కోశాధికారిగా మంచాల కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులుగా మన బూతుల వెంకటేశ్వర్లు సలహాదారులుగా తోట శ్రీరాములు ను కుల సంఘం నాయకులు జిల్లా సంఘం నాయకుల మధ్యలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భీమారం మండల నూతన అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక రకాలుగా వెనుకబడినటువంటి మా ఆదివాసి నాయకపాడు కుల సంఘాన్ని



అన్ని విధాలుగా అభివృద్ధి చేయుటకు తనవంతుగా అహర్నిశలు కృషి చేస్తారని కుల సంఘం నాయకులకు కులానికి ఏ సమస్య



వచ్చినా నేను ముందుంటా అని ఆయన పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆదివాసి నాయకపోడు కుల సంఘం సభ్యులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఆరు లక్షల రేషన్ కార్డులు ఇచ్చింది

**ఒక వ్యక్తికి నెలకు ఆరు కిలోల బియ్యం ఇచ్చిందీ బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే**
**సీలింగ్ తొలగించిందీ గత ప్రభుత్వమే**
**అవగాహన లేకుండా మాట్లాడడం మంత్రికి తగదు**

**నంగునూరు, జులై 30(తెలంగాణ పత్రిక):**గత బీఆర్ఎస్ పాలనలో 6,47,479 రేషన్ కార్డులను మంజూరు చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అందించిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, సంగు పురేందర్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మిడి మిడి జ్ఞానంతో మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో వారు బుధవారం ఏర్పాటు



చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి కిలోల బియ్యం చొప్పున గరిష్ఠంగా ఒక కార్డుపై 20 కిలోల బియ్యం మాత్రమే ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోలకు పెంచడమే కాక గరిష్ఠ సీలింగ్ సైతం ఎత్తివేసిందని గుర్తు చేశారు. మల్లన్న సాగర్ వృథా అని ఇంఛార్జి మంత్రి మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. రెండు నెలల కిందట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు మల్లన్నసాగర్ ద్వారా తాగునీరు తీసుకెళ్తామని చెప్పారని, మల్లన్న సాగర్ వృధా అయినపుడు హైదరాబాదుకు తాగు నీరు ఎలా తీసుకువెళ్తారని ప్రశ్నించారు. గంధమల్ల రిజర్వాయర్ నీళ్లు తీసుకెళ్తామని చెప్పారని, గంధ మల్ల రిజర్వాయర్ కు కూడా మల్లన్నసాగర్ నుంచే తీసుకు వెళ్లాలనే విషయాన్ని మర్చిపోవడం దారుణం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి అబద్ధాలు మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. చెప్పినట్టుగానే ఇందిరమ్మ రాజ్యం తెచ్చారని, గతంలో రైతులు అనుభవించిన పాత రోజులు మళ్లీ తెచ్చారన్నారు. కేసీఆర్ తెచ్చిన రైతు బంధు పథకం దేశంలోని 24 రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. స్వయంగా ప్రధానమంత్రి మోడీ రైతుబంధును ఆదర్శంగా తీసుకొని కిసాన్ సమ్మాన్ నిధి తెచ్చారన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు, రంగు రాజుగౌడ్, బెదురు తిరుపతి, వేణు చారి, అజీజ్, అనగోని పరశురాములు, చింతల రాంరెడ్డి, రచ్చ సిద్ధూ, అల్లిబిల్లి నరసింగ రావు, చింతల కిష్టయ్య, గుడికందుల ఆనందం, పులగూర్ల కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని విమర్శించే అర్హత బీ ఆర్ ఎస్ నాయకులకు లేదు

**- కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల మాజీ అధ్యక్షుడు యండి. ఇమ్రాన్**

**నంగునూరు, జులై 30(తెలంగాణ పత్రిక):**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శలను ఖండించారు. మంగళవారం సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి అధికార కార్యక్రమంలో పాల్గొని ప్రజాప్రభుత్వంలో నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులు, షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా 18 నెలల కాంగ్రెసు ప్రజా ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తే బీఆర్ఎస్ ఓర్చుకోవడం లేదని అన్నారు. తొమ్మిది సంవత్సరాల



బీ ఆర్ ఎస్ పాలనలో చెయ్యలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించడంతో జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర విభజన తరువాత బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు అన్నిరకాల న్యాయం జరుగుతుందని నమ్మబలికి అధికారంలోకి రాగానే ఎందరికి న్యాయం చేశారని నిలదీశారు. ఎంతమందికి డబల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులు పండించిన సన్న వడ్లుకు రూ.500ల బోనస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్, ఉద్యోగాల భర్తీ, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10లక్షల వరకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలతో ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న కాంగ్రెస్ పార్టీని చూసి జీర్ణించుకోలేక బీ ఆర్ ఎస్ చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

# కొత్తగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుని ఎన్నిక

**జిల్లాలో స్టాఫ్ రిపోర్టర్ల సమావేశంలో ఎన్నిక**
**జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రత్నకుమార్**
**జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న స్టాఫ్ రిపోర్టర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 30 (తెలంగాణ పత్రిక):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రత్న కుమార్ ఎన్నిక. చుంచుపల్లి మండలం సిపిఐ కార్యాలయంలో బుధవారం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం అనంతరం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అక్కారపు రత్న కుమార్ ను జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేషను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఏర్పాటు చేయబడిన కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ జిల్లా స్టాపర్లు పాల్గొనడం జరిగింది.

పత్రికేయ రంగం అనేది ఈ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉందని సమాజంలో జరిగే అన్యాయాలు పై అనునిత్యం కలం గలమై తన గొంతు ఎత్తుతుందని ఎంతటి అన్యాయల పైన పోరాడే హక్కు నైతిక విలువలు గౌరవం ప్రాధాన్యత పాత్రికేయాయులకే ఉందని ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రత్నకుమార్ అన్నారు బుధవారం రోజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ ఆఫీస్ లో జరిగిన జిల్లాస్థాయి స్టాఫ్ రిపోర్టుల సమావేశంలో పాత్రికేయ మిత్రులు పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు ఈ సమావేశంలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని పాత్రికేయులు ఎదురవుతున్న ఇబ్బందులపై ఎలా స్పందించాలో నైతిక విలువలు కూడిన ఈ సమాజంలో పాత్రికేయుల విలువలు ప్రాధాన్యతలపై చర్చించి పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అక్కరపు రత్నకుమారుని జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలలో జిల్లా స్థాయి రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ జక్కుల పాల్గొన ఈలప్రోలు వీర రాఘవులు కురం సురేష్ సతీష్ వాసు శ్రీమన్నారాయణ ప్రవీణ్ పోలయ్య నవీన్ కనకరావు శ్రీనివాస్ కౌశిక్ సందీప్ సత్యనారాయణ తదితర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు..

## అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన...




**తల్లాడ తెలంగాణపత్రిక జూలై30:** మండలంలోని నూతనకల్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించిన వైరా అగ్నిమాపక సిబ్బంది.ఇంటి నందు గ్యాస్ లీక్ అయినప్పుడు విద్యుత్ నందు జరిగే షార్ట్ సర్క్యూట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ముఖ్యంగా గ్యాస్ లీక్ అయి మంటలు ఏర్పడినప్పుడు కాళీ బకెట్ పూర్తిగా దానిపై బోర్లించి మంటలు తగ్గేంత వరకు ఉంచాలని తరువాత రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని సిలిండర్ నాజిల్ నుంచి గ్యాస్ లీక్ అయినప్పుడు మంటలు మండుతున్నప్పుడు మందపాటి తడి దుప్పటిని నీటిలో ముంచి మంటలకు గాలి తగలకుండా పూర్తిగా కప్పి ఆర్పాలని విద్యార్థులకు ప్రయోగ పూర్వకంగా అవగాహన కల్పించారు అగ్నిమాపక యంత్రాలనుఎలా ఉపయోగించాలి అనేదానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులతో ఫైర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు 101 నంబర్ కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు ఇందులో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు

## సంతాపూర్ పాఠశాలలో భద్రత బలోపేతం

**యువ నాయకుడు సాజిద్ స్వయంగా సీసీ కెమెరాలు ఏర్పాటు**
**పిల్లల భద్రతపై నమ్మకాన్ని పెంచే ఉదాత్త నడత**



**షాద్ నగర్. జులై 30(తెలంగాణ పత్రిక ):**కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రాములో గ్రామీణ పాఠశాలల భద్రతాపరమైన మౌలిక వసతుల పట్ల స్పందించిన బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ ఉదాత్తమైన మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. కేశంపేట్ మండలంలోని సంతాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో భద్రతను బలోపేతం చేసేందుకు తన ఖర్చుతో సీసీ కెమెరా లు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పోలీస్ అధికారి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ వరలక్ష్మి,ప్రభాకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పాఠశాల ఉపాధ్యా యులు అరుణ్, సుష్మ, శ్వేత, అంగన్వాడీ టీచర్ శివలీల, గ్రామస్తులు రమేష్, బాలరాజు, మొకిత్ తదితరులు పాల్గొన్నారు."పాఠశాల భద్రతా చర్యలు బలోపేతం కావడం వల్ల పిల్లల తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతుంది,"అని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.గ్రామ అభి వృద్ధిలో యువత కూడా భాగస్వామ్యం కావడం అభినందనీయం అని గ్రామస్థులు పేర్కొన్నారు. సాజిద్ చేసిన ఈ పని యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పాల్గొన్న అతిథులు అభినందించారు.

## మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న చైర్మన్, డైరెక్టర్లు



**గజ్వేల్, జులై 29,(తెలంగాణ పత్రిక):**గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగిందనీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్ట పర్శరాములు, డిఎంఓ నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరి శ్రీనివాస్, కొమ్ము మల్లికార్జున, చుక్క యాదయ్య, పెరుగు తిరుపతి, ఎండి ఆరిఫ్, వడ్లకొండ రాజు, నాగపూరి సుజాత, రెడ్డమైన రవీందర్, అంబటి రాజు, శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మురళీకృష్ణ హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు బ్రెడ్స్ అందజేత




**తెలంగాణ పత్రిక జులై 30 ఖమ్మం స్టాపర్/వైరా:** వైరాలోని మురళీకృష్ణ హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పీఎంజేఎఫ్ ఐఎఫ్ ఐడి లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోఆర్డినేటర్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా 25 మంది పేషెంట్లకు బుధవారం పండ్లు బ్రెడ్స్ అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వివరిస్తూ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల పిలుపుమేరకు వైరా క్లబ్బ అధ్యక్షులు వై బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు అదే విధంగా జిల్లాలో ఉన్న మాజీ గవర్నర్లందరికీ పుట్టిన రోజు వేడుకలను 320 ఈ పిలుపుమేరకు ఆయా క్లబ్బుల అధ్యక్షులు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు క్లబ్బు కోశాధికారి గద్దె నీరజ ఘాట్ సభ్యులు కొల్లా రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి కట్ల సురేష్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

## బాధిత కుటుంబానికి హరీశ్ రావు ఆర్థిక సాయం



**నంగునూరు, జులై 30(తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల పేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆకుబత్తిని శ్రీనివాస్ మూడు రోజుల క్రితం మరణించారు. ఆయన అంత్యక్రియలను పద్మశాలి సంఘం సభ్యులు ముందుండి అంత్యక్రియలు నిర్వహించారు. ఇట్టి విషయం రాజగోపాల పేట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమాల్ షరీఫ్, రంగు రాజు గౌడ్ ద్వారా ఆకుబత్తిని శ్రీనివాస్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు రూ.10వేల తక్షణ సహాయం అందించారు. ఈ మేరకు డబ్బులను బుధవారం కమల్ షరీఫ్, రంగు రాజు గౌడ్ తో పంపించారు. ఈ డబ్బులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుబత్తిని జనార్దన్, ఆకుబత్తిని వెంకటేశం, చేర్యాల రాంబాబు, విజయ్, రవి, ధార్న గణేష్ సమక్షంలో ఈరోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఆదుకున్న హరీశ్ రావుకు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# స్థానిక సంస్థల ఎన్నికల దిశా నిర్దేశం చేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్



**సారంగాపూర్ మండలం జూలై 30 (తెలంగాణ పత్రిక):** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపెల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశ నిర్దేశం జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ చేశారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ తెలంగాణ లో కేసీఆర్ పేరు చెపితేనే ఓట్లు వేసే పరిస్థితి ఉంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరినీ మోసం చేసిందని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వనికి ప్రజలు బుద్ధి చెపుతారనీ, ప్రభుత్వ వైఫల్యాలు ప్రతి గడపకు తీసుకువెళ్లి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు. పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలు రాజు ,మాజీ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు ,మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న రాజ్యాంగ సవాళ్లు అంశంపై ఢిల్లీలో చర్చ

**సిరిసిల్ల టౌన్ జూలై 30(తెలంగాణ పత్రిక):** రాజ్యాంగ సవాళ్లు అనే అంశంపై ఆగస్టు 2న ఢిల్లీలో విజ్ఞాన్ భవన్లో జరిగే చర్చ కార్యక్రమం కు సంబంధించి సిరిసిల్లలో పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. రాష్ట్ర చైర్మన్ పోన్నం అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇరుకుల అశ్విన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లీగల్ సెల్ నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఇందులో రాష్ట్ర కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్, స్పోక్స్ పర్సన్ వంగల కర్ణ,బి.రాజేష్,జెట్టి శేఖర్,అన్సారి, జ్యోతి, సుహాసిని న్యాయవాదులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ మాటలు అవివేకమైనవి.!

**- జిల్లా ఇంఛార్జీ మంత్రి జిల్లా అభివృద్ధి పై అక్కసు వెల్లిబుచ్చడం తన అవివేకానికి నిదర్శనం.**

**- మంత్రి వివేక్ జిల్లా ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదు.!**

**- బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, నేతలు.**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 30 (తెలంగాణ పత్రిక):** జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా అవసరాలపై కనీస అవగాహన లేకుండా అవివేకంగా మాట్లాడటం చాలా భాధాకరమని... అలాంటి వ్యక్తి జిల్లాకు రావడం జిల్లా ప్రజల దురదృష్టంగా భావిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు భూపేష్, మోహన్ లాల్, కాముని శ్రీనివాస్ లతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు సార్లు సిద్దిపేటకు వచ్చిన మంత్రి వివేక్ ఒకసారి 1000 పడకల ఆసుపత్రి అవసరమా అని, రెండవ సారి వచ్చినపుడు మల్లన్నసాగర్ వృథా అని మాట్లాడటం చూస్తుంటే జిల్లా అభివృద్ధి చేయడానికి వస్తున్నాడా..? అభివృద్ధి నిరోధకుడిగా వస్తున్నాడా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రిగా వస్తే అవసరాలు తీరుతాయని జిల్లా ప్రజలు ఆశపడ్డారన్నారు... కానీ ఆయన మాటలు చూస్తుంటే జిల్లా ప్రజలపై కక్ష సాధింపు ధోరణిలో వస్తున్నట్లు అర్థమౌతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అసత్యాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని, ఇంకా అదే పంథాను కొనసాగిస్తూ ప్రజలను మళ్లీ మోసం చేస్తుందన్నారు. మల్లన్నసాగర్ అవసరం లేకుంటే సీఎం రేవంత్రెడ్డి గంధమల్ల రిజర్వాయర్ కు నీళ్లు ఎట్లా తీసుకుపోతానని చెప్పాడని, అదే విధంగా హైదరాబాద్ కు త్రాగునీరు ఎలా తీసుకెళ్తానని చెప్పారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేటతో పాటు మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాలకు త్రాగునీరు అందిస్తున్న గొప్ప ప్రాజెక్ట్ మల్లన్నసాగర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ది కోసమే తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన లేదని మంత్రి వివేక్ మాటలతో తేటతెల్లమైందన్నారు. గతంలో సిద్దిపేట ప్రజలు తన తండ్రి వెంకటస్వామిని ఎంపీగా గెలిపించారని, కనీసం తండ్రి బాటలో నడిచి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోవడానికైనా పని చేయాల్సింది పోయి అసత్యాలు మాట్లాడటం తగదన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కృషితో జిల్లా ఏర్పడి అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణకు గుండెకాయలా ఉండే సిద్ధిపేటలో 1000 పడకల ఆసుపత్రి కడితే కాంగ్రెస్ వాళ్ల కండ్లు మండుతున్నాయన్నారు. సిద్దిపేట 1000 పడకల ఆసుపత్రి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి వైద్యం పొందేందుకు ఎంతో అనువుగా ఉందన్నారు. ఆ ఆసుపత్రికి అవసరమయ్యే మరో 40 కోట్లు తెస్తే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని, ఆ నిధులు తెచ్చే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ వాళ్లకు లేదన్నారు. ప్రతి రోజు గ్రామ స్థాయిలో ఉండే ఆశా కార్యకర్తతో కూడా టెలీ కాన్ఫరెన్స్ లో మాట్లాడి వైద్య సదుపాయాలు అందించిన చరిత్ర వైద్యశాఖ మంత్రిగా హరీశ్ రావుదేనని అన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్ట లేదని మంత్రి వివేక్ అబద్దాలు మాట్లాడారని, జిల్లాలో మొత్తం 11,678 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి, ఒక్క రుపాయి లేకుండా ఉచితంగా పేదలకు అందించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. ఎరువుల కోసం రైతులు అడిగితే.. ఎరువుల కొరతే లేదని మంత్రి సమాధానం చెప్పారని, ఒకసారి దుకాణాల ముందు చెప్పుల లైన్లు చూడాలని గుర్తుచేశారు. గత పదేండ్లలో ఎనాడూ ఎరువుల కొరత, విత్తనాల కొరత లేదన్నారు. ఇలాగే ఇంఛార్జ్ మంత్రి వివేక్ మాట్లాడితే జిల్లా ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు కోల రమేష్, కనకరాజు, ఎడ్ల సోమిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, మెడికాయల వెంకటేశం, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెండు రాజమల్లుకు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 30 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు ఘనంగా సన్మానించారు. మెండు రాజమల్లు ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు తో వారి అనుభవాలు పంచుకున్నారు. రాజమల్లు 1998 మార్చిలో న్యాయవాదిగా బార్ కౌన్సిల్లో నమోదయి న్యాయవాదిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన తర్వాత కొత్తగూడెంలో సీనియర్ న్యాయవాది దివంగత సానికొమ్ము కాశిరెడ్డి వద్ద జూనియర్ గా చేరి పలు కేసులలో తన ప్రతిభను చాటుకున్నారు. సానికొమ్ము కాశి రెడ్డి కేటీపీఎస్ స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ గా ఉండగా కే టీ పీ ఎస్ కు సంబంధించిన పలు కీలక కేసులు వాదించారు. ప్రియాంక అలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో ప్రియాంక అలా మరియు అప్పటి ఎస్. పి. డాక్టర్ వినీత్ మరియు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ల చేతుల



మీదుగా ప్రభుత్వ అవార్డు అందుకున్నారు. ఇప్పుడున్న సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు మరియు అప్పటి కలెక్టర్ ప్రియాంక అల చేతులమీదుగా ప్రభుత్వ అవార్డు ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాజీ టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విప్ రేగ కాంతారావు జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.రోహిత్ రాజు ల చేతుల మీదుగా ప్రభుత్వ అవార్డు అందుకున్నారు. 7. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరే పల్లి నందా నుండి న్యాయశ్రీ అవార్డును అందుకున్నారు. 8. ఇటీవల కొత్తగూడెంలో స్పెషల్ జుడీసీఎల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పదవిని అలంకరించారు. అంచలంచెలుగా ఎదిగిన మెండు రాజమల్లు న్యాయవాద వృత్తికే తలమానికం. ఆయనకు మనమంతా శుభాకాంక్షలు తెలియజేస అందించాలని, యువ న్యాయవాదులు మెండు రాజమల్లు ను ఆదర్శంగా తీసుకొని న్యాయవాద వృత్తికి వన్నె తేవాలనివారు అన్నారు ఈ కార్యక్రములో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ అధ్యక్షులు రత్నకుమార్, ముత్యాల రాజేష్ కత్తి బాలకృష్ణ జక్కుల ఫాల్గుణ ఇలప్రోలు వీర రాఘవులు కురం సురేష్ సతీష్ వాసు శ్రీమన్నారాయణ, ప్రవీణ్, పోలయ్య, నవీన్, కనకారావు, శ్రీనివాస్, కౌశిక్, సందీప్, సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు

**17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి ,అంతర్గం మండలం లోని 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ**

**ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి పర్యటనకు అవకాశం**

**రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 30 ( తెలంగాణ పత్రిక ) :** అంతర్గాం మండలం ముర్మురు లో ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో క్రీడా ప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తాలో మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో





ఎస్సారెస్పీ కాల్వలు 17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి ,అంతర్గం మండలం లో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈ ఈ ఎల్లంపల్లి స్వామి, తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసిరెడ్డి మురళిని ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్

**జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వాసిరెడ్డి మురళి**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 30 (తెలంగాణ పత్రిక):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా నియమితులైన వాసిరెడ్డి మురళి కి ఘనమైన సన్మానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సిపిఐ పార్టీకి మా కుటుంబానికి అనుబంధం ఉంది సిపిఐ పార్టీ కి సేవలందిస్తున్న దానిని గుర్తించి సిపిఐ పార్టీ అశ్వరావుపేటలో జరిగిన జిల్లా మూడో మహాసభలో ఏకగ్రీవంగా చుంచుపల్లి మండల



కార్యదర్శిగా సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు కృతజ్ఞతలు తెలియజేసిన చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్న కుమార్ మాట్లాడుతూ వాసిరెడ్డి మురళిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అందరిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మనసున్న మనిషి అని అటువంటి వ్యక్తికి మరల రాబోవు రోజుల్లో సిపిఐ పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ ముత్యాల రాజేష్ కత్తి బాలకృష్ణ జక్కుల పాల్గొన ఈలప్రోలు వీరరాఘవులు కూరం సురేష్ సతీష్ వాసు శ్రీమన్నారాయణ ప్రవీణ్ పోలయ్య నవీన్ కనకరావు శ్రీనివాస్ కౌశిక్ సందీప్ సత్యనారాయణ తదితర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

# కేజీబీవి అభివృద్ధి పనులను పటిష్టంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అంతర్గాం మండలం ఎల్లంపల్లి కేజీబీవీ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి , జూలై 30 ( తెలంగాణ పత్రిక ) :** కేజీబీవి అభివృద్ధి పనులను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ లోని డార్మెంటరీ, బాలికల టాయిలెట్స్, కిచెన్ రూమ్ తరగతి గదులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో డ్రైనేజీ లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. కేజీబీవీ కు రెండు వైపులా హై



మాస్ లైట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పి.ఆర్. డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, కేజీబీవీ ఎస్. ఓ. కల్పన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జులై 30 తెలంగాణ పత్రిక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు



కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవ గాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీ స్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పుల తెలంగాణను అభివృద్ధి తెలంగాణగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**-పేదోడి ఆత్మగౌరానికి ప్రత్యేక ఆహార భద్రత కార్డు.**
**-రాష్ట్రంలో ఎనిమిది లక్షల మందికి కార్డుల పంపిణీ**
**-ఆగస్టు 5 లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలి**
**.ప్రభుత్వ విప్ బీర్ల :**
**పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి.**
**ఆర్థికంగా వెసులుబాటు కాని లబ్దిదారులు మహిళా సంఘాల ద్వారా లబ్ధి పొందవచ్చు**
**.జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**





**గుండాల తెలంగాణ పత్రిక:**ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు అధైర్య పడవద్దు అని అప్పుల తెలంగాణను అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడ మే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆహార భద్రత కార్డు అంటే పేదోడి ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మందికి నూతన రేషన్ కార్డు లు, ఆలేరు నియోజకవర్గం లో 7500 కార్డులు పంపిణీ చేశామని సుమారు 16, 8 యూనిట్లు మంజూరు అయ్యాయని గుండాల మండలంలో 522 మంజూరయ్యాయని యుద్ధ ప్రతిపాదికన ఆగస్టు 5 లోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం ఐదవ స్థానంలో ఉందని ఐదేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలు ఉండకుండా చూడడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసిందని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. అనంతరం కలెక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే మహిళా సంఘాల ఆర్థిక సాయం ద్వారా నిర్మాణం చేసుకోవచ్చని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షురాలు, మోత్కూర్ తహశీల్దార్ జ్యోతి, తహశీల్దార్ ఎస్ హరికృష్ణ, జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనేమంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని రోజా రాణి , ఎంపీడీవో దేవేందర్ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి,మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి రావుల హరిత దేవి, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ఎండి షర్ఫుద్దీన్ నాయకులు ఇమ్మడి దశరథ, జోగు రమేష్, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి

**ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి**
**ప్రతి గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం అందేలా చర్యలు**
**పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి**
**సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,ప్రతినిధి జూలై 30 ( తెలంగాణ పత్రిక ) :**జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ), మామ్ (ఎత్తు తక్కువ) పిల్లలను గుర్తించాలన్నారు.ప్రతి నెల ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే, సుల్తానాబాద్ , గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని,లోపాలను గుర్తించి పూర్తి స్థాయి లో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగాఅంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలన్నారు.గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఒ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్‌లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి,భీమారం మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**నేను పట్నంలో ఉండి రాజకీయాలు చేసేవాడిని కాదు నిత్యం ప్రజల్లో ఉండే వాడిని**




**భీమారం,మేడిపల్లి (తెలంగాణ పత్రిక) జూలై 30:** నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డుల జారీ కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో మేడిపల్లి మండల కేంద్రంలో పిఎన్ఆర్ గార్డెన్స్ లో, భీమారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ మని కరెంట్ కనెక్షన్ , ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుం దని, ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు..రేషన్ కార్డు పేద ప్రజల జీవితంలో చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఒక పేద కుటుంబానికి రేషన్ కార్డు, ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని అన్నారు..పేద ప్రజలకు కూడా అటువంటి సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని,దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు..నాలుగు నెలల క్రితమే చందుర్తి మోత్కురావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు నాలుగు నెలల క్రితమే చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగిందని ప్రభుత్వ విప్ తెలిపారు.. కానీ కొందరు కావాలని రోడ్డు నిర్మాణానికి అనుమతులు చేయలేమని అంటున్నారని, వాస్తవం తెలుస్కోని మాట్లాడాలని అన్నారు... గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ బిజెపి వారు కనీసం అటవీ శాఖ అనుమతులు తెకుండ ఎం చేశారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి సంవత్సరంలోనే అటవీ శాఖ అనుమతలు తెచ్చాం అన్నారు.. మేడిపల్లి మండలానికి జూనియర్ కళాశాల తీసుకు రావడం జరిగిందని గత పది సంవత్సరాల్లో మీరు అది కూడ ఎర్పాటు చేయలేక పోయారని అన్నారు.ఇప్పటికే 7 కొట్ల 50 నిధులు కేటాయించడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయనీ పేర్కొన్నారు..మేం ప్రతిదానికీ సమాధానం తప్పకుండా చెప్తాం అన్నారు.. మేమూ పట్నంలో ఉండి రాజకీయాలు చేయడం లేదని నిత్యం ప్రజల్లో ఉంటున్నాం అన్నారు.. సర్పంచ్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో తమ ఉనికిని కాపాడుకోవడం కోసం చేస్తున్నా వాటిని తిప్పి కొట్టాలని అన్నారు.. కేవలం మేమూ ఎన్నికల్లప్పుడే రాజకీయం చేస్తానని ప్రతీ సారి రాజకీయం కాదన్నారు.. మీకు చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తేవాలని అభివృద్ధిలో సహకరించాలని పేర్కొన్నారు..ఏదో పట్నంలో ఉండి నాలుగు పోస్టులు పెడితే ప్రజల్లో ఉంటున్నాం అనుకోవడం వారి భ్రమ అన్నారు.. వెనుకబడిన వేములవాడైన అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని తెలిపారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని మొన్నటి రోజునే 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణం చేసుకున్నాం అన్నారు.. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.

500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు..ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత అనాడు ఎన్నికలలో ఇచ్చినాహామీలను ఒక్కకోటిగా అమలు చేస్తు ముందుకు పోతున్నాం అన్నారు..కేసీఆర్ గత పది సంవత్సరాలలో రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చడన్నారు. గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నాం జగిత్యాల జిల్లా పరిదిలో 1 లక్షా 70 వేల పై చిలుకు వరకు నూతన రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు..గత పది సంవత్సరాలలో వివాహం జరిగిన వారి పేర్లు రేషన్ కార్డులలో ఎక్కలేదని,ప్రజా ప్రభుత్వంలో ఇప్పుడూ ఎక్కడం జరిగిందన్నారు రేషన్ కార్డు వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని అన్నారు.. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డు ఇచ్చి ఉంటే ప్రజలకు ఇంకా ప్రభుత్వ పథకాలను ఇంకా అందేవన్నారు.. ఒక కుటుంబంలో రెండు లక్షల పై చిలుకు ఉన్న రుణమాఫీ కేవలం రేషన్ కార్డు లేకపోవడంతో కోంత మందికి రుణమాఫీ కాలేదన్నారు.. మీ అసమర్థ ప్రభుత్వం అనాడు రేషన్ కార్డులు ఇచ్చి ఉంటే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండేదని అన్నారు..

# వేములవాడలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా చూసేందుకు భారీ క్యూ కట్టిన ఫ్యాన్స్

**సనాతన ధర్మాన్ని కాపాడటంలో వేములవాడ పట్టణ బిజెపి పార్టీ మరో ముందడుగు**
**హరిహర వీరమల్లును ఉచితంగా ప్రదర్శించిన బిజెపి నేతలు**






**వేములవాడ, జూలై,30, తెలంగాణ పత్రిక.** :ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవల నటించిన హరిహర వీరమల్లు సినిమాను చూసేందుకు బుధవారం వేములవాడ శివరామకృష్ణ టాకీస్ కు భారీ స్థాయిలో ఫ్యాన్స్ క్యూ కట్టారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో భాగంగా వేములవాడ పట్టణ బిజెపి పార్టీ యువ నేత బచ్చు వంశీకృష్ణ ఆర్థిక సహకారంతో.పట్టణ బిజెపి శ్రేణులు బుధవారం సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరై కేక్ కట్ చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, కట్కమ్ శ్రీనివాస్, గోపు బాలరాజు, బండ మల్లేశం యాదవ్, రేగుల మల్లిఖార్జున్, బిళ్ళ కృష్ణహరి, మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు మారం ప్రవీణ్ కుమార్, అరుణ్ తేజ చారి, మెగా ఫ్యాన్స్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**
**-టియుసిఐ రాష్ట్ర నాయకులు రమేష్**






**కామారెడ్డి జిల్లా, జులై 30 (తెలంగాణ పత్రిక):**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని 12 గంటలుపని వ్యతిరేకించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, జూలై 30న కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా (టి యుసిఐ) నిజాంబాద్ రూరల్ కామారెడ్డి సముక్త జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ , మాట్లాడుతూదశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులుశ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈఎస్ఐపిఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాద బీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కార్మికులం దరూ సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి అనీష్, జిల్లా నాయకులు, రాజు, గోపాల్ మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం

**జిల్లా సైబర్ సెల్ (డి ఫోర్ సి)వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**వేములవాడ రూరల్, జూలై,30, తెలంగాణ పత్రిక.**రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ వారి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాల లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు పలు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ముఖ్యం గా ఓ టీ పి ఫ్రాడ్, ఏ పి కే ఫైల్ ఫ్రాడ్ అదేవిదంగా సైబర్ దాడుల నుండి తల్లిదండ్రులు తమను తాము ఎలా రక్షించుకోవాలి,సైబర్ మోసగాళ్ల నుండి విద్యార్థులు ఎలా సురక్షితంగా ఉండగలరు,సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సరిగ్గా నిర్వహించడం మరియు సురక్షితంగా ఉపయోగించడం, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలపై సైబర్ నేరాల ప్రభావం,షాపింగ్ అప్లికేషన్‌లను ఉపయోగిస్తున్నప్పుడు ప్రమాదాలు మరియు జాగ్రత్తలు, ఏపీకే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయడం మరియు ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు,సైబర్ మోసానికి గురి అయితె డయల్ 1930 కి వెంటనే నేరం గురించి తెలియజేసి ఫిర్యాదు నమోదు చేయటం వంటి విషయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైబర్ సెల్ నుండి రాజు, శ్రీకాంత్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ రాజశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కవిత హాస్పిటల్ లో అరుదైన శాస్త్ర చికిత్స

**-మహిళ పొట్టలో నుండి 10 కేజీల భారీ కణితి తొలగింపు**



**తెలంగాణ పత్రికబీజులై 30 ఖమ్మం స్టాపర్ /వైరా:**:ఖమ్మం జిల్లా వైరా పట్టణ కేంద్రంలో కవిత హాస్పిటల్ నందు అరుదైన శాస్త్ర చికిత్స జరిగింది గురువారం ఓ మహిళ కడుపులో నుండి 10 కేజీల అతి పెద్ద కణీతి ఆపరేషన్ ద్వారా తొలగించారు. డాక్టర్ కవిత తెలిపారు వివరాల్లోకి వెళితే వైరా మున్సిపాలిటీ దిద్దుపూడి గ్రామానికి చెందిన కొత్తపల్లి మరియమ్మ గత కొన్ని రోజులుగా కడుపులో నొప్పితో ఉబ్బరం బాధపడుతూ వైరాలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కవిత హాస్పిటల్ కి వచ్చి ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె కడపలో అతిపెద్ద కనితి ఉందని డాక్టర్ కవిత. మహిళ కడుపులో కణితి ఉందని గుర్తించారు. అనంతరం అరుదైన శాస్త్ర చికిత్స చేసి మహిళ కడుపు నుండి 10 కేజీల కణీతి ని తొలగించారు. ఇలాంటి అరుదైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ కవిత కు ఆ కుటుంబం ప్రత్యేకం అభినందించారు

RNI No. APTEL/2008/23088
Epaper.Telanganapatrika.in

## జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతుల ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా, జూలై 30 (తెలంగాణ పత్రిక):జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో గోడ ప్రతుల ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు శివరాములు, నాగరాజు లు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని బీసీ ఉద్యమ శక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని,ఈ సభకు దేశంలోని అఖిల పక్ష రాజకీయ పార్టీల నేతలను,ఓబీసీ జాతీయ నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో జాతీయ స్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,నీల నాగరాజు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్రబోయిన రాజేందర్ దోమకొండ మండల అధ్యక్షులు,పున్న లక్ష్మణ్,సిద్ధరాములు,యాదగిరి,కొత్తపల్లి మల్లన్న,గోవర్ధన్,అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న లేడీ కండక్టర్



కామారెడ్డి ,జులై 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన లేడీ కండక్టర్ సువర్ణ తన నిజాయితీని చాటుకున్నారు. బస్సులో మరిచిపోయిన బ్యాగును తిరిగి ప్రయాణికురాలకు అప్పగించారు .ఇట్టి ఘటన బుధవారం చోటుచేసుకుంది. కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జేబీఎస్ వరకు వెళ్ళింది .అందులో ఎక్కిన ఒక ప్రయాణికురాలు తన బ్యాగును బస్సులో మరిచి జేబీఎస్ లో దిగిపోయారు .బస్సులో ఉన్న బ్యాగును గమనించిన కండక్టర్ సువర్ణ దానిని తీసుకొని తన దగ్గర ఉంచుకున్నారు. బస్సు దిగిపోయిన ప్రయాణికురాలు తన వద్ద బ్యాగు లేదని కనుగుటినిపోయి తిరిగి బస్ స్టాప్ వద్దకు చేరుకున్నారు .అక్కడ ఉన్న కండక్టర్ ను సంప్రదించగా బ్యాగు తన వద్ద ఉందని చెప్పారు. బ్యాగులో నాలుగు తులాల బంగారం ,సెల్ ఫోన్ తో పాటు నగదు ఉండగా వాటిని ప్రయాణికురాలకు కండక్టర్ సువర్ణ అప్పగించారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ సువర్ణను పలువురు ప్రయాణికులు అభినందించి అక్కడ మిఠాయిలు తినిపించారు.

## ఎమ్మెల్యే మట్టా చొరవతో బస్ సౌకర్యం



కల్లూరు జులై 30 (తెలంగాణ పత్రిక): కల్లూరు లోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల పాఠశాల విద్యార్థుల సౌకర్యం కొరకు సిపిఐ దామెర దయాకర్ రావు ఏఐటీయూసీ వేము రాంబాబులు ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కు ప్రజావాణిలో తెలియపరచగా స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మధిర డిపో మేనేజర్ కు తెలియపరచగా స్పందించిన డిపో మేనేజర్ ఉదయం 9 గంటలు సమయం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్య ఏర్పాటుతో విద్యార్థులు సిపిఐ ఏఐటీయూసి వారికి మరియు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు విద్యార్థుల ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు. బస్టాండ్ అటు ఐడుబు ఇటు విద్యార్థులు తెలియపరచడంతోనే స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు అధికారులకు విద్యార్థిని విద్యార్థులు సిపిఐ ఏఐటీయూసీ వారు ధన్యవాదములు తెలిపారు.

## ప్లంబర్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 30 ( తెలంగాణ పత్రిక ):పెద్దపెల్లి పట్టణ కేంద్రంలో నూతనగా ఏర్పాటు చేసిన పెద్దపెల్లి జిల్లా ప్లంబర్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్లంబర్ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీజీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో 13వ టీజీవీపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

కామారెడ్డి జులై 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : టీజీవిపి కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభ్యుదయ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ అవిర్భ వించిన సంఘం. ఈ 13 సంవత్సరాల కాలం టీజీవిపి న్యాయం కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం, విద్యార్థి హక్కుల కోసం తిరుగులేని పోరాటం చేసి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. టీజీవిపి ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య -ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు – ఇవన్నింటి టీజీవిపి గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అని ఆయన అన్నారు ఈ రోజు టీజీవిపి ఒక ఉద్యమ పుణ్యభూమిగా, యువత ఆశయాలకు ప్రతీకగా మారింది. భవిష్యత్ లోనూ విద్యార్థుల సంక్షేమం కోసం మరింత బలంగా, సమర్థంగా ముందుకు సాగేందుకు మేము సిద్ధంగా ఉన్నాము.అని ఆయన పేర్కొన్నారు

## ఆగస్టు 10 నాటికి జిల్లాలో మంజూరు చేసిన
# అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 30 ( తెలంగాణ పత్రిక ) :ఆగస్టు 10 నాటికి జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏఈ పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏఈ పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భాషా సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలి

భీమారం (తెలంగాణ పత్రిక) జులై 30: విద్యార్థులలో కనీస భాషా సామర్థ్యాల పెంపునకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ దిశగా భాషోపాధ్యాయులు కృషి చేయాలని భీమారం మండల విద్యాధికారి వై.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల భీమారం నందు రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల పాఠశాల సముదాయం తెలుగు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగును సరిగా చదవలేక పోతున్నారని, రాయలేకపోతున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు జి.వెంకటరమణ, సీనియర్ ఉపాధ్యాయులు జవ్వాజి అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉన్నాయని భాషాభివృద్ధికి తగువ్యూహాలు రూపొందించుకోవాలని సూచించారు. సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు మోతుకుల నారాయణ గౌడ్ చెరుకు మహేశ్వర శర్మ లు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం లో ఇది మొదటి సమావేశమని సమావేశం ఎజెండా వివరించారు.ఐయఫ్ పి ప్యానెల్ వినియోగించి పిల్లల్లో భాషాభివృద్ధికి పెంచాలని కోరారు .తెలుగు ధారాళంగా చదవడం అర్థం చేసుకుని ప్రతిస్పందించడం అవగాహన ప్రతిస్పందన వంటి సామర్థ్యాలు వారిలో ప్రశ్నించే తత్వం పెంచడానికి భాషోపాధ్యాయులమైన మనము దరం విశేషం గా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రావర్తి సతీష్,ఐత నారాయణ ,రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు సంధ్యారాణి, సంద రాజేందర్, నరేందర్ సముద్రాల లక్ష్మి , చెరుకు మహేశ్వర శర్మ సిద్ది గంగారాజం గాజుల శ్రీనివాస్ సి.హెచ్ శైలజ తదితరులు పాల్గొన్నారు



## సంఘటితం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి

**- ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపు**



కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జులై30(తెలంగాణ పత్రిక):తెలంగాణ మాదిగ జర్నలిస్టుల సమస్యల సాధన కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యేదిశగా మాదిగ జర్నలిస్టులు ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వం నుండి మాదిగ జర్నలిస్టులకు అందాల్సిన హెల్త్ కార్డులతో పాటు అక్రిడిటేషన్లు,ఇళ్ళ స్థలాల వంటి సౌకర్యాలను సంఘటితంగా పోరాడి సాధించుకోవల్సిన అవసరం ఉందన్నారు. అలాగే జర్నలిస్టు అక్రిడిటేషన్ కమిటీలో మాదిగ జర్నలిస్టు ఫోరంకు తగిన ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఫోరం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఆగస్టు 12 హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించే మాదిగ జర్నలిస్టు ఫోరం రెండవ ఆవిర్భావ మహా సభకు మాదిగ ర్నలిస్టు లు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం? చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కళ్ళపెల్లి రాజేందర్,రాష్ట్ర కార్యదర్శులు అంకగళ్ళ కరుణాకర్,దుబ్బా నాగేష్,రాష్ట్ర నాయకులు బొల్లె రాజన్నలు పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా బొట్ల సదానందం,ఉపాధ్యక్షులుగా టేకుల సాగర్,గణేశ్, మొలుగూరి తిరుపతి, బెజ్జంకి అంజయ్య,సంయుక్త కార్యదర్శులుగా గాజుల స్వామి,కోరేపు అనిల్ కుమార్, రాపాక శంకర్,కోశాధికారిగా సిరిసిల్లా అనిల్ కుమార్,ప్రచార కార్యదర్శిగా మాతంగి శ్రీనివాస్ లు ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా కొమ్ము గణేశ్,దామెర సతీశ్, రాధా క్రిష్ణా,రఘు,బాణుశంకర్,వినోద్,నరేశ్, సదానందం,దేవునూరి రవిందర్ లు ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి**

మంగపేట,జులై 30 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ తల్లి లక్ష్మి ఇటీవల తీవ్ర జ్వరం తో హన్మకొండలోని ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందగా వారి నివాస%% వద్దకు వెళ్లి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య చొరవతో రేపు జరగనున్న దశదిన కర్మలకు గాను 30,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబ సభ్యులను అండజేసి పరామర్శించి అన్ని వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న కొమరం సారయ్య ఎడ్ల నరేష్ కబ్బాక లక్ష్మణ్ మూగల చంటి ఎల్లి కిరణ్ మురళి మనోజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మద్నూర్ మండలంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆకస్మిక పర్యటన

కామారెడ్డి ,జులై 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ బుధవారం మద్నూర్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి,పర్యవేక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా మద్నూర్ గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై నేరుగా రోగులు మరియు వైద్య సిబ్బందితో మాట్లాడి సమాచారం పొందారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బంది నిరంతరం నిరంతరం అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, సాధారణ మందులతోపాటు పాముకాటు మరియు ఇతర అత్యవసర మందులు కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, సానిటేషన్ పనులు నిరంతరం చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు.తదుపరి హండి కీలూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, 100 శాతం మార్కింగ్ అవుట్లు చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా నిరంతరం పర్యవేక్షణ చేసి ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసుకునేలా లబ్ధిదారులకు సహకరించాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించి, లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక మరియు మొరం సరఫరాకు ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే ఎంపీడీవోకు మరియు తాసిల్దార్ కు తెలియజేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలని, డ్రైనేజీలలో నీరు నిలవ ఉండకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.తదుపరి పెద్ద ఎక్లారా గ్రామంలోని గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, బాన్సువాడ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్, డివిజనల్ పంచాయతీ అధికారి సత్యనారాయణ, హౌసింగ్ డిఇ గోపాల్, తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## మణుగూరులో సందర్శించిన సౌరవ్ శర్మ

మణుగూరు జులై 30, తెలంగాణ పత్రిక :మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: యూపీఎస్సీ సీఎస్ఈ 2023లో ఆల్ ఇండియా ర్యాంక్ 23 సాధించిన సౌరభ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్(శిక్షణలో) బుధవారం మణుగూరు మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తన జిల్లా శిక్షణలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం, భవిత సెంటర్, రైతు వేదిక గుట్ట మల్లారం, ఐకేపీ కార్యక్రమం, మరియు పగిడేరు జియోథర్మల్ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్శనలో సౌరభ్ శర్మ మండల పరిషత్ విధులను సమీక్షించారు. మరియు రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్య, గిరిజన సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి, ఆరోగ్యం, మహిళా %% శిశు సంక్షేమం, ప్లానింగ్, , అటవీ, పరిశ్రమలు, రవాణా వంటి అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సంభాషించారు. ఆయన వివిధ శాఖల కార్యక్రమాలు మరియు పథకాల అమలు తీరును అధ్యయనం చేశారు.మండల పరిషత్ అధికారి, మరియు మండల రెవెన్యూ అధికారి సమన్వయంతో సందర్శించడం జరిగింది. సౌరభ్ శర్మ మణుగూరు మండల యంత్రాంగం యొక్క పనితీరును మెరుగుపరచడానికి మరియు పారదర్శకతను పెంపొందించడానికి దోహదపడుతుందని సూచించారు.





## జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతుల ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా, జూలై 30 (తెలంగాణ పత్రిక):జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో గోడ ప్రతుల ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం జిల్లా అధ్యక్షులు శివరాములు, నాగరాజు లు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని బీసీ ఉద్యమ శక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10వ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని,ఈ సభకు దేశంలోని అఖిల పక్ష రాజకీయ పార్టీల నేతలను,ఓబీసీ జాతీయ నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలిపారు.ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో జాతీయ స్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,నీల నాగరాజు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్రబోయిన రాజేందర్ దోమకొండ మండల అధ్యక్షులు,పున్న లక్ష్మణ్,సిద్ధరాములు,యాదగిరి,కొత్తపల్లి మల్లన్న,గోవర్ధన్,అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న లేడీ కండక్టర్



కామారెడ్డి ,జులై 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన లేడీ కండక్టర్ సువర్ణ తన నిజాయితీని చాటుకున్నారు. బస్సులో మరిచిపోయిన బ్యాగును తిరిగి ప్రయాణికురాలకు అప్పగించారు .ఇట్టి ఘటన బుధవారం చోటుచేసుకుంది. కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జేబీఎస్ వరకు వెళ్ళింది .అందులో ఎక్కిన ఒక ప్రయాణికురాలు తన బ్యాగును బస్సులో మరిచి జేపిఎస్ లో దిగిపోయారు .బస్సులో ఉన్న బ్యాగును గమనించిన కండక్టర్ సువర్ణ దానిని తీసుకొని తన దగ్గర ఉంచుకున్నారు. బస్సు దిగిపోయినా ప్రయాణికురాలు తన వద్ద బ్యాగు లేదని కనుగుతినిపోయి తిరిగి బస్ స్టాప్ వద్దకు చేరుకున్నారు .అక్కడ ఉన్న కండక్టర్ ను సంప్రదించగా బ్యాగు తన వద్ద ఉందని చెప్పారు. బ్యాగులో నాలుగు తులాల బంగారం ,సెల్ ఫోన్ తో పాటు నగదు ఉండగా వాటిని ప్రయాణికురాలకు కండక్టర్ సువర్ణ అప్పగించారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్ సువర్ణను పలువురు ప్రయాణికులు అభినందించి అక్కడ మిఠాయిలు తినిపించారు.

## ఎమ్మెల్యే మట్టా చొరవతో బస్ సౌకర్యం



కల్లూరు జులై 30 (తెలంగాణ పత్రిక): కల్లూరు లోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల పాఠశాల విద్యార్థుల సౌకర్యం కొరకు సిపిఐ దామాల దయాకర్ రావు ఏఐటియుసి వేము రాంబాబులు ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కు ప్రజావాణిలో తెలియపరచగా స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మధిర డిపో మేనేజర్ కు తెలియపరచగా స్పందించిన డిపో మేనేజర్ ఉదయం 9 గంటలు సమయం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్య ఏర్పాటుతో విద్యార్థులు సిపిఐ ఏఐటియుసి వారికి మరియు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు విద్యార్థులు ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు. బస్టాండ్ అటు బడులు ఇటు విషయమై తెలియపరచడంతోనే స్పందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు అధికారులకు విద్యార్థిని విద్యార్థులు సిపిఐ ఏఐటీయూసీ వారు ధన్యవాదములు తెలిపారు.

## ప్లంబర్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు







పెద్దపల్లి, ప్రతినిధి జూలై 30 ( తెలంగాణ పత్రిక ):పెద్దపెల్లి పట్టణ కేంద్రంలో నూతనగా ఏర్పాటు చేసిన పెద్దపెల్లి జిల్లా ప్లంబర్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభింబించారు ఈ కార్యక్రమంలో ప్లంబర్ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీజీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో 13వ టీజీవిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ



కామారెడ్డి జులై 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : టీజీవిపి కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభ్యుదయ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ అవిర్భవించిన సంఘం. ఈ 13 సంవత్సరాల కాలంల టీజీవిపి న్యాయం కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం, విద్యార్థి హక్కుల కోసం తిరుగులేని పోరాటం చేసి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. టీజీవిపి ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య -ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు – ఇవన్నింటి టీజీవిపి గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అని ఆయన అన్నారు ఈ రోజు టీజీవిపి ఒక ఉద్యమ పుణ్యభూమిగా, యువత ఆశయాలకు ప్రతీకగా మారింది.భవిష్యత్ లోనూ విద్యార్థుల సంక్షేమం కోసం మరింత బలంగా, సమర్థంగా ముందుకు సాగేందుకు మేము సిద్ధంగా ఉన్నాము.అని ఆయన పేర్కొన్నారు

## ఆగస్టు 10 నాటికి జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 30 ( తెలంగాణ పత్రిక ):ఆగస్టు 10 నాటికి జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏతం పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గాడోన్ 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏతం పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భాషా సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలి



భీమారం (తెలంగాణ పత్రిక) జూలై 30: విద్యార్థులలో కనీస భాషా సామర్థ్యాల పెంపునకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ దిశగా భాషోపాధ్యాయులు కృషి చేయాలని భీమారం మండల విద్యాధికారి వై.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల భీమారం నందు రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల పాఠశాల సముదాయం తెలుగు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగును సరిగా చదవలేకపోతున్నారని, రాయలేకపోతున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు జి.వెంకటరమణ, సీనియర్ ఉపాధ్యాయులు జవ్వాజి అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉన్నాయని భాషాభివృద్ధికి తగువ్యూహాలు రూపొందించుకోవాలని సూచించారు.సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు మోతుకుల నారాయణ గౌడ్ చెరుకు మహేశ్వర శర్మ లు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం లో ఇది మొదటి సమావేశమని సమావేశం ఎజెండా వివరించారు.ఐఏఫ్ పి ప్యానెల్ వినియోగించి పిల్లల్లో భాషాభివృద్ధికి పెంచాలని కోరారు .తెలుగు ధారాళంగా చదవడం అర్థం చేసుకుని ప్రతిస్పందించడం అవగాహన ప్రతిస్పందన వంటి సామర్థ్యాలు వారిలో ప్రశ్నించే తత్వం పెంచడానికి భాషాభివృద్ధిలో ప్రధానంగా దరం విశేషం గా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రావర్తి సతీష్,బద్ది నారాయణ ,రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు సంధ్యారాణి, నంద రాజేందర్, నరేందర్ సముద్రాల లక్ష్మి , చెరుకు మహేశ్వర శర్మ సిద్ది గంగారాజం గాజుల శ్రీనివాస్ సి. హెచ్ శైలజ తదితరులు పాల్గొన్నారు

## సంఘటితం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి

**- ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపు**



కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జులై30(తెలంగాణ పత్రిక):తెలంగాణ మాదిగ జర్నలిస్టుల సమస్యల సాధన కోసం సంఘటితం కావల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమయ్యేదిశగా మాదిగ జర్నలిస్టులు ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వం నుండి మాదిగ జర్నలిస్టులకు అందాల్సిన హెల్త్ కార్డులతో పాటు అక్రిడిటేషన్లు,ఇళ్ళ స్థలాల వంటి సౌకర్యాలను సంఘటితంగా పోరాడి సాధించుకోవల్సిన అవసరం ఉందన్నారు. అలాగే జర్నలిస్టు అక్రిడిటేషన్ కమిటీలో మాదిగ జర్నలిస్టు ఫోరంకు తగిన ప్రాధాన్యతనివ్వాలని కోరారు.ఫోరం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా సందర్భంగా ఆగష్టు 12 హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించే మాదిగ జర్నలిస్టు ఫోరం రెండవ ఆవిర్భావ మహా సభకు మాదిగ ర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం? చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కళ్లపెల్లి రాజేందర్,రాష్ట్ర కార్యదర్శులు అంకగళ్ల కరుణాకర్,దుబ్బా నాగేష్,రాష్ట్రా నాయకులు బొట్ల రాజన్నలు పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా బొట్ల సదానందం,ఉపాధ్యక్షులుగా టేకుల సాగర్,గణేశ్, మొలుగూరి తిరుపతి, బెజ్జంకి అంజయ్య,సంయుక్త కార్యదర్శులుగా గాజుల స్వామి,కొరివి అనిల్ కుమార్, రాపాక శంకర్,కోశాధికారిగా సిరిసిల్ల అనిల్ కుమార్,ప్రచార కార్యదర్శిగా మాతంగి శ్రీనివాస్ లు ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా కొమ్ము గణేశ్,దామెర సతీశ్, రాధా క్రిష్ణ,రఘు,బాణుశంకర్,వినోద్,నరేశ్, సదానందం,దేవునూరి రవిందర్ లు ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆర్థిక సహాయం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి**



కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య చొరవతో రేపు జరగనున్న దశదిన కర్మలకు గాను 30,000 వేల రూపాయలు ఆర్థిక

మంగపేట,జులై 30 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ తల్లి లక్ష్మి ఇటీవల తీవ్ర జ్వరం తో హన్మకొండలోని ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందగా వారి నివాస%శి% వద్దకు వెళ్లి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు, రాష్ట్ర యువజన సాయం చేసి వారి కుటుంబ సభ్యులను అందజేసి పరామర్శించి అన్ని వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న కొమరం సారయ్య ఎడ్ల నరేష్ కట్కూక లక్ష్మణ్ మూగల చంటి ఎల్సి కిరణ్ మురళి మనోజ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మద్నూర్ మండలంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆకస్మిక పర్యటన



కామారెడ్డి ,జులై 30,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ బుధవారం మద్నూర్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి,పర్యవేక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా మద్నూర్ గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై నేరుగా రోగులు మరియు వైద్య సిబ్బందితో మాట్లాడి సమాచారం పొందారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బంది నిరంతరం నిరంతరం అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, సాధారణ మందులతోపాటు పాముకాటు మరియు ఇతర అత్యవసర మందులు కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, సానిటేషన్ పనులు నిరంతరం చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు.తదుపరి హండే కీలూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, 100 శాతం మార్కింగ్ అవుట్లు చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా నిరంతరం పర్యవేక్షణ చేసి ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసుకునేలా లబ్ధిదారులకు సహకరించాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించి, లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక మరియు మొరం సరఫరాకు ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే ఎంపీడీవోకు మరియు తాసిల్దార్ కు తెలియజేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించి, త్రాగునీటి క్లోరినేషన్ చేయాలని, డ్రైనేజీలలో నీరు నిలవ ఉండకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.తదుపరి పెద్ద ఎక్లారా గ్రామంలోని గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినితో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, బాన్సువాడ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్, డివిజనల్ పంచాయతీ అధికారి సత్యనారాయణ, హౌసింగ్ డిఇ గోపాల్, తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మణుగూరులో సందర్శించిన సౌరవ్ శర్మ





మణుగూరు జూలై 30, తెలంగాణ పత్రిక :మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: యూపీఎస్సీ సీఎస్ఈ 2023లో ఆల్ ఇండియా ర్యాంక్ 23 సాధించిన సౌరభ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్(శిక్షణలో) బుధవారం మనుగూరు మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తన జిల్లా శిక్షణలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం, బవిత సెంటర్, రైతు వేదిక గుట్ట మల్లారం, ఐకేపీ కార్యక్రమం, మరియు పగిడేరు జియోథర్మల్ ప్రాజెక్టును పరిశీలించారు.ఈ సందర్భంలో సౌరభ్ శర్మ మండల పరిషత్ విధులను సమీక్షించారు. మరియు రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, విద్య, గిరిజన సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి, ఆరోగ్యం, మహిళా %2% శిశు సంక్షేమం, ఫ్లానింగ్, , అటవీ, పరిశ్రమలు, రవాణా వంటి అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సంభాషించారు. ఆయన వివిధ శాఖల కార్యక్రమాలు మరియు పథకాల అమలు తీరును అధ్యయనం చేశారు.మండల పరిషత్ అధికారి, మరియు మండల రెవెన్యూ అధికారి సమన్వయంతో సందర్శించడం జరిగింది. సౌరభ్ శర్మ మణుగూరు మండల యంత్రాంగం యొక్క పనితీరును మెరుగుపరచడానికి మరియు పారదర్శకతను పెంపొందించడానికి దోహదపడుతుందని సూచించారు.

# గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలి

**పట్టణంలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల అదుపునకు కృషి చేయాలి.**
**డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను ఆరికట్టాలి**
**రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు, పంచాయితీ మరియు మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలి.**
**పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలలో పోలీసు నమ్మకాన్ని పెంపొందించాలి.**
**రాత్రి సమయాలలో అనవసరంగా తిరిగే వారి పట్ల చట్టపరమైన చర్యలు.**
**జిల్లాలో ఎలాంటి గాంజాయి లభించకుండా కట్టుదిట్టమైన చర్యలు అవలంబించాలి.**
**పోలీస్ స్టేషన్ల నందు వర్టికల్ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలి.**
**రౌడీ షీటర్లను, సస్పెక్ట్ షీటర్ల పై తరచూ తనిఖీ నిర్వహిస్తుండాలి.**
**నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహన.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**






బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బంది ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలలో పోలీసుల నమ్మకాన్ని పై మరింతగా పెంపొందించేందుకు పోలీసులు బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో రాత్రి సమయాలలో ప్రతిష్టంగా పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేయాలని, రాత్రి సమయాలలో వ్యాపార సముదాయాలు మూసి వేసే విధంగా చూడాలన్నారు. రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు మరియు పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి గ్రామాన సందర్శిస్తూ పోలీసు మీ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. పోలీసులకు సంబంధించిన గ్రామాలలో ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గంజాయి మట్కా పేకాట లాంటివి నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. విసిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ జరుగుతుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరించాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కష్టపడుతూ జిల్లా ను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గంజాయి సేవించే వారిని పండించే వారిని రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న వర్టికల్స్ను ఖచ్చితంగా అమలు చేయడం వల్ల పోలీస్ స్టేషన్ నిర్వహణ సులువుతోందని సూచించారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ న్యాయస్థానాల నందు శిక్షలు పడేవిధంగా దర్యాప్తులను చేయాలని సూచించారు. పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా డయల్ 100 మరియు బ్లూ కోర్టు సిబ్బందితో పర్యవేక్షించాలని సూచించారు. రౌడీ షీట్స్ మరియు సస్పెక్ట్ షీట్స్ నమోదైన వారిని తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు కోర్టులలో చార్జ్ షీట్ దాఖలు చేయవలసిన కేసుల వివరాలు క్షుణ్ణంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ అధికారితో అడిగి తెలుసుకుని కేసుల దర్యాప్త వివరాల పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసీబుల్లా, సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్ర వర్ధన్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఐటి కోర్, ఎస్ఐబి, ఫింగర్ప్రింట్, కమ్యూనికేషన్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ- రికార్డులు పరిశీలన

**- కేసుల దర్యాప్తు విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి**
**- శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉంటూ పని చేయాలి**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 30:**దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల న్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయా లని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి ,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజా యి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజా యి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ కి వచ్చిన పిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్.ఐని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మౌనిక ఐపీఎస్,ఎస్.ఐ కృష్ణా రెడ్డి, స్టేషన్సిబ్బంది ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, నడిచే మొక్క కావాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా,రామవరం టూ టౌన్ సి.ఐ ప్రతాప్.**






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 30 తెలంగాణ పత్రిక:**కొత్తగూడెం : చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, ఇది జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నడిచే చిన్న పిల్లలు సంస్థ.ఈ సంస్థ 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించడానికి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దైవభీతి ఆధారా సత్ సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది దేశంలో పట్ల అంకితభావం, సమాజం లో మంచి అలవాట్లు పెంచే కార్యక్రమంలు చెపడుతుంది.ఇస్లాం పర్యావరణ పరిరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా చేపట్టిన మిషన్ ప్లాంటేషన్ లో భాగం గా ఈ రోజు కొత్తగూడెం కార్పోరేషన్ 12 వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఇందులో ముఖ్య అతిథిలుగా భారత్ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టూ టౌన్ సిఐ ప్రతాప్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత కూడా బోధిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షణ బాధ్యత అప్పగించినా జమాతే ఇస్లామి హింద్ వారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా. పిల్లలు మాట్లాడుతూ దివ్య ఖుర్ఆన్ లో "మేము ఈ సృష్టిని సమ తుకంగా సృష్టించినట్లు, ఆ సమతుల్యాన్ని భంగపరచకండి " అని సెలవిచ్చాడు అల్లాహ్. ప్రళయం ముంచుకు వస్తుంది అని తెలిసిన మీ చేతిలో ఒక మొక్క ఉంటే దానిని నాటి వేయమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.భూమి మీద ఒక మొక్క నాటితే అల్లాహ్ స్వర్గం లో ఒక మొక్క నాటుతాడు అని తెలిపి మొక్కలు పెంచేలా 1500 సంవత్సరాల క్రితమే ప్రోత్సహించారు .అనవసరంగా చెట్టు ఆకు కూడా తెంచ రాదని, ప్రవహించే నది పక్కనే ఉన్న నీటిని వృధాగా ఖర్చు చేయరాదని హెచ్చరించారు. ఈ బోధనలను సర్వ వ్యాప్తి చేసి పర్యావరణ పరిరక్షణ కోసం "చేతులు మట్టిలో మనసులో దేశం ప్రేమ " అన్న నినాదం తో చిన్న నాటి నుంచే పిల్లల్లో అవగాహన కలిగించడం కోసం దేశ వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం తెలిపారు.కేవలం మొక్కలు నాటకమే కాదు దేశం పట్ల ప్రేమ కూడా పెంపోందించే పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం జూన్ నుంచి జూలై మాసం లో దేశ వ్యాప్తంగా లక్ష చెట్లు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పిల్లవాడు తాము చదివే పాఠశాలల్లో, తాము నివసిస్తున్న వీధి లో, మసీదుల్లో ఒక మొక్కను నాటి దానిని పరిరక్షణ చేసే బాధ్యత తీసుకునేలా చేయడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారులు చేసిన ప్రసంగాలు,సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి.ఈ సందర్భంగా రుద్రం పూర్ మరియు రామవరం జమాతే ఇస్లామి శాఖా వారి ఆధ్వర్యంలో (సి ఐ. ఓ.) స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో. పిల్లలు మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫహీం దాదా, జమాత్ అధ్యక్షుడు మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, షమీం, అజ్మత్, పర్వీన్ సుల్తానా, ఇర్ఫాన్, జావిద్, సుధాకర్ టీచర్లు పాల్గొన్నారు .

# యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**పోస్టర్ ఆవిష్కరించిన సీఐ లు మోతిరామ్ , సోమ నర్సయ్య**







**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 30:**చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ కోరారు. చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ను బుధవారం సాయంత్రం టౌన్ సీఐ లు మోతిరామ్,సోమ నర్సయ్య లు విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని ప్రధానంగా గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సెల్ఫోన్లో ఆయా యాప్ లలో బెట్టింగ్ వేసి డబ్బులను పోగొట్టుకుంటున్నారని తీరా అవమానాలు భరించలేక ప్రాణాలు తీసుకుంటున్నారని చెప్పారు. యువత చెడు అలవాటకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రను చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 31న యువ చైతన్య సైకిల్ యాత్ర మిర్యాలగూడ మండలానికి చేరుకుంటుందని ఆయా గ్రామాలలో పర్యటించి రాత్రి మిర్యాలగూడలో బస చేస్తుందని తెలిపారు. ఆగస్టు 2వ తేదీన మిర్యాలగూడలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. వన్ టౌన్ సిఐ మోతిరామ్ మాట్లాడుతూ యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు డివైఎఫ్ఐ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుల్లో క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం,వదుద్ నాగేంద్రప్రసాద్, బాబునాయక్,, పల్లా భిక్షం, వధుద్, నాగరాజు, మోహన్,తదితరులు ఉన్నారు.

# గూడూరులో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును ఏర్పాటు చేయాలి

**నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదల సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం/ జులై 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాద్ జిల్లా, గూడూరు లో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును ఏర్పాటు చేయాలనీ, ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదల సంజయ్ కుమార్, సీనియర్ న్యాయ వాది అంబటి శ్రీనివాస్. గూడూరు ప్రాంతం ఏజెన్సీ ప్రాంతమని. గంగారం, కొత్తగూడ, గూడూరు ప్రాంత కక్షదారులకు, మహబూబా బాద్ కోర్టుకు వెళ్ళడానికి 70 నుండి 80 కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని అన్నారు. సమయానికి బస్సు సౌకర్యం లేక నాన ఇబ్బం దులకు గురి అవుతున్నారని అన్నారు. దానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిం చారని, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదల సంజయ్ కుమార్ తెలిపారు.

# నూతన ఎస్సైగా తేజం రెడ్డి



**గుండాల తెలంగాణ పత్రిక :** గుండాల మండల నూతన ఎస్సైగా ఎం తేజం రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై జి సైదులు బదిలీలలో భాగంగా గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కలగ కుండా మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు.

# సుంకిని హైస్కూల్ లో కంప్యూటర్ బీరువా ధ్వంసం









**పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 30:** పోతంగల్ మండలంలోని సుంకిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో లైబ్రరీ గది తలుపులు పగలగొట్టి గదిలో ఉన్న కంప్యూటర్ బీరువా కీప్యాడ్ రేడియోలను గుర్తు తెలియని యువకులు ధ్వంసం చేశారని ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు తెలిపారు. పాఠశాలల్లోని లైబ్రరీ గదిలో ఉన్న సామగ్రిని ధ్వంసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించామని గ్రామ నాయకులు పేర్కొన్నారు. లైబ్రరీ గదిలో ఉన్న సామాగ్రిని ధ్వసం చేసిన యువకులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోటగిరి ఎస్సై సునీల్ కు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్ మాజీ ఎంపీటీసీ హనుమంతరావు పటేల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



**మునగాల ప్రతినిధి , జూలై 30, (తెలంగాణ పత్రిక):**మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పై తప్పుడు ఆరోపణలు చేసిన వారు జాగ్రత్త వహించాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది హేను నెలల నుండి మండలంలోని సమస్య త్మకమైన గ్రామాల్లో అవంచనీయ సంఘటనలు జరగకుండా నిత్యం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యార్థులకు గంజాయి మత్తుపదార్థాల వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ ప్రమాదాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ మండల ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ కంటికి రెప్పలా కాపాడుతున్న మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పై బి ఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమని తెలియజేశారు. కార్యక్రమంలో కాలే సామిల్, ఈదర్ రావు, లంజపల్లి శ్రీను, తక్కలపాటి సాయికుమార్, పాషా, పనస శంకర్, దొంగరి అప్పారావు, నాగరాజు జిల్లేపల్లి వినయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఊరుకొండ జులై 30 (తెలంగాణ పత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని మాదారంలో విద్యుత్ సబ్స్టేషన్ 33/11 కేవీ కు మిడ్జిల్ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ నిలుపుదల ఉంటుందని మాదారం సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాల రైతులు సహకరించగలరని విద్యుత్ ఏఈ సాయన్న గౌడ్ తెలిపారు.

# అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి

**సిడిపిఓ హేమా భార్గవి**



**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 30:**అంగన్వాడీ కేంద్రంలో వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి మేడం తెలిపారు. బుధవారం శివ్వంపేట లో ఐసిడిఎస్ శివ్వంపేట సెక్టార్ సమావేశానికి సిడిపిఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మేడం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిచ్చి మొక్కలు, ముళ్లపొ దలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కి సమాచారం అందించి శుభ్రం చేసేలా చూడాలని తెలిపారు. దీంతోపాటు కేంద్రాల వద్ద కోతులు, కుక్కలు, పశువుల బెదద ఉంటే పంచాయతీ కార్యదర్శి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించి పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఆటపాటలతో విద్యాబోధన చేయాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సూపర్వైజర్ సంతోష అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# నమ్రతా "సృష్టి...!!"గుట్టుగా సాగిన దందా




**మణుగూరు జులై 30,తెలంగాణ పత్రిక :**నమ్రత సృష్టి వైద్య రంగాన్ని ఆందోళన పరచిన సంఘటన తెలిసిందే. హైదరాబాద్ గోపాల్ పూర్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటన వైద్యలోకాన్ని నివ్వెర పరచింది. వైద్యో నారాయణ హరి అని కొలిచే జనాన్ని భయకంపితులను చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా.. కాదు కాదు దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటన నుంచి వైద్యులు ఇప్పటికీ కోలుకోలేక పోయారంటే ఓ వైద్యురాలు ఎంతటి దుర్మార్గానికి ఒడిగట్టారో ఎవరూ ఊహించని పరిస్థితి. ముఖ్యంగా మహిళలు తలదించుకునేలా చేశారు. ఒకటి కాదు రెండు కాదు ఎన్నో ఘటనలు..సామాన్యుల నుంచి అన్ని వర్గాల నుంచి వీర్య కనాణాలు సేకరించి సొమ్ము చేసుకున్న నమ్రత ఇప్పుడు అందరికీ హాట్ టాపిక్ గా మారిపోయారు. సంతానం లేని దంపతుల ఆశలు పటాపంచలయ్యాయి. పిల్లలు లేకున్నాబతికినంత కాలం ఇలాగే బతుకుదామన్న భావన కల్పించారు. నిరాశ నిస్పృహల మధ్య జీవనం సాగిస్తున్న సంతాన లేమి దంపతులు తమ ప్రయత్నాలు విరమించుకున్నట్లు తెలుస్తోంది. కూపీ లాగితే డొంకంతా కదిలినట్లు సృష్టి కేంద్రం అరాచకాలు, అవినీతి ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. డాక్టర్ నమ్రత అప్పటికే నాలుగైదు కేసులు నమోదయినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో "సృష్టి" దందా ఇన్నీ అన్నీ కావని ప్రచారం జోరుగా సాగుతోంది. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరింత సమాచారం కోసం అరా తీస్తున్నట్లు సమాచారం. మొత్తంగా సంతాన సాఫల్య కేంద్రాలు అంటేనే అబ్బో...అని భయపడే పరిస్థితికి తీసుకొచ్చారు. అంతా సృష్టి మహాత్యం..!

# ఆగస్టు1 న బ్లాక్ డే

**ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**



**(తెలంగాణ పత్రిక జులై 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**జులై 30 ఖమ్మం నగరం సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును తీవ్రంగా ఖండిస్తూ మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 1న ఖమ్మం అంబేద్కర్ సెంటర్ నందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించ బడనుంది.ఈ నిరసనలో మాల సంఘాల నాయకులు అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొనాలని కోరుతున్నారు. ఇది మనకార్యక్రమంగా భావిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కూడా నిరసనలు నిర్వహించాలని ప్రతి సంఘం తమ స్థాయిలో బాధ్యతగా స్పందించాలని ఈ న్యాయ బద్ధమైన పోరాటాన్ని విజయవంతం చేయడానికి మీ అందరి సహకారం అవసరం.నిరసన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై, ఎస్సీ వర్గీకరణ అనే అన్యాయ నిర్ణయాన్ని వ్యతిరేకించండి.ఆగస్టు 1న ఖమ్మం అంబేద్కర్ సెంటర్ నందు జరిగే మాలల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తొగరు భాస్కర్, మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, జిల్లా కార్యదర్శి కొరివి భాస్కర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కొరివి దయానంద్, నగర అధ్యక్షులు తలారి రాధాకృష్ణ, దోతుల వెంకన్న, తొగరు రమేష్, గండమల్ల సంగయ్య, కొట్టే నాగేంద్రబాబు, జెట్టి నవీన్ బాబు, జెట్టి వినోద్, దామాల రవి, జిల్లా ప్రచార కార్యదర్శి పాగ యోనా తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన హెూంగార్డు కు 15 లక్షల భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**(తెలంగాణ పత్రిక జులై 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**గత ఏడాది నవంబర్ లో విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హెూంగార్డు బాణాల రామచారి కి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రముగా గాయపడి తన కాలు కోల్పోయాడు..ఈ నేపథ్యంలో యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము రూ. 15 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హెూంగార్డు కు అందజేశారు. కాలు కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న హెూంగార్డు కుపోలీస్ కమిషనర్ సూచనలతో వైరా ఎస్ఐ రామారావు చొరవ తీసుకుని విజయవాడ కు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఇటీవల అదునాతన కృత్రిమ కాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ఆర్ Acp సుశీల్ సింగ్, హెూమ్ గార్డ్ Ri సురేష్, అప్పలనాయుడు వైరా Si రామారావు , హెూంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బంక శ్రీను, CC. వెంకటేశ్వర్లు, డి రవిబాబు, సిహెచ్ నాగరాజు, డి రమేష్, రహీమ్, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆర్టిఐ అమలుపై రాష్ట్ర కమిషనర్ల పర్యటన : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 30 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్ మరియు బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా పర్యటన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా, జూలై 31 (గురువారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు (పిఐఓలు) మరియు అప్పిలేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడు తుందని, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్పీలు దారుల తో విచారణ కలెక్టర్ పేర్కొన్నారు.ఆగస్టు 1 (శుక్రవారం) ఉదయం 11:00 గంటల




నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరో విడత ఆర్టీఐ అప్పీల్ విచారణలు జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడతాయని వివరించారు.ఈ సందర్భంగా, అన్ని శాఖల పి ఐ ఓ లు మరియు అప్పిలేట్ అధికారులు 6(1) కింద దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుల రసీదులు, ప్రశ్నలు, సమాధానాలు, అవసరమైన పాయింట్‌వారీ కౌంటర్ సమాచారంతో విచారణలకు తప్పకుండా హాజరుకావలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల పి ఐ ఓలు మరియు ఏ ఏ లు ఇంటరాక్షన్ సెషన్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరించి, ప్రదర్శించాలనీ, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# కేంద్ర ప్రభుత్వ పెండింగ్ నోటరీలను వెంటనే బర్తీ చేయలి : ఐ.యల్.పి.ఏ.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 30 తెలంగాణ పత్రిక :**కొత్తగూడెం (లీగల్) : కేంద్ర ప్రభుత్వం 2021 లో ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ నోటరీ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం లో దరఖాస్తు చేసియున్న 1900 మంది న్యాయవాదులను వెంటనే నోటరీలు గా నియామకం చేయలని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ భాధ్యులతో ఈ విషయం పై చర్చించి పెండింగ్ లో ఉన్న నోటరీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త నోటరీ నోటిఫికేషన్ విడుదల కు కృషి చేయాలని ఐ.యల్.పి.ఏ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్. రాంచంద్రర్ రావు కు ఐ.యల్.పి.ఏ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర రావు కు ఐ.యల్. పి.ఏ జిల్లా కమిటీ కమిటీ కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ, సుంకర భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, యన్. ఉషారాణి, వడ్లకొండ హరి, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, వి.రాజేశ్వరరావు, తదితరులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని జనపరెడ్డి గోపి కృష్ణ తెలిపారు.




# ప్రజాపాలనే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే మందుల సామెల్

**నూతనకల్, జూలై 30 (తెలంగాణ పత్రిక):**బుధవారం తుంగతుర్తి నియోజకవర్గం లోని నూతనకల్ మండలం నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు మందుల సామెల్ తో కలిసి కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పాల్గొన్నారు. నూతనకల్ మండలం నందు 1959 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ,రేషన్ కార్డులు అందు నూతన సభ్యుల నమోదు 6398 చేయడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అర్హులైన నిరుపేద ఇల్లు లేని వారికి మండలంలో 280 ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు.మంజూరైన లబ్ధిదారుల త్వరగా ఇండ్లును కట్టుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. మండలంలో రేట్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మేలు జరిగేలా చూడాలన్నారు. ఈ కమిటీ ద్వారా తక్కువ ఖర్చుతో ఇండ్లు పూర్తి అయ్యేలా



చర్యలు తీసుకోవాలన్నారు. దశలవారీగా 5 లక్షల రూపాయలు ఇందిరమ్మ లబ్ధిదారి ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని గత పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని తెలిపారు. ఉత్తం గారి నాయకత్వంలో జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం హుజూర్నగర్లో, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇది పేదల ప్రభుత్వా మనీ,ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, మండల స్పెషల్ ఆఫీసర్ యాదగిరి,మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ వెంకమ్మ, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, తాసిల్దార్ పి శ్రీనివాస్ రావు,ఎంపీడీవో సునీత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ నామ చేతుల మీదుగా నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభం

**ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించాలి - మాజీ ఎంపీ నామ**

**(తెలంగాణ పత్రిక జులై 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**ఖమ్మం నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హెూల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా మూడు రాష్ట్రాల్లో నాణ్యమైన మందులను అందించనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తం




గా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజల కు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందిం




చారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బందితో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొద్దేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ లతో ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి

**(తెలంగాణ పత్రిక జులై 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)నేలకొండపల్లి :** పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి



సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని,



మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. "ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలు అందజేసిన జెన్నారెడ్డి వివేక్ రెడ్డి

**నూతనకల్, జూలై 30 (తెలంగాణ పత్రిక)** నూతనకల్ మండలం పెద్దనెమిల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేశారు. వివేక్ రెడ్డి మాట్లాడుతూ తన వంతుగా అదనంగా ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మస్నాపురం వెంకన్న సీనియర్ నాయకుడు యాస ఎల్లారెడ్డి, మధు, వెంకన్న, సాయి రెడ్డి, మొలుగురి వెంకన్న, శ్రీను,రామతార, గ్రామ కార్యదర్శి వినోద, లబ్ధిదారులు పాల్గొన్నారు

